RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in



ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :183 శనివారం , అక్టోబర్ 25, 2025, పేజీలు -20 వెల :5/-

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక..

# ఎన్నికల కమిషన్ కీలక సూచనలు




●58 మంది అభ్యర్థులు పోటీలో ●రూ.2 కోట్ల 83 లక్షల నగదు పట్టుకున్నామని ప్రకటించారు.●జూబ్లీహిల్స్‌లో మొత్తం ఓటర్ల సంఖ్య- 4,01,365 ●ఇందులో పురుషులు- 2,08,561, మహిళలు- 1,92,779, ఇతరులు- 25 మంది ●ఎన్నికల అధికారి ఆర్వీ కర్ణన్

తెలంగాణ పత్రిక ప్రతినిధి: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో మొత్తం 58 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారని హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి ఆర్వీ కర్ణన్ తెలిపారు. జూబ్లీహిల్స్‌లో మొత్తం - మిగతా2లో

## జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారం..

# స్పీడ్ పెంచిన పార్టీలు

తెలంగాణ పత్రిక ప్రతినిధి

జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారం శనివారం నుంచి హోరెత్తనుంది. నామినేషన్ల ఉపసంహరణ పూర్తి కావడంతో ప్రచారంలో స్పీడ్ పెంచాలని అన్ని రాజకీయ పార్టీలు నిర్ణయం తీసుకున్నాయి. ఈ క్రమంలో జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారానికి సీఎం రేవంత్‌రెడ్డి సిద్ధమవుతున్నారు. ఏడు డివిజన్లలో ఒక్కో డివిజన్‌కు మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీ నేతలు ప్రచారం చేయాలని కాంగ్రెస్ హై కమాండ్ ఆదేశించింది. ఎన్నికల ప్రచారాన్ని సీరియస్‌గా తీసుకోవాలని మంత్రులు, ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ నేతలకు రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు.ఈ నేపథ్యంలోనే సిట్టింగ్ స్థానాన్ని కాపాడుకోవాలని బీఆర్ఎస్ విశ్వప్రయత్నాలు చేస్తోంది. జూబ్లీహిల్స్




ఉపఎన్నిక ప్రచార బాధ్యతలని మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, పలువురు కీలక నేతలకు అప్పగించారు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్. జూబ్లీహిల్స్ ఉపఎన్నికపై నిన్న (గురువారం) ఎర్రవెల్లి ఫామ్ హౌస్‌లో ఆ పార్టీ నేతలకు కేసీఆర్ దిశా నిర్దేశం చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో రేపటి(శనివారం) నుంచి నందినగర్‌లోనే కేసీఆర్ ఉండి ఎన్నికల ప్రచార సరళిని సమీక్షించనున్నట్లు సమాచారం. ఎన్నికలు అయ్యే వరకు నందినగర్‌లోనే ఉండాలని కేసీఆర్ నిర్ణయం తీసుకున్నట్లు వార్తలు వస్తున్నాయి.

- మిగతా2లో

## కర్నూలు మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా




తెలంగాణ పత్రిక ప్రతినిధి: హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న కావేరి ట్రావెల్స్ బస్సు శు క్రవారం తెల్లవారుజామున అగ్ని ప్రమా దానికి గురైంది. ఈ ప్రమాదంలో పలువురు ప్రయాణికులు సజీవదహనం అయ్యారు. మరికొందరు.. గాయాలతో బయటపడ్డారు. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వం మృతుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. కర్నూలు బస్సు ప్రమాదంలో మృతుల కుటుంబాలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎక్స్ గ్రేషియా ప్రకటించింది. ఈ విషయాన్ని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈ ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలకు రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియాతో పాటు క్షతగాత్రులకు - మిగతా2లో

# నేడు ఢిల్లీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



తెలంగాణ పత్రిక ప్రతినిధి: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రేపు ఢిల్లీకి వెళ్లనున్నారు. రేపు మధ్యాహ్నం ఢిల్లీలోని ఏఐసీసీ కార్యాలయంలో ఒక కీలక సమావేశం జరగనుంది. ఈ సమావేశానికి రేవంత్ రెడ్డితో పాటు టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హాజరుకానున్నారు. తెలంగాణ, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో డీసీసీ అధ్యక్షుల ఎంపికను కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. ఈ మేరకు తెలంగాణకు 22 మంది పరిశీలకులను నియమించింది. ఒత్తిళ్లకు తావులేకుండా నిర్ణయాలు తీసుకోవాలనే ఉద్దేశంతో ఏఐసీసీ సీనియర్ నాయకులను ఇన్‌ఛార్జులుగా నియమించింది.ఈ నెలాఖరు వరకు డీసీసీ అధ్యక్షులను నియమించనున్నారు. డీసీసీ అధ్యక్ష పదవి కోసం ఆయా జిల్లాల్లో భారీగా దరఖాస్తులు వచ్చాయి. ఈ నేపథ్యంలో రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళ్లనున్నారు. కాగా, ముఖ్యమంత్రి రెండు రోజుల పాటు ఢిల్లీలో ఉండనున్నారు. రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన అంశాలపై కేంద్ర మంత్రులను కలిసే అవకాశం ఉంది.

## అంగన్వాడీ సరకుల సరఫరాలో అలసత్వం వహిస్తే

# బ్లాక్ లిస్టులో పెట్టాలి: మంత్రి సీతక్క వార్నింగ్



తెలంగాణ పత్రిక ప్రతినిధి: అంగన్వాడీ కేంద్రాలకు సరకుల సరఫరా నిర్వహణలో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని మంత్రి సీతక్క ఆదేశించారు. జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులతో తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో మంత్రి సీతక్క శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. పాలు, గుడ్లు, పప్పు, మంచి నూనె, బాలామృతం, మురుకులు, బియ్యం సరఫరాపై జిల్లాల వారీగా మంత్రి సీతక్క సమీక్ష చేశారు. మహిళా శిశు సంక్షేమ శాఖ పరిధిలో అమలవుతున్న పథకాల ప్రగతిని మంత్రి సీతక్క సమీక్షించారు. - మిగతా2లో

## ఆక్రమణల తొలగింపు..

### 2 వేల గజాల పార్కును కాపాడిన హైడ్రా

తెలంగాణ పత్రిక ప్రతినిధి:కొండాపూర్‌లాంటి ఖరీదైన ప్రాంతంలో ఏకంగా 2000 గజాల పార్కు స్థలాన్ని హైడ్రా శుక్రవారం కాపాడింది. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం కొండాపూర్ గ్రామంలోని రాఘవేంద్ర కాలనీలో పార్కుతో పాటు.. కమ్యూనిటీ హాలు నిర్మాణానికి -2లో




# తెలంగాణ రోల్ మోడల్ రాష్ట్రం..

### విక్టోరియా ప్రతినిధుల ప్రశంసలు



తెలంగాణ పత్రిక ప్రతినిధి: ఆస్ట్రేలియాలో తెలంగాణ ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు పర్యటన కొనసాగుతోంది. ఇందులో భాగంగా విక్టోరియా పార్లమెంట్‌ను మంత్రి సందర్శించారు. ఈ సందర్భంగా శ్రీధర్‌బాబుకు లెజిస్లేటివ్ కౌన్సిల్ గవర్నమెంట్ విప్ లీ టార్లామిస్, పార్లమెంటరీ సెక్రటరీ షీనా వాట్ ఘన స్వాగతం పలికారు. శాసన ప్రక్రియలు, పార్లమెంటరీ గవర్నెన్స్, పబ్లిక్ అకౌంటబిలిటీపై సుదీర్ఘంగా చర్చించారు.పారదర్శకత, జవాబుదారీతనం పెరగాలంటే పౌరుల భాగస్వామ్యం కీలకమని అన్నారు మంత్రి -మిగతా2లో

# 'గాజా శాంతి ఒప్పందం ఒక చారిత్రాత్మక అడుగు'

తెలంగాణ పత్రిక ప్రతినిధి: ఇటీవల సంతకం చేసిన గాజా శాంతి ఒప్పందం మధ్యప్రాచ్యంలో స్థిరత్వానికి ఒక చారిత్రాత్మక అడుగు అని భారతదేశం పేర్కొంది. ఇజ్రాయిల్ మరియు పాల స్తీనా మధ్య శాశ్వత శాంతిని సాధిం చడానికి రెండు దేశాల పరిష్కారం ఏకైక ఆచరణాత్మక మార్గం అని పునరు ద్ఘాటించింది. గురువారం మధ్య ప్రాచ్య ంలో పరిస్థితిపై ఐక్య రాజ్యసమితి భద్ర తామండలి (యు ఎన్ ఎస్‌సి) త్రైమాసిక




బహిరంగ చర్చలో యుఎన్ భారత శాశ్వత ప్రతినిధి, రాయబారి పర్వతనేని హరీష్ మాట్లాడారు. "స్థిరమైన మరియు శాంతియుతమైన మధ్యప్రాచ్య దార్శనికతను సాకారం చేసుకోవాలని భారత్ ఆకాంక్షిస్తోంది.సౌకర్యాల లేమి, అగౌరవం రోజువారీ జీవితంలో భాగం కాకూడదు. సంఘర్షణ కారణంగా పౌరులు మరణించకూడదు" అని అన్నారు. ఈ ప్రయత్నానికి భారతదేశం పూర్తిగా సహకరించేందుకు సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ఈ నెల ప్రారంభంలో షర్మ్ ఎల్-షేక్‌లో జరిగిన శిఖరాగ్ర సమావేశంతో ఏర్పడిన సానుకూల దౌత్యపరమైన చర్య ఈ ప్రాంతంలో శాశ్వత శాంతికి దారితీస్తుందని భారత్ ఆశిస్తోందని అన్నారు. శాంతి ఒప్పందంపై సంతకం చేయడాన్ని స్వాగతిస్తూ.. - మిగతా2లో




## సాహితీ ఇన్‌ఫ్రా ఆస్తులను జప్తు చేసిన ఈడీ

తెలంగాణ పత్రిక ప్రతినిధి: హైదరాబాద్‌లోని సాహితీ ఇన్‌ఫ్రా ఆస్తులను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) జప్తు చేసింది. రూ.12.65 కోట్ల విలువైన ఆస్తులను అటాచ్ చేసిన చేసింది. ప్రీలాంచ్ ఆఫర్ పేరుతో సాహితీ ఇన్‌ఫ్రా మోసం చేసినట్లు గుర్తించిన అధికారులు.. కంపెనీ డైరెక్టర్ పూర్ణచందర్‌రావుతో పాటు కుటుంబ సభ్యులపై మనీ లాండరింగ్ చట్టం కింద కేసు నమోదు చేశారు.ఈ సంస్థ ప్రీ లాంచ్ ఆఫర్ పేరుతో బాధితుల నుంచి రూ.842 కోట్లు వసూలు చేసినట్లు అధికారుల దర్యాప్తులో తేలింది. రెరా , హెచ్ఎండీఏ నుంచి ఎలాంటి పర్మిషన్ లేకుండా ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టినట్లు వెల్లడయింది. రూ.216.91 కోట్లు నగదు లెక్కల్లో చూపలేదని అధికారులు తెలిపారు. కస్టమర్ల నుంచి వసూలు చేసిన డబ్బుతో.. కంపెనీ డైరెక్టర్లు స్థిరాస్తులు కొనుగోలు చేసినట్లు ఈడీ గుర్తించింది. ఇప్పటివరకు ఈడీ161.50 కోట్ల ఆస్తులు సీజ్ చేసింది. ఈ కేసు దర్యాప్తు కొనసాగుతుంది.. లక్ష్మీనారాయణ, పూర్ణచంద్రరావు జైలులో ఉన్నారని అధికారులు వివరించారు.

## రేవంత్ రెడ్డి కళ్లు తెరిపించడానికి ఇదొక అవకాశం: హరీష్ రావు



తెలంగాణ పత్రిక ప్రతినిధి: రేవంత్ రెడ్డి కళ్లు తెరిపించడానికి జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నిక ప్రజలకు ఒక అవకాశమని బీఆర్ఎస్ మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. శుక్రవారం కాంగ్రెస్ నిరుద్యోగ బాకీ కార్డు ఆవిష్కరించి మాట్లాడారు. ఆ నాడు కాంగ్రెస్ పార్టీని గెలిపించడానికి బస్సు యాత్ర చేశారని.. కాంగ్రెస్ కళ్లు తెరిపించాలంటే నిరుద్యో -మిగతా2లో

## కేసులు పెట్టి లోపలేస్తాం..

### ట్రావెల్స్ యజమానులకు మంత్రి పొన్నం వార్నింగ్..




తెలంగాణ పత్రిక ప్రతినిధి: కర్నూల్ జిల్లా చిన్నటేకూరు వద్ద జరిగిన బస్సు ప్రమాదం నేపథ్యంలో ట్రావెల్స్ యజమానులకు మంత్రి పొన్నం ప్రభాకర్ హెచ్చరికలు జారీ చేశారు. ఫిట్‌నెస్, ఇన్సూరెన్స్ విషయంలో నిర్లక్ష్యం వహించొద్దని తెలిపారు.బస్సు యజమానుల నిర్లక్ష్యం వల్ల ఏదైనా జరిగితే.. హత్య నేరం కింద కేసులు పెట్టి లోపలేస్తామని మంత్రి పొన్నం హెచ్చరించారు. -మిగతా2లో

## కర్నూలు బస్సు ప్రమాదంపై ప్రధాని మోడీ విచారం..

తెలంగాణ పత్రిక ప్రతినిధి: ఏపీలోని కర్నూలు జిల్లాలో శుక్రవారం తెల్లవారు జామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఓ ప్రైవేటు వోల్వో బస్సులో మంటలు చెలరేగి 20 మంది ప్రయాణికులు సజీవ దహనమయ్యారు. ఈ దుర్ఘటనపై ప్రధాని మోడీ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. "కర్నూలు జిల్లాలో జరిగిన ప్రమాదంలో ప్రాణనష్టం జరగడం అత్యంత బాధాకరం. -2లో



తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నినాదం



# జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారం.. స్పీడ్ పెంచిన పార్టీలు

**-మొదటి పేజీ తరువాయి:** ఇక్కడే ఉండి ఎన్నికల ప్రచార వ్యూహాన్ని పర్యవేక్షించనున్నారు కేసీఆర్. అలాగే, ఎన్నికల ప్రచారాన్ని మరింత ఉధృతం చేయనుంది టీబీజేపీ. కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డితో పాటు బండి సంజయ్ కుమార్, బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు ప్రచారం చేయనున్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక బీజేపీ ప్రచారానికి ఉత్తరప్రదేశ్ , గోవా రాష్ట్రాల సీఎంలు కూడా హాజరయ్యే అవకాశాలు ఉన్నాయి.

# కర్నూలు మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా...

**-మొదటి పేజీ తరువాయి:** ఎక్స్ గ్రేషియాతో పాటు క్షతగాత్రులకు రూ.2 లక్షల ఆర్థిక సాయం అందించనున్నట్లు చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రమాదంలో మృతిచెందిన తెలంగాణ పౌరులకు ఎక్స్‌గ్రేషియాను ఇవ్వనున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. కాగా, ప్రధాని మోదీ కూడా తన ప్రగాఢ సానుభూతి తెలుపుతూ.. ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన విషయం తెలిసిందే. బస్సు ప్రమాదంపై ప్రధాని దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు రూ. 2 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా, క్షతగాత్రులకు రూ. 50వేల చొప్పున పరిహారం ప్రకటించారు. కర్నూలు జిల్లాలో జరిగిన బస్సు ప్రమాద ఘటన అనేక కుటుంబాల్లో తీరని విషాదాన్ని నింపింది. హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సు బైక్‌ను ఢీకొట్టడంతో ప్రమాదం జరిగింది.

# తెలంగాణ రోల్ మోడల్ రాష్ట్రం.. విక్టోరియా ప్రతినిధుల ప్రశంసలు

**-మొదటి పేజీ తరువాయి:**టెక్నాలజీ ఆధారిత, పౌర కేంద్రిత పాలన వైపు తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. తెలంగాణ %-% విక్టోరియా ఇన్‌స్టిట్యూషనల్ కొలాబరేషన్ పెంచేందుకు చొరవ చూపుతామని మంత్రి తెలిపారు. అలాగే తెలంగాణలో అమలవుతున్న ప్రోగ్రెసివ్ లెజిస్లేటివ్ ప్రాక్టీసెస్, గవర్నెన్స్ రిఫార్మ్స్, డిజిటల్ ఇనీషియేటివ్స్‌ను విక్టోరియా ప్రతినిధులకు మంత్రి వివరించారు. ఇక... రాష్ట్రంపై విక్టోరియా నేతలు ప్రశంసల వర్షం కురిపించారు. తెలంగాణ రోల్ మోడల్ రాష్ట్రం అంటూ కొనియాడారు. ద్వైపాక్షిక సహకారం పెంపొందించేందుకు కృషి చేస్తామని ఈ సందర్భంగా విక్టోరియా ప్రతినిధులు హామీ ఇచ్చారు.

## ‘గాజా శాంతి ఒప్పందం ఒక చారిత్రాత్మక అడుగు’

**-మొదటి పేజీ తరువాయి:** ఈ ఒప్పందాన్ని రూపొందించడంలో కీలక పాత్ర పోషించిన అమెరికాను, సహకారం అందించిన ఈజిప్ట్, ఖతార్‌లను ప్రశంసిస్తున్నట్లు తెలిపారు.వెస్ట్‌బ్యాంక్‌ను విలీనం చేసుకునేందుకు ఇజ్రాయిల్ పార్లమెంట్ ప్రాథమిక బిల్లును ఆమోదించడంపై కూడా ఆయన స్పందించారు.చర్చలు, దౌత్యం మరియు రెండు దేశాల పరిష్కారం శాంతిని సాధించడానికి మార్గమని భారత్ తన అభిప్రాయంపై ధృడంగా ఉందని అన్నారు. అమెరికా చొరవతో శాంతివైపు దౌత్యపరమైన చర్య ప్రారంభమైందని, ఈవిషయంలో అన్ని దేశాలు తమ బాధ్యతలకు కట్టుబడి ఉండాలని అన్నారు. ఇజ్రాయిల్ చేపడుతున్న ఏకపక్ష చర్యలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, కొనసాగుతున్న శాంతి ప్రయత్నాలను అడ్డుకోకండా, అన్ని దేశాలు మద్దతు ప్ర కటించాల్సిన సమయమిదని అన్నారు.

# కేసులు పెట్టి లోపలేస్తాం.. ట్రావెల్స్ యజమానులకు మంత్రి పొన్నం వార్నింగ్..

**-మొదటి పేజీ తరువాయి:** స్పీడ్ నిబంధనలు తప్పకుండా పాటించాలని, ప్రయాణికుల జీవితాలతో చెలగాటం ఆడొద్దని సూచించారు. రవాణా శాఖ తనిఖీలు చేస్తే వేధింపులని ట్రావెల్స్ యజమానులు ఆరోపిస్తున్నారని పొన్నం కీలక వ్యాఖ్యలు చేశారు. దాని వల్ల ఇలాంటి ప్రమాదాలు జరిగినప్పుడు వివరాలు లభించడం లేదని మండిపడ్డారు. ప్రమాదానికి గురైన బస్సు ఒడిషాలో రిజిస్ట్రేషన్ అయిందని పేర్కొన్నారు. తెలంగాణ, ఏపీ, కర్ణాటక రవాణా మంత్రులతో సమావేశం ఏర్పాటు చేస్తామని చెప్పారు. ప్రమాదాల నివారణ కోసం చర్యలు చేపడతామని మంత్రి పొన్నం ఉద్ఘాటించారు. కర్నూలు ఘటనపై సమగ్ర విచారణ జరపాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. బస్సు ప్రమాద ఘటనపై విచారణకు ఆదేశించినట్లు పేర్కొన్నారు. బస్సుల్లో భద్రతా చర్యలపై నిర్ణయాలు తీసుకుంటామని తెలిపారు. బస్సుల ఓవర్‌స్పీడ్ నియంత్రణకు కమిటీ వేస్తున్నట్లు పొన్నం ప్రకటించారు. ప్రైవేట్ ట్రావెల్స్ వ్యవస్థను నియంత్రించే ప్రయత్నం చేయడానికి సిద్ధం అవుతున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు.

## కర్నూలు బస్సు ప్రమాదంపై ప్రధాని మోడీ విచారం..

**-మొదటి పేజీ తరువాయి:** ఈ కష్ట సమయంలో బాధితుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను” అని ప్రధాని కార్యాలయం (పీఎంఓ) ఎక్స్ వేదికగా పేర్కొంది. ప్రధానమంత్రి జాతీయ సహాయ నిధి (పీఎంఎన్‌ఆర్‌ఎఫ్) నుంచి మృతుల కుటుంబాలకు రూ. 2 లక్షల చొప్పున, గాయపడిన వారికి రూ. 50,000 చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక.. ఎన్నికల కమిషన్ కీలక సూచనలు

**-మొదటి పేజీ తరువాయి:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో మొత్తం 58 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారని హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి ఆర్వీ కర్ణన్ తెలిపారు. జూబ్లీహిల్స్‌లో మొత్తం ఓటర్ల సంఖ్య- 4,01,365 ఉన్నారని.. ఇందులో పురుషులు- 2,08,561, మహిళలు- 1,92,779, ఇతరులు- 25 మంది ఉన్నారని వెల్లడించారు. ముగ్గురు అబ్జర్వర్స్ జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో పర్యవేక్షిస్తున్నారని చెప్పుకొచ్చారు ఎన్నికల అధికారి ఆర్వీ కర్ణన్. బ్యాలెట్ యూనిట్‌లో అభ్యర్థుల కలర్ ఫొటో ఉంటుందని వివరించారు. ఈసారి 4 బ్యాలెట్ యూనిట్లు, ఒక వీవీ ప్యాట్ ఉంటుందని తెలిపారు. ప్రతీ పోలింగ్ స్టేషన్ వద్ద ఓటర్ అసిస్టెంట్ బూత్ ఏర్పాటు చేస్తున్నామని చెప్పుకొచ్చారు. పోలింగ్ స్టేషన్ వద్ద మొబైల్ కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఓటు వేసే వారు అక్కడ మొబైల్ డిపాజిట్ చేసి పోలింగ్ స్టేషన్‌కి వెళ్లాలని సూచించారు. పోలింగ్ స్టేషన్ లోపలికి ఓటర్లకు, ఏజెంట్లకు మొబైల్ అనుమతి లేదని స్పష్టం చేశారు ఎన్నికల అధికారి ఆర్వీ కర్ణన్. 15 FST, 15 SST టీమ్స్ నియోజకవర్గంలో పర్యవేక్షిస్తున్నాయని వెల్లడించారు. ఇప్పటివరకు రూ.2 కోట్ల 83 లక్షల నగదు పట్టుకున్నామని ప్రకటించారు. 512 లీటర్ల మద్యం సీజ్ చేశామని అన్నారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన వారిపై 11 కేసులు నమోదు చేశామని తెలిపారు. సోషల్ మీడియా ప్రచారంపై తాము నిఘా పెట్టామని చెప్పుకొచ్చారు. ఈవీఎంలు సరిపోనూ ఉన్నాయని.. 20 శాతం ఈవీఎంలు అదనంగా ఉన్నాయని వివరించారు. ఓటర్ స్లిప్పులు స్థానిక బూత్ లెవెల్ ఆఫీసర్లు ఓటర్లకు పంచుతారని తెలిపారు. రాజకీయ పార్టీల నేతలు ఓటర్ స్లిప్పులు పంచితే కేసులు నమోదు చేస్తామని హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి ఆర్వీ కర్ణన్ హెచ్చరించారు. జూబ్లీహిల్స్‌కి 27న పారా మిలిటరీ బలగాలు :తఫ్సీర్ ఇక్బాల్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల సందర్భంగా ఈనెల(అక్టోబరు) 27వ తేదీన పారా మిలిటరీ బలగాలు వస్తున్నాయని పోలీస్ అడిషనల్ కమిషనర్ తఫ్సీర్ ఇక్బాల్ తెలిపారు. 8 కంపెనీల పారా మిలిటరీ బలగాలు జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో పని చేస్తాయని వెల్లడించారు. క్రిటికల్ పోలింగ్ స్టేషన్లలో పారా మిలిటరీ బలగాలు విధుల్లో ఉంటాయని చెప్పుకొచ్చారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో 65 క్రిటికల్ పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని పోలీస్ అడిషనల్ కమిషనర్ తఫ్సీర్ ఇక్బాల్ పేర్కొన్నారు.

# అంగన్వాడీ సరకుల సరఫరాలో అలసత్వం వహిస్తే బ్లాక్ లిస్టులో పెట్టాలి

**-మొదటి పేజీ తరువాయి:** పలు జిల్లాల్లో సరకుల సరఫరా ఆశించిన మేర లేకపోవడంపై కాంట్రాక్టర్లపై మంత్రి సీతక్క ఆగ్రహం వ్యక్తం చేశారు. గత కేసీఆర్ ప్రభుత్వంలో మాదిరిగా సరకుల సప్లైయర్స్ వ్యవహరిస్తే సహించేది లేదని హెచ్చరించారు. సరకుల సరఫరాలో అలసత్వం వహిస్తున్న కాంట్రాక్టర్లకు నోటీసులు ఇచ్చి బ్లాక్ లిస్టులో పెట్టాలని ఆజ్ఞాపించారు. చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు పోషకారం అందించడంలో రాజీ పడేది లేదని మందలించారు. లబ్ధిదారులకు అసౌకర్యం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హుకుం జారీ చేశారు. చిన్నారుల సంరక్షణ విషయంలో అంగన్వాడీ కేంద్రాల్లో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి సీతక్క దిశానిర్దేశం చేశారు. చిన్నారులు అంగన్వాడీ కేంద్రానికి వచ్చిన సమయం నుంచి వారు వెళ్లే వరకు సిబ్బంది బాధ్యత వహించాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల్లో విద్యుత్ కనెక్షన్, తాగు నీటి సదుపాయం, టాయిలెట్ సౌకర్యాల కల్పన పనులను డిసెంబర్ నాటికి పూర్తి చేయాలని మార్గనిర్దేశం చేశారు. అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారుల సంఖ్య, హాజరు శాతాన్ని పెంచాలని సూచించారు. అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో ప్రతి నెల కనీసం ఒక చిన్నారి చేరేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు మంత్రి సీతక్క. ప్లే స్కూళ్లకు ధీటుగా అంగన్వాడీ సెంటర్లు ఉన్నాయనే భరోసాను తల్లిదండ్రులకు కల్పించాలని మంత్రి సూచించారు. జిల్లా అధికారులు ప్రతి నెలా ప్రోగ్రెస్ రిపోర్టులు పంపించాలని ఆజ్ఞాపించారు. అంగన్వాడీ సిబ్బందికి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేస్తున్నామని ఉద్ఘాటించారు. బాల్య వివాహాలు లేని రాష్ట్రంగా తెలంగాణ ఉండాలని సూచించారు. ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించి బాల్య వివాహాలు జరుగకుండా చూడాలని దిశానిర్దేశం చేశారు. ఈ సమీక్షలో మంత్రి సీతక్కతోపాటు ఆ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, డైరెక్టర్ శృతి ఓజా, తదితరులు పాల్గొన్నారు.

# ఆక్రమణల తొలగింపు.. 2 వేల గజాల పార్కును కాపాడిన హైడ్రా

**-మొదటి పేజీ తరువాయి:** అక్రమ నిర్మాణాల కూల్చివేతలే ధ్యేయంగా హైడ్రా చర్యలు కొనసాగుతున్నాయి. పార్కును కబ్జా చేసి.. బై నంబర్లు సృష్టించి సొంతం చేసుకునే ప్రయత్నాలకు హైడ్రా అడ్డుకట్ట వేసింది. కొండాపూర్‌లాంటి ఖరీదైన ప్రాంతంలో ఏకంగా 2000 గజాల పార్కు స్థలాన్ని హైడ్రా శుక్రవారం కాపాడింది. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం కొండాపూర్ గ్రామంలోని రాఘవేంద్ర కాలనీలో పార్కుతో పాటు.. కమ్యూనిటీ హాలు నిర్మాణానికి 2 వేల గజాలను లే ఔట్‌లో చూపించారు. పార్కు స్థలం ఖాళీగా ఉండటంతో అక్రమార్కులు ఆ స్థలాన్ని కబ్జా చేయడంపై దృష్టి పెట్టారు. బై నంబర్లు సృష్టించి 10 ప్లాట్లు చేసేశారు. ప్రతి ప్లాట్‌లో ఒక షెడ్డు వేశారు. దీనిపై రాఘవేంద్ర కాలనీ సి బ్లాక్ వెల్ఫేర్ అండ్ కల్చరల్ అసోసియేషన్ ప్రతినిధుల నుంచి ప్రజావాణికి ఫిర్యాదు అందింది. హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఆదేశాలతో హైడ్రా అధికారులు రంగంలోకి దిగారు. క్షేత్ర స్థాయిలో సంబంధిత శాఖలతో కలిసి పరిశీలించారు. పార్కుతో పాటు.. కమ్యూనిటీ హాల్ కోసం కేటాయించిన స్థలంగా నిర్ధారించారు. రంగనాథ్ ఆదేశాల మేరకు ఆక్రమణలను శుక్రవారం తొలగించారు. ఆ వెంటనే ఫెన్సింగ్ వేసి పార్కు స్థలాన్ని హైడ్రా కాపాడినట్టు పేర్కొంటూ బోర్డులు ఏర్పాటుచేశారు. ఈ పార్కు స్థలం విలువ దాదాపు రూ. 30 కోట్ల వరకూ ఉంటుందని పేర్కొన్నారు.

# రేవంత్ రెడ్డి కళ్లు తెరిపించడానికి ఇదొక అవకాశం

**-మొదటి పేజీ తరువాయి:** రేవంత్ రెడ్డి కళ్లు తెరిపించడానికి జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నిక ప్రజలకు ఒక అవకాశమని బీఆర్ఎస్ మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. శుక్రవారం కాంగ్రెస్ నిరుద్యోగ బాకీ కార్డు ఆవిష్కరించి మాట్లాడారు. ఆ నాడు కాంగ్రెస్ పార్టీని గెలిపించడానికి బస్సు యాత్ర చేశారని.. కాంగ్రెస్ కళ్లు తెరిపించాలంటే నిరుద్యోగులందరూ దండు కట్టి బయలుదేరి వాళ్లను ఓడించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి ఆగిపోయిందన్నారు. నిరుద్యోగులను రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ మోసం చేశారు కాబట్టే జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో బీఆర్ఎస్ గెలుపుతో ఓడిపోయామని వాళ్లకు అర్థం కావాలని పిలుపునిచ్చారు. ఎన్నికల ముందు నిరుద్యోగులను రేవంత్ రెడ్డి వేడుకున్నాడని, వాడుకున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల్లో గెలిచి అధికారంలోకి వచ్చిన తర్వాత మొండి చెయ్యి చూపించి నిరంకుశంగా అణచివేస్తున్నాడని మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వం నోటిఫికేషన్లు ఇచ్చిన ఉద్యోగాలకు కాగితాలు పంచి, తానే ఇచ్చినట్లు రేవంత్ చెప్పుకుంటున్నాడని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా ఇచ్చిన ఉద్యోగాలు కేవలం 5 వేలు మాత్రమేనని అన్నారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ గెలిస్తే.. గూండాలు, రౌడీలు అసెంబ్లీలో ప్రవేశించే ప్రమాదం ఉందని బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఏమీ అధికారం లేని టైంలోనే దందాలు, చిరు వ్యాపారుల నుంచి మామూళ్ల వసూళ్లు వంటివి చేశారని మండిపడ్డారు. వ్యభిచార గృహాలు నడిపిన దొంగలు కూడా.. కాంగ్రెస్ నామినేషన్ల ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారని సంచలన ఆరోపణలు చేశారు. నామినేషన్ల ర్యాలీలోనే ఇంతలా రెచ్చిపోయారంటే.. రేపు వారిని గెలిపిస్తే దారుణాలు జరిగిపోతాయన్నారు. ప్రజలు గమనించి, నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసే బీఆర్ఎస్ పార్టీకే ఓటు వేసి తమ అభ్యర్థి మాగంటి సునీతను ఆశీర్వదించాలని కోరారు. కాగా, జూబ్లీహిల్స్ నియోజకవర్గ నామినేషన్ ఉపసంహరణ గడువు నేటితో ముగియనుంది. ప్రధాన పార్టీలు సహా మొత్తం 81 మంది ఇప్పటివరకు నామినేషన్స్ దాఖలు చేశారు. ఇక ఎంతమంది నామినేషన్ ఉపసంహరించుకుంటారోనని ఆసక్తి నెలకొంది. ఎక్కువ మంది అభ్యర్థులుంటే ఎన్నికల నిర్వహణలో సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. ఒక్కో ఈవీఎం యూనిట్‌లో.. కేవలం 16 మంది అభ్యర్థులకే అవకాశం ఇచ్చారు. ఒకవేళ 81 మంది పోటీలో ఉంటే 6 ఈవీఎం యూనిట్ల అవసరం ఉంటుంది. ఇలా ఎన్నికలు నిర్వహిస్తే పోలింగ్, కౌంటింగ్‌లలో తీవ్ర ఇబ్బందులు తలెత్తే ఛాన్స్ ఉంది.

# వేదికపై పొరపాటును సవరించిన మోదీ.. ఏంజరిగిందంటే

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** బిహార్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధికారికంగా శుక్రవారంనాడు ప్రారంభించారు. కిక్కిరిసిన జనం హర్షధ్వానాల మధ్య సమస్తిపూర్‌లో జరిగిన బహిరంగ సభలో ప్రధానమంత్రి వేదికపైకి చేరుకున్నారు. ఈ సమయంలో అనౌన్సర్ చేసిన ఒక పొరపాటును మోదీ ఏమాత్రం ఆలస్యం చేయకుండా సరిచేశారు. నిజానికి ముఖ్యమంత్రి నితీష్ కుమార్ వేదికపై ప్రసంగించాల్సి ఉండగా... అనౌన్సర్ మైక్రోఫోన్ తీసుకుని లోక్ జనశక్తి పార్టీ (రామ్‌విలాస్) చీఫ్ చిరాగ్ పాశ్వాన్‌ను ప్రసంగించాల్సిందిగా కోరారు. దీన్ని ప్రధాని వెంటనే గ్రహించి నితీష్ కుమార్ వైపు చూస్తూ సంకేతాలిచ్చారు. నితిష్ కుమార్ ఏమాత్రం ఆలస్యం చేయకుండా తన సీటు




నుంచి లేచి సుమారు 10 నిమిషాల పాటు ప్రసంగించారు. చిరాగ్ తన సీటుకే పరిమితమయ్యారు. ఆ తర్వాత ఆయనను ఎవరూ పిలవలేదు. నితీష్ తరువాత మోదీ తన ప్రసంగాన్ని మొదలుపెట్టడంతో జనం తమ మొబైల్స్‌ను క్లిక్‌మనిపించారు. వెంటనే మోదీ చిరునవ్వులు చిందిస్తూ... ఇంతగా వెలుగులు విరజిమ్ముతుంటే ఎవరికైనా లాంతర్లు (ఆర్జేడీ గుర్తు) అవసరమవుతాయా? అని ప్రశ్నించారు. మొబైల్ కథ.. ప్రధాని తన ప్రసంగాన్ని ప్రారంభిస్తూ.. ‘కాంగ్రెస్ ఏళ్ల తరబడి పాలనలో చాలామందికి ఫోన్లు అందుబాటులో ఉండేవి కాదు. అది అత్యంత ఖరీదైన వ్యవహారంగా ఉండేది. దేశంలో రెండు ఫ్యాక్టరీలే వాటిని తయారు చేసేవి. ఇవాళ ఇండియాలోని 200కు పైగా ఫ్యాక్టరీల్లో ఫోన్లు తయారవుతున్నాయి. యువకులు వీడియోలు, కంటెంట్ క్రియేషన్‌తో సంపాదిస్తున్నారు. డాటా ధర కూడా దాదాపు పెద్దగా లేనట్టే. బిహార్ ఇప్పుడు సొంతంగా తమ భవిష్యత్తును గ్లోయింగ్ స్క్రీన్స్‌పై చూసుకుంటోందని అన్నారు. నితీష్ కుమార్ సారథ్యంలోని ఎన్డీయే ప్రభుత్వాన్ని తిరిగి గెలిపిస్తే రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని మరింత వేగవంతమవుతుందని హామీ ఇచ్చారు.

# రేపు జరిగే సీఐటీయూ నాలుగు మండల మహాసభలను జయప్రదం చేయండి

**– తుర్కపల్లి సురేందర్.**

తెలంగాణ పత్రిక వెలిగొండ మండలం అక్టోపరు 24.



వెలిగొండ మండల కేంద్రంలో సీఐటీయూ వెలిగొండ నాలుగో మండలం మహాసభ ఆహ్వాన పత్రికను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ తుర్కపల్లి సురేందర్ మాట్లాడుతూ:– అక్టోబర్ 25 శనివారం రోజున దేవిశ్రీ గార్డెన్లో రేపు జరిగే సిఐటియు నాలుగో మండల మహాసభలో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. సంఘటిత అసంఘటిత కార్మికుల సమస్యలపై నిరంతర పోరాటాలు నిర్వహిస్తు కార్మికులకు నిరంతరం వెన్నుదండు గా సిఐటియు నిలుస్తుందని అన్నారు. గత మూడు సంవత్సరాల కాలంలో సిఐటి యు తన అనుబంధ సంఘాల లో చేసిన పోరాటాలను, సాధించిన విజయాలను సమీక్షించుకొని భవిష్యత్తులో కార్మికుల సమస్యలపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్న వ్యతిరేక విధానాలపై పోరాటాలు చేయడానికి కార్యాచరణ రూపొందించుకొని ముందు పోవాల్సిన అవసరం ఉందని అన్నారు. కావున రేపు దేవిశ్రీ గార్డెన్లోజరిగే సిఐటియు నాలుగో మండలం సభలో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు మొగిలి పాక ఎల్ల స్వామి – రాధారపు. మల్లేశం, సింగారపు వెంకటేశం గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల నాయకులు కొండే నరసింహ – ఎడవెల్లి ఎల్లమయ్య, ఇక్కుర్తి రాములు, హమాలీ కార్మిక సంఘం మండల అధ్యక్షులు :– జన్ని జంగయ్య, చెరుకు అంజయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

## హుజూర్ నగర్ నియోజకవర్గ నిరుద్యోగ యువత మెగా జాబ్ మేళను సద్వినియోగం చేసుకోవాలి : కుక్కల వెంకన్న

మఠంపల్లి, అక్టోబర్ 24(తెలంగాణ పత్రిక)



ఈనెల 25న హుజుర్ నగర్ లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగు మెగా జాబ్ మేళాను జయప్రదం చేయాలని ఎన్ ఎస్ యు ఐ జిల్లా నాయకుడు కుక్కల వెంకన్న నిరుద్యోగులకు పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన మఠంపల్లి మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ నెల 25,26 తారీకులలో పేర్లి ఇన్ఫినిటీ ఇంటర్నేషనల్ స్కూల్లో తెలంగాణ భారీ నీటిపారుదల శాఖ,పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న మెగా జాబ్ మేళాలో 150 కి పైగా అనేక ప్రైవేటు,ప్రభుత్వ అనుబంధ కంపెనీలు పాల్గొంటున్నాయి. 18 సంవత్సరాల నుండి 40 సంవత్సరాల వయసు కలిగిన ప్రతి నిరుద్యోగ యువతి,యువకులు ఈ యొక్క సదవకాశాన్ని వినియోగించుకొని ఈ యొక్క జాబ్ మేళాకు తప్పక హాజరై భవిష్యత్తును సురక్షితం చేసుకోవాలని కోరారు.నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశ కలపనలో భాగంగా ఎస్ సి సి ఎల్ డి ఇ ఇ టి సంయుక్త సౌజన్యంతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చొరవతో మెగా జాబ్ మేళా ఏర్పాటు చేయబడుతుంది దీనికి అర్హతలు టెన్త్, ఇంటర్, డిగ్రీ, ఐటిఐ, డిప్లమా, బిటెక్, ఎంటెక్, ఫార్మసీ, ఎంబీఏ, వంటి విద్యార్హతలు కలిగిన అభ్యర్థులు పాల్గొని భవిష్యత్తును సురక్షతం చేసుకోవాలని అన్నారు.

# భవన నిర్మాణ కార్మికుని కుటుంబాన్ని ప్రభుత్వపరంగా ఆదుకోవాలి..

**–సిఐటియు ట్రేడ్ యూనియన్ పక్షాన పరామర్శించడం జరిగింది.**

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, అక్టోబర్, 24)



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం, కొత్తపేట గ్రామానికి చెందిన ల్యాద సాగర్,ఈనెల 1వ తేదీన వెంకట్రావుపల్లిలో పని ముగించుకుని తిరిగి గ్రామానికి సాయంత్రం ఏడున్నర ప్రాంతంలో వస్తుండగా గుర్తుతెలియని ఆటో యాక్సిడెంట్ చేయడం వల్ల కాలు పూర్తి గా విరగడం వలన, విరిగిన కాలు లోపటి భాగంలో రాడ్లు వేయడం జరిగింది అందువల్ల లేవాలని దుస్థితిలో ఆ కార్మికుడు ఉన్నాడు. కావున ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని విజ్ఞప్తి చేయడం జరుగుతుంది, ఆ కార్మికుడు భవన నిర్మాణ రంగం వెల్ఫేర్ సంక్షేమ బోర్డులో నమోదు అయి ఉన్నాడు కనుక లేబర్ వెల్ఫేర్ సంక్షేమ బోర్డు ద్వారా కూడా ఇన్సూరెన్స్ వర్తింపజేయాలని ఈ సందర్భంగా ఆ భవన నిర్మాణ కార్మికుని కుటుంబానికి న్యాయం చేయాలని అదే సందర్భంలో యాక్సిడెంట్ కు కారణమైన ఆటో యజమానిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని జిల్లా భవన నిర్మాణ రంగం యూనియన్ సిఐటియు పక్షాన విజ్ఞప్తి చేయడం జరుగుతుంది.. ఈ కార్యక్రమంలో జిల్లా భవన నిర్మాణ రంగం యూనియన్ ఉపాధ్యక్షులు గురిజాల శ్రీధర్, మరియు సిఐటియు నాయకులు ద్యావనపల్లి కమలాకర్, వేణు, తదితరులు పాల్గొన్నారు.

# అమాయక గిరిజనను వేధిస్తున్న పోలీసులు

కామారెడ్డి ,అక్టోబర్ 24, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)





కామారెడ్డిజిల్లా ఎస్పీ సుమోటో కేసు నమోదు చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తుంది ఫారెస్ట్ అధికారులకు గతంలో ప్రజా సంఘాలు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు అనేకసార్లు ఇతని ప్రవర్తన గురించి విన్నవించినప్పటికీ అధికారులు అవి పెడచెవులో పెట్టి ఈరోజు అమాయక గిరిజన రైతు ప్రాణం మీదికి తీసుకువచ్చా అతడికి ఏమి జరిగినా ఫారెస్ట్ అధికారి బాబా బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరిస్తున్నాం దీనిపై పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు ఇదే బాబా అడవి సంపదను అమ్ముకుంటున్నాడని ఇంతకుముందు మహిళలను బూతులు మాట్లాడి రావే పోవే పక్కలోకి రమ్మన్నారని గిరిజన మహిళలు బహిరంగంగానే ఆరోపణలు చేశారు చట్టం అని చెప్పుకున్న తిరిగే అధికారులు ఈయనపై చర్యలు తీసుకోవాలని ఈ సమస్యపై జిల్లా వ్యాప్త ఉద్యమాన్ని నిర్మిస్తామని ఆయన అన్నారు ఈఘు కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి కొత్త నరసింహులు రైతు సంఘం నాయకులు మోహన్, రజనీకాంత్, భాను, దశరథ్, కాట్రో రవి, కాట్రోతి జయరాం పాల్గొన్నారు.

## లిరాయికల్ పోలీసు స్టేషన్లో ఎస్ఐ సుధీర్ రావు ఆధ్వర్యంలో ఓపెన్ హౌస్ దినోత్సవం

రాయికల్ అక్టోబర్ 24(తెలంగాణ ప్రతిక):






పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ప్రతి సంవత్సరం అక్టోబర్ నెలలో "ఓపెన్ హౌస్" కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. విద్యార్థులు, యువత, ప్రజలు పోలీసు శాఖ పనితీరును దగ్గరగా తెలుసుకునే అవకాశం కల్పిస్తారు. కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు పోలీస్ స్టేషన్ సందర్శించి వివిధ రకాల విషయాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ సుధీర్ రావు మాట్లాడుతూ పోలీస్ ఓపెన్ హౌస్ విశేషాలు, పోలీసు విభాగాలు పోలీస్ స్టేషన్లో రిసెప్షన్, కేసుల నమోదు, దర్యాప్తు ప్రక్రియ వంటి వాటిపై అవగాహన కల్పిస్తారు. సైబర్ నేరాల నివారణ: సైబర్ మోసాలు, ఇతర ఆన్లైన్ నేరాల గురించి తెలియజేస్తారు. పోలీసుల నిఘా వ్యవస్థ నేరస్తులను పట్టుకొనే విధానం మరియు ఉపయోగించే టెక్నాలజీ నగరంలో సీసీ కెమెరాలు పనితీరు పర్యవేక్షణ గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది ,పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

**–వ్యవసాయ మార్కెట్ చైర్మన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్**

కోదాడ : అక్టోబర్ 24 (తెలంగాణ పత్రిక)



నేడు 25, 26 హుజూర్ నగర్ పట్టణంలో నిర్వహించనున్న మెగా జాబ్ మేళాను నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ శుక్రవారం పత్రికా ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ టెన్త్ నుండి ఎంబీఏ వరకు చదివి,18–40సం.రాల మధ్య వయస్సు కలిగిన ప్రతి నిరుద్యోగి క్యూఆర్ కోడ్ ద్వారా తప్పకుండా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. అలాగే తమ వెంట ఐదు సెట్లు రెన్యూమ్ లు తీసుకెళ్లాలని సూచించారు.ఈ జాబ్ మేళాలో పాల్గొంటే నిరుద్యోగులు ఉద్యోగం పొందే అవకాశం ఉందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో నిరుద్యోగ సమస్యను పరిష్కరించడానికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి లు ప్రత్యేక చొరవ చూపుతున్నారన్నారు. అభివృద్ధి కార్యక్రమాలతో పాటు అనేక రంగాలలో జిల్లాను హుజూర్నగర్ కోదాడ ను అభివృద్ధి చేయడానికి మంత్రి ఉత్తమ్ ఎమ్మెల్యే పద్మావతి లు అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు.

## కామారెడ్డి జిల్లా నూతన సిపిఓగా రఘునందన్



కామారెడ్డి ,అక్టోబర్ 24, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో స్పాటిఫై ఆఫీసర్గా విధులు నిర్వహించిన రఘునందన్ పదోన్నతిపై కామారెడ్డి జిల్లాకు సిపిఓగా బదిలీ అయ్యారు. శుక్రవారం జిల్లా కేంద్రానికి చేరుకున్న ఆయన, కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్కు నోటుబుక్కులు అందజేశారు. కొత్త బాధ్యతల్లో సమర్థవంతంగా పనిచేయాలని కలెక్టర్ సూచించారు.జిల్లా అభివృద్ధి కార్యక్రమాల్లో చురుకుగా ఉండాలన్నారు.

## కేటీఆర్ కి ఆహ్వాన పత్రిక అందజేసిన సుభాష్ రెడ్డి



కామారెడ్డి, అక్టోబర్ 24,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

నవంబర్ 7న కామారెడ్డి జిల్లా బీబీపేట మండలం జనగామ గ్రామానికి చెందిన వ్యాపారవేత్త తిమ్మయ్యగారి రజిని సుభాష్ రెడ్డి కుమారుడికి, ఆలేరు మాజీ ఎమ్మెల్యే శ్రీమతి. శ్రీ.గొంగిడి సునీత మహేందర్ రెడ్డి రెండవ కుమార్తెకి వివాహం జరగనుంది ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీమంత్రివర్యులు శ్కేటీరామారావుకి నందినగర్ నివాసంలో కుటుంబ సమేతంగా కలిసి వివాహ ఆహ్వాన పత్రికను అంద చేశారు.

## అంబేద్కర్ నగర్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు

వాంకిడి, అక్టోబర్ 24 (తెలంగాణ పత్రిక):–



వాంకిడి మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్ లో డ్రై డే లో భాగంగా గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించారు. డ్రైనేజీ లోని చెత్తను తొలగించి, దోమల నివారణకు మందులు పిచికారీ చేశారు. రోడ్లను శుభ్ర పరచడం తో పరిసరాలు పరిశుభ్రంగా మారాయి. ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణం అందించేందుకు పరిశుభ్రత కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతున్నాయని గ్రామ పంచాయతీ అధికారులు తెలిపారు.

## అత్యవసర సమయంలో రక్తదానం

**–దాత కిషోర్ ను అభినందించిన వైద్యులు**



ముధోల్:24అక్టోబర్(తెలంగాణ పత్రిక)

అత్యవసర సమయంలో గర్భిణీకి రక్తదానం చేసి నిండు ప్రాణాలను దాత కిషోర్ కాపాడారు. భైంసా పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో పల్సి గ్రామానికి చెందిన ఆనంద అనే గర్భిణీకి రక్తం అవసరం ఉందని వైద్యులు పద్మావతి తెలిపారు. దీంతో బ్లడ్ డోనర్స్ గ్రూప్లో ఈ విషయాన్ని పోస్ట్ చేయడంతో గ్రూప్ సభ్యుడు కిషోర్ స్పందించి వెంటనే బ్లడ్ బ్యాంక్ రక్త నిధికి బి పాజిటివ్ రక్తదానం చేసి నిండు ప్రాణాన్ని కాపాడారు. ఆపద సమయంలో రక్తదానం ఇచ్చిన కిషోర్ కు కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా కిషోర్ మాట్లాడుతూ ఇప్పటివరకు 16 సార్లు రక్తం ఇవ్వడం జరిగిందన్నారు. యువత సామాజిక బాధ్యతగా రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైద్యులు విజయ్ ఆనంద్, బ్లడ్ డోనర్స్ గ్రూప్ వ్యవస్థాపకులు స్థాపకులు సురేష్, శ్రీనివాస్ లు ఉన్నారు. ఆపద సమయంలో మేమున్నామంటూ భైంసా బ్లడ్ డోనర్స్, టీం సభ్యులు పేర్కొంటున్నారు.

## రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన శివమణి

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, అక్టోబర్, 24)



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం రత్నంపేట గ్రామానికి చెందిన గడ్డి శివమణి,తండ్రి గడ్డి ఆనందం, రాష్ట్రస్థాయి అండర్ 19 వాలీబాల్ పోటీలకు ఎంపికకావడం జరిగింది ఈనెల జరగబోయే వాలీబాల్ పోటీలలో యాదాద్రి భువనగిరి జిల్లాలో 25,26, న జరుగుతున్న పోటీలో కరీంనగర్ జట్టుతో ఆడడం జరుగుతుంది.

# ధ్వజ స్థభం నవగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొన్న వెలిచాల



కరీంనగర్ తెలంగాణ పత్రిక అక్టోబర్ 24:

కరీంనగర్ లోని పసుల నారాయణ కిసాన్ నగర్ లో గల శ్రీ పంచముఖాంజనేయ కాశీవిశ్వేశ్వర సహిత దేవాలయంలో పురాణం మహేశ్వర శర్మ పర్యవేక్షణలో ధ్వజ స్తంభము, నవగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమం శుక్రవారం వైభవంగా జరిగింది. ప్రతిష్టాపన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పాల్గొన్నారు. ఆలయ నిర్వాహకులు అర్చకులు రాజేంద్ర రావుకు ఘన స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు రాజేందర్ రావు కు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, స్థానికులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పిసిసి అధ్యక్షులు సన్మానించి న అంకన్న గారి నాగరాజు గౌడ్

కామారెడ్డి, అక్టోబర్ 24, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



టిపిసిసి అధ్యక్షులు,ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ ని హైదరాబాదులోని వారి నివాసంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు అంకన్నగారి నాగరాజ్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించడం జరిగింది.

# రెండు రోజుల పాటు మెగాజాబ్ మేళా

-నిరుద్యోగులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి:మంత్రి ఉత్తమ్

మఠంపల్లి, అక్టోబర్ 24(తెలంగాణ పత్రిక)



సూర్యాపేట జిల్లా హుజుర్ నగర్ లో మెగా జాబ్ మేళా ఈనెల 25,26 తారీకులలో ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర నీటి పారుదల శాఖ, పౌరసర పారాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 150 పైగా కంపినిలు జాబ్ మేళాలో పాల్గొంటున్నాయని ఇప్పటి వరకు ముప్పై వేలమంది నిరుద్యోగ యువతీ, యువకులు వారి పేర్లను నమోదు చేసుకున్నారని ఇంకా సంఖ్య పెరిగే అవకాశం ఉన్నందున్న 26 న కూడా ఇంటర్వ్యూ లకు అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. నిరుద్యోగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు.

# ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ



వాంకిడి,అక్టోబర్ 24 (తెలంగాణ పత్రిక):-

వాంకిడి మండల కేంద్రంలోని మండోకర్ వాడలో మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుర్నులే నారాయణ శుక్రవారం భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుతూ ఉందని ఆయన తెలిపారు. త్వరలోనే అభయ హస్తంలోని అన్ని గ్యారెంటీలను అమలు పరుస్తామని నారాయణ అన్నారు. లబ్ధిదారులు అనుకున్న సమయానికి ఇండ్ల నిర్మాణాన్ని పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బొట్టుపల్లి జైరాం, సామల రమేష్, పంచాయతీ కార్యదర్శి శివకుమార్, బిల్ కలెక్టర్ గోవింద్, లబ్ధిదారులు చౌరకర్ రత్తుబాయి సుశీల్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

# నిఘా నేత్రాలు నేర నిరూపణకు సజీవ సాక్ష్యాలు

-హిమ్మత్ నగర్ లో సి సి కెమెరాలు ప్రారంభం

-హుజురాబాద్ ఏసిపి మాధవి..

వీణవంక ప్రతినిధి,అక్టోబర్ 24( తెలంగాణ పత్రిక ).

వీణవంక మండల పరిధిలో గల హిమ్మత్ నగర్ లో జమ్మికుంట సీఐ లక్ష్మినారాయణ, వీణవంక ఎస్సై తిరుపతి ప్రారంభించిన మార్నింగ్ వాక్ ఇన్ విలేజ్ ప్రోగ్రాంలో భాగంగా గ్రామస్థుల సహకారంతో ఏర్పాటు చేసిన 3 సోలార్ కెమెరాలు, 4 ఫిక్స్ కెమెరాలు మొత్తం 07 కెమెరాలు శుక్రవారం హుజురాబాద్ ఏసీపీ మాధవి ప్రారంభించారు. అనంతరం ఎసిపి మాధవి మాట్లాడుతూ.. గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం చాలా సంతోషదాయకమని, గ్రామ రక్షణకు సీసీ కెమెరాలు



తోడ్పడుతాయని,ఈనాటి కాలంలో గ్రామ గ్రామాన యాక్సిడెంట్లు, దొంగతనాలు, దోపిడీలు, అల్లర్లు, గొడవలు లాంటి సంఘటనలు జరిగినప్పుడు, నేర నిరూపణకు నిఘా నేత్రాలు సజీవ సాక్ష్యాలుగా నిలుస్తాయని, సీసీ కెమెరాలకు ఆర్థిక సాయం అందజేసిన దాతలు అందరికీ కృతజ్ఞతలు



తెలిపారు. అనంతరం ఏసీపీ ముఖ్యదాతలు మ్యాక రమేష్, నల్ల తిరుపతి రెడ్డి, గెల్లు మల్లయ్య, శ్రీకాంత్, వీరయ్య, సమ్మయ్య లతో పాటు దాతలందరిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారుతో పాటు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వీణవంక లో ఐకేపీ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన మండల అధికారులు







వీణవంక ప్రతినిధి, అక్టోబర్ 24 ( తెలంగాణ పత్రిక).

వీణవంక మండలంలోని వీణవంక, కనపర్తి, బ్రాహ్మణపల్లి, ఇప్పలపల్లి గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో ప్రభుత్వ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను టెంకాయలు కొట్టి, రిబ్బన్ కట్ చేసి, కాంటాలు వేస్తూ శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. కనపర్తి గ్రామంలో తహసిల్దార్ అనుపమ రావు ప్రారంభించగా, వీణవంక మండల కేంద్రంలో ఎంపీడీవో శ్రీధర్ ప్రారంభించారు. బ్రాహ్మణపల్లి, ఇప్పలపల్లి గ్రామలలో ఏపీఎం, సీసీలు, కమిటీ సభ్యులు ప్రారంభించారు. అనంతరం అధికారులు మాట్లాడుతూ... రైతు సోదరులు దళారుల మాటలు నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వ మద్దతు ధర ఏ గ్రేడ్ రూ 2389, బి గ్రేడ్ రూ 2369, సన్నా రకాలకు 500 రూపాయల బోనస్ ను ప్రభుత్వం ఇస్తుందని, రైతు సోదరులు ఎండిన వరి ధాన్యాన్ని ఐకెపి సెంటర్లలో అమ్ముకొని, ప్రభుత్వ మద్దతు ధర పొందాలని, వాతావరణ పరిస్థితులకు అనుకూలంగా రైతులు తమ ధాన్యాన్ని, వర్షం నుండి సంరక్షించుకోవాలని, రైతులు తొందరపడవద్దని, కమిటీ సభ్యులు త్వర త్వరగా కాంటాలు జరిపి, కొనుగోలు సెంటర్ల నిర్వహణ పారదర్శకంగా సాగాలన్నారు. ఈ ప్రారంభోత్సవాలలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మాదాసి సునీల్, శ్రీపతి రెడ్డి, రషీద్ పాషా, ఏపీఎం సుధాకర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రవి, సీసీలు ఘన శ్యామ్, తిరుపతి, ఆనంద్, తిరుపతి, హమాలీలు మద్రి రవి, రెడ్డి రాజుల కొమురయ్య,మేడు దుల శంకర్, సామ రాజేందర్,కమిటీ సభ్యులు, రైతులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మల్లాపూర్ లో కొనుగోలు కేంద్రం తనిఖీ

-ధాన్యం కొనుగోళ్లు ఎప్పటికప్పుడు చేయాల్ని

-వర్షాల నేపథ్యంలో జాగ్రత్తలు తీసుకోవాల్ని

-రైతులకు ఇబ్బందులు కలుగకుండా చూడాల్ని

-ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్

సిరిసిల్ల ప్రతినిధి, అక్టోబర్ 24, తెలంగాణ పత్రిక

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో 17 తేమ శాతం ఉన్న ధాన్యాన్ని ఎప్పటికప్పుడు కొనుగోలు చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్ ఆదేశించారు. తంగళ్లపల్లి మండలంలోని మల్లాపూర్ లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం



కొనుగోలు కేంద్రాన్ని ఇంచార్జి కలెక్టర్ శుక్రవారం తనిఖీ చేశారు. కేంద్రంలో ధాన్యం కుప్పలు పరిశీలించారు. ఇప్పటి దాకా ఎన్ని క్వింటాళ్ల ధాన్యం వచ్చింది? ఎంత కొనుగోలు చేశారో ఆరా తీశారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్ మాట్లాడారు. ప్రభుత్వం ఏ గ్రేడ్ ధాన్యానికి క్వింటాలుకు రూ. 2389, సాధారణ రకానికి రూ. 2369 గా నిర్ణయించిందని తెలిపారు. వర్షాల నేపథ్యంలో జాగ్రత్తలు తీసుకోవాలని, టార్పాలిన్లు సిద్ధంగా ఉంచాలని సూచించారు. గన్ని సంచులు, ఇతర సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు.

# నవీన్ యాదవ్ ని గెలిపిద్దాం బీసీల హక్కులను కాపాడుకుందాం

-బీసీల బతుకుల్లో వెలుగులు నింపాలనే చిత్తశుద్ధి కాంగ్రెస్ పార్టీది

-అడ్డుకునే ప్రయత్నంలో బీజేపీ, బీఆర్ఎస్

-శంషాబాద్ పట్టణ మాజీ మున్సిపల్ కౌన్సిలర్ మేకల వెంకటేష్ ముదిరాజ్

రాజేంద్రనగర్ ప్రతినిధి అక్టోబర్ 24.తెలంగాణ పత్రిక.

రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని శంషాబాద్ మున్సిపాలిటీ లో మాజీ కౌన్సిలర్ మేకల వెంకటేష్ శుక్రవారం నాడు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణలో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అనేది న్యాయ బద్ధమైన కోరిక అని బీసీల బతుకుల్లో వెలుగులు నింపాలనే చిత్తశుద్ధి కాంగ్రెస్ పార్టీదనీ అయితే వీటిని లోపకారిగా అడ్డుకునే ప్రయత్నంలో బీజేపీ, బీఆర్ఎస్ కుట్ర పన్నుతున్నాయని శంషాబాద్ పట్టణ మాజీ మున్సిపల్ కౌన్సిలర్ మేకల వెంకటేష్ ముదిరాజ్ విమర్శించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేస్తున్న నవీన్ యాదవ్ గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. జూబ్లీహిల్స్ ఉప



ఎన్నికల్లో బి సి బిడ్డను గెలిపించి అసెంబ్లీకి పంపించినట్లయితే 42 శాతం బీసీ నినాదం బలపడుతుందని బీసీల తరఫున పోరాడే నాయకుల సంఖ్య కూడా పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. 42 శాతం రిజర్వేషన్ అనేది ప్రతి బిసి బిడ్డ చిరకాల కోరిక అధికార కాంగ్రెస్ సర్కార్ 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాల్సిందేనని ప్రభుత్వం దీనికి ఎన్నో వెసులుబాట్లు కల్పిస్తూ బిల్లును ఆమోదించిందని కాకపోతే కేంద్రంలో ఉన్న బిజెపి సర్కార్ దీనిని అడ్డుకుంటుందని ఆరోపించారు. బాధ్యతగా ఉండాల్సిన ప్రతిపక్ష హోదాలో టిఆర్ఎస్ కూడా లోపకారిగా కుట్ర చేస్తుందని ఆరోపించారు. బీసీల రిజర్వేషన్లపై రాజీపడే ప్రసక్తే లేదన్నారు. బీసీ రిజర్వేషన్లకు రాజకీయాలతో సంబంధం లేదని, ఇది యావత్ తెలంగాణలోని బీసీల సమస్య అని తెలిపారు. బీసీల బతుకుల్లో వెలుగులు నింపాలనే చిత్తశుద్ధితో కాంగ్రెస్ పనిచేస్తోందని, అడ్డుకునే ప్రయత్నంలో బీజేపీ, బీఆర్ఎస్ ఉన్నాయని మండిపడ్డారు. అసెంబ్లీలో బీసీ బిల్లుకు మద్దతిచ్చిన పార్టీలు కేంద్రంలో, న్యాయస్థానాల్లో ఎందుకు సహకరించడం లేదని ప్రశ్నించారు. బీసీలకు 42% రిజర్వేషన్లను అడ్డుకోవడమే బీజేపీ, బీఆర్ఎస్ అంతర్గత ఉమ్మడి అజెండా అని ఆరోపించారు. ఎవరెన్ని కుట్రలు చేసినా వెనక్కి తగ్గే ప్రసక్తే లేదన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో బీసీ రిజర్వేషన్లు అమలు చేసి తీరతారని చెప్పారు. ఈ న్యాయ సంబంధమైన విషయాలను ప్రభుత్వం చూసుకుంటుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. బీసీల చిరకాల కోరికను తీర్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. తమిళనాడు రాష్ట్రంలో 69% రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించి అక్కడ స్థానిక ఎన్నికలు జరిపిన విధంగానే తాము కూడా అలాగే జరిపేందుకు ప్రయత్నిస్తున్నామని అన్నారు. ఈ న్యాయ పోరాటంలో అంతిమ విజయం రేవంత్ సర్కార్దే అని అన్నారు.

# కార్తీక మాసం సందర్భంగా వేములవాడ భీమేశ్వరాలయానికి భక్తుల జాతర

వేములవాడ, అక్టోబర్,24, తెలంగాణ పత్రిక.

కార్తీక మాసం పురస్కరించుకుని రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడ శ్రీ భీమేశ్వరాలయం భక్తులతో కిటకిటలాడింది. ఈ పవిత్ర మాసం విశిష్టతను దృష్టిలో ఉంచుకుని భక్తులు పెద్ద సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు. అభిషేకాలు, ప్రత్యేక పూజలు, అన్ని రకాల ఆర్జిత సేవలు ఘనంగా నిర్వహించారు. అనేక మంది భక్తులు కోడె మొక్కులను స్వామివారికి సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. శ్రీ భీమేశ్వర ఆలయంలో కోడె మొక్కులకు ప్రత్యేక ఏర్పాట్లు చేయడంతో భక్తులు



ఆనందం వ్యక్తం చేశారు. ఆలయ అధికారులు భారీ



భక్త జనసమూహానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా తాగునీరు మరియు ఇతర భద్రతా ఏర్పాట్లు చేశారు.

# కాలనీ నాచారంలో దారుణ హత్య

**-భార్యను గొడ్డలితో నరికి చంపిన భర్త**

**-పరాయి వ్యక్తితో సహజీవనమే దీనికి కారణమా ?**

**ఏన్కూర్ తెలంగాణ పత్రిక అక్టోబర్ 24:**

ఏన్కూరు మండలం కాలనీ నాచారం గ్రామంలో శుక్రవారం ఉదయం జరిగిన సంఘటన స్థానికంగా కలకలం సృష్టించింది. భార్య పరాయి వ్యక్తితో సహజీవనం చేయడం భరించలేని భర్త ఆమెను గొడ్డలితో నరికి చంపిన ఘటన శుక్రవారం ఉదయం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కాలనీ నాచారం గ్రామానికి చెందిన తాటి రామారావు, తాటి గోవర్ష్ని భార్యాభర్తలు, వీరికి ముగ్గురు పిల్లలు ఉన్నారు. గోవర్ష్ని అదే గ్రామానికి చెందిన అఖిల్ అలియాస్ ఆదామ్ అనే యువకుడితో వివాహేతర సంబంధం పెట్టుకుంది. సుమారు ఎనిమిది నెలల క్రితం భర్త, పిల్లలను వదిలిపెట్టి ఆమె అఖిల్‌తో సహజీవనం



చేస్తూ పారిపోయింది. ఈ నేపథ్యంలో రామారావు భార్యను పలుమార్లు ఇంటికి పిలుచుకుని వచ్చినా, ఆమె మళ్లీ అఖిల్ వద్దకే వెళ్లిపోయేది. సుమారు మూడు రోజుల క్రితం, పాల్వంచలో చదువుతున్న తమ కూతురును చూడడానికి గోవర్ష్ని వచ్చింది. ఈ సమయంలో రామారావు తన భార్యను



పట్టుకొని ఇంటికి (కాలనీ నాచారం) పిలుచుకుని వచ్చాడు. తనతో ఉండడానికి భార్య నిరాకరించడంతో శుక్రవారం ఉదయం సుమారు నాలుగు గంటల ప్రాంతంలో ఇంటి బయట ఆవరణలో గోవర్ష్ని నిద్రిస్తుండగా, రామారావు గొడ్డలితో ఆమె తలపై నరికాడు. దీంతో గోవర్ష్ని అక్కడికక్కడే మృతి చెందింది. మృతురాలి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఏన్కూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కుటుంబ కలహాలు, వివాహేతర సంబంధమే ఈ హత్యకు కారణమా లేక వేరే అంశాలు ఏమైనా ఉన్నాయా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడికి ఘన సన్మానం

**-సంఘం సభ్యత్వ నమోదు బుక్కులు పంపిణీ**

**బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, అక్టోబర్, 24)**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం మునురుకాపు సంఘం ఆధ్వర్యంలో ఈరోజు రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య పటేల్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ను కూరగాయల మల్లేష్,అలాగే మండల కాపు సంఘం ఆధ్వర్యంలో శాలువతో సన్మానం చేయడం జరిగినది సంఘం సభ్యత్వ నమోదు బుక్కులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రాములు, ప్రధాన కార్యదర్శి అమ్మిశెట్టి భూమిరెడ్డి, జిల్లా



సవిత కార్యదర్శి చిందం రమేష్, రాధ, అంజయ్య, వివిధ గ్రామాలనుంచి వచ్చిన అధ్యక్ష, కార్యదర్శులు 23 గ్రామాల కుల బంధువులు



పాల్గొనడం జరిగినది ఈ కార్యక్రమంలో బుర్ర రాజు, నంది సత్తయ్య,మాశెట్టి జనార్దన్, చేపు సుధాకర్, మైపాల్,రాంబాబు, పాల్గొనడం జరిగినది.

# ఉద్యోగాలు, ఉన్నతమైన స్థానాల్లో స్థిరపడి ఆదర్శంగా నిలవాలి

**-ప్రతి విద్యార్థిని తమ ప్రాంత పిల్లలకు స్ఫూర్తిగా ఉండాలి**

**-మెనూ ప్రకారం భోజనం పెట్టాలి**

**-ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్**

**-నేరెళ్ల లోని తెలంగాణ బాలికల గురుకుల విద్యాలయం ఆకస్మిక తనిఖీ**

**తంగళ్లపల్లి, అక్టోబర్,24, తెలంగాణ పత్రిక.**

విద్యార్థినులు ఉన్నత విద్యను అభ్యసించి, వివిధ ఉద్యోగాల్లో, ఉన్నతమైన స్థానాల్లో స్థిరపడి మిగతా విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్ పిలుపునిచ్చారు. నేరెళ్లలోని తెలంగాణ బాలికల గురుకుల విద్యాలయాన్ని ఇంచార్జి కలెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా విద్యాలయంలోని ఉద్యోగులు, సిబ్బంది హాజరు రిజిస్టర్ పరిశీలించి, ఎవరైనా సెలవులో ఉన్నారా అని ఆరా తీశారు. సెలవుల వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేయాలని సూచించారు. కిచెన్ లో మెనూ చార్ట్ ను పరిశీలించి, మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా అనే వివరాలను సిబ్బందిని అడిగి కలెక్టర్ తెలుసుకున్నారు. స్టోర్ రూమ్ లో ఉన్న కూరగాయలు, కోడిగుడ్లు పరిశీలించారు. నాణ్యత



సరిగా లేకపోవడంతో వాటిని సరఫరా చేసే కాంట్రాక్టర్లకు షోకాజ్ నోటీసు జారీ చేయాలని జిల్లా విద్యాధికారిని ఆదేశించారు. అందుబాటులో ఉన్న సరకుల వివరాల రిజిస్టర్ ను పరిశీలించారు. విద్యార్థుల వసతి గదులు పరిశీలించి, ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని ఆరా తీశారు. ఈ సందర్భంగా ఇంటర్మీడియట్ విద్యార్థులతో మాట్లాడిన ఇంచార్జి కలెక్టర్ మీ అధ్యాపకుల భోధన ఎలా ఉంది? పరీక్షలకు ఎలా సన్నద్ధమవుతున్నారు? ఇంటర్మీడియట్ పూర్తయ్యాక ఎవరెవరు ఏయే విభాగాల్లో విద్యను అభ్యసించడానికి ఆసక్తిగా ఉన్నారు? మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా? అనే వివరాలను క్లుప్తంగా అడిగి తెలుసుకున్నారు. ప్రతి విద్యార్థిని నిత్యం విద్యను అభ్యసిస్తూ ఉత్తమ



ప్రతిభ కనబర్చి టీచర్, లాయర్, ఇంజనీర్, డాక్టర్, తదితర రంగాల్లో స్థిరపడాలని, ఆర్థికంగా స్వతంత్రత సాధించాలని ఆకాంక్షించారు. ప్రతి విద్యార్థిని ఉన్నత స్థానాలకు ఎదిగితే తమ ప్రాంతంలోని మిగతా విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తారని స్పష్టం చేశారు. మెనూ లో అందించే పోషకాహారం ఖచ్చితంగా తినాలని సూచించారు. కష్టంగా కాకుండా ఇష్టపడి చదివితే మీరు నిర్దేశించుకున్న లక్ష్యం ఎంత పెద్దదైనా అది సాధించడానికి, ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి సులభతరం అవుతుందని, ఈ విషయాన్ని గ్రహించి చదవాలని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. తనిఖీలో తహశీల్దార్ జయంత్, ప్రిన్సిపాల్ రాధ, తదితరులు ఉన్నారు.

# పోచెట్టిపల్లి, గుర్రవానిపల్లె గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశం





**-ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్..**

**-ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపిన విప్**

**వేములవాడ రూరల్, అక్టోబర్, 24, తెలంగాణ పత్రిక.**

ప్రభుత్వ విప్ మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద ప్రజలకు పక్క ఇల్లు ఉండాలని సంకల్పంతో ముందుకు సాగుతున్నారు.రాష్ట్రంలో రాజకీయాలకు పార్టీలకు అతీతంగా పేద ప్రజలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నాం.ప్రతి నియోజకవర్గానికి 3500 ఇళ్లు మంజూరు చేశాం. వేములవాడ నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం శరవేగంగా జరుగుతున్నాయి. ఇళ్లు లేని వారికి గూడు కల్పించడం కోసం ప్రభుత్వం 5 లక్షల రూపాయల నిధులు మంజూరు చేస్తుంది.దేశ వ్యాప్తంగా ఇంటి నిర్మాణానికి 5 లక్షల ఏ రాష్ట్రంలో కూడా ఇవ్వడం లేదు.కేవలం ఒక్క తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే ఇస్తున్నాం.పేదల స్వంత ఇంటి కల నేడు ప్రజా ప్రభుత్వంలో నెరవేరుతుంది.గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టిస్తానని మోసం చేసింది. పట్టణంలో గ్రామాల్లో పండగ వాతావరణం లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు కొనసాగుతున్నాయి.ఇప్పటికే కొందరికి బేస్మెంట్ లెవెల్ పూర్తయి, కొందరికి స్లాబ్ దశలో ఉండి తమ తమ ఖాతాల్లో రాష్ట్ర ప్రభుత్వం నిధులు జమ చేయడం జరుగుతుంది.నిస్సహాయులకు సహాయాన్ని అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు పోతుంది.లబ్ధిదారులు మాటలు చూస్తుంటే ఎంతో సంతోషంగా ఉంది.గతంలో పూరి గుడిసెల్లో రేకుల షెడ్లల్లో నివసించే వారమని ప్రజా ప్రభుత్వం లో ఇందిరమ్మ రాజ్యంలో ఇల్లు మంజూరు అయ్యిందని సంతోషంగా చెప్తున్నారు.పేదలకు నాడు ఇందిరమ్మ ఇల్లే నేడు కూడా మళ్లీ ఇందిరమ్మ ఇల్లే .ఆనాడు ఇందిరమ్మ పేద ప్రజల కోసం ఆలోచించి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టారు.ప్రజా సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోంది.నూతన రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇళ్ళు, సన్నబియ్యం, 200 యూనిట్ల ఉచిత కరెంట్ ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఆర్టీసీ ఉచిత ప్రయాణం వంటి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం. తెలంగాణ దేశానికి ఒక రోల్ మోడెల్ గా నిలుస్తుంది.

# ఏన్కూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను ఆకస్మిక తనిఖీ



**ఏన్కూర్ తెలంగాణ పత్రిక అక్టోబర్ 24:**

శుక్రవారం నాడు ది:24.10.25 న జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి గారు శ్రీమతి డాక్టర్ కళావతి బాయి. ఏన్కూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను ఆకస్మిక తనిఖీ చేశారు. దీనిలో భాగంగా ఆస్పత్రిలోని వైద్య సేవలను గురించి అడిగి తెలుసుకున్నారు అదేవిధంగా ఆసుపత్రిలోని కాన్పుల రిజిస్టర్, ల్యాబ్ రికార్డులను, ఫార్మసీ రికార్డులను తనిఖీ చేశారు. ఏ ఎన్ సి రిజిస్ట్రేషన్ ను 100% పూర్తి చేయవలసిందిగా ఆదేశించారు. అదేవిధంగా అందరూ కూడా సకాలంలో డ్యూటీకి హాజరుకావాలని సూచించారు. అలాగే హాస్పిటల్ ప్రాంగణంలో పరిశుభ్రతను పాటించాలని కోరారు.

# పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మూగజీవాలకు గాలి కుంట వ్యాధి టీకాలు



**ఏన్కూర్ తెలంగాణ పత్రిక అక్టోబర్ 24:**

గాలి కుంట వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం లో 15 అక్టోబర్ నుండి 14 నవంబర్ వరకు జరుగుతున్న ఈ కార్యక్రమంలో ఇప్పటివరకు మొత్తం కలిగి ఉన్న 6500 పశువులు గాను 3150 పశువులకు టీకాలు వేయడం జరిగింది. ఇందులో భాగంగా శుక్రవారం నాడు భగవాన్ నాయక్ తండా, అక్కినాపురం తండా, ఇమామ్ నగర్ గ్రామాలలో 195 పశువులకు టీకాలు వెయ్యడం జరిగినది ఏన్కూర్ మండలం లోని రైతులు అందరూ మా సిబ్బందికి సహకరించి తమ పశువులకు టీకాలు వేయించు కోవాల్సింది గా కోరుతున్నామని డాక్టర్ సుబ్బారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో పశు సంవర్ధక శాఖ సిబ్బంది, జయరాజు, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# బంజారాల ఆరాధ్య దైవం తుల్జా భవాని

**-కడ్తాల్ మాజీ జడ్పీటీసీ దశరథ్ నాయక్...**



**తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి) అక్టోబర్ 24**

బంజారాల ఆరాధ్య దైవం తుల్జా భవాని మాత అని కడ్తాల్ మాజీ జెడ్పిటిసి, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జర్పుల దశరథ్ నాయక్ అన్నారు. శుక్రవారం కడ్తాల్ మండలంలోని గానుగుమర్ల గ్రామపంచాయతీ పరిధిలోని కానుగుబాయి తండాలో నూతనంగా నిర్మించిన తుల్జా భవాని ఆలయంలో తుల్జామాత విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆలయంలో వేద పారాయణం, మండప పూజ, ప్రధాన హోమాలు నిర్వహించారు. మంగళ నీరాజనాలతో గ్రామస్తులు, మహిళలు పెద్ద ఎత్తున విగ్రహ ప్రతిష్ఠను భక్తిశ్రద్ధలతో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో . బోజ్య మహారాజ్ మాజీ సర్పంచులు భిక్య నాయక్,హరిచంద్ నాయక్ ,రాములు నాయక్ ,డైరెక్టర్ సేవ్య నాయక్ ,నాయకులు పాండు నాయక్ శంకర్ నాయక్ లక్ష్మణ్ నాయక్ రాజు నాయక్ శీను నాయక్ టిక్ లాల్ నాయక్ నరేష్ నాయక్ జాన్యా నాయక్ రూప్ సింగ్ నాయక్ శీను నాయక్ అంజి రాజు రవి రెడ్యా బిచ్యా హరియా జగన్ చందర్ నాయకులు తదితరులు ఉన్నారు.

## కర్నూల్ బస్సు ప్రమాదంపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మాజీ ఎంపీ నామ



(తెలంగాణ పత్రిక అక్టోబర్ 24 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళుతున్న ట్రావెల్స్ బస్సుకు కర్నూలు జిల్లాలో చోటుచేసుకున్న ఘోర బస్సు ప్రమాదం పట్ల బిఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్షనేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రాణాలు కోల్పోయిన ప్రయాణికుల కుటుంబాలకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ దుర్ఘటనలో గాయపడిన వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వాన్ని కోరటం తో పాటు, వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ప్రమాద ఘటనలోని బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలవాలని నామ కోరారు.

## ఓపెన్ హౌస్ గూర్చి విద్యార్థిని విద్యార్థులకు తెలియజేసిన

-ఎస్ఐ కృష్ణ సాగర్ రెడ్డి



గొల్లపల్లి అక్టోబర్ 24తెలంగాణ పత్రిక

గొల్లపల్లి పోలీస్ స్టేషన్లో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం పురస్కరించు కొని ఎస్ఐ ,కృష్ణ సాగర్ రెడ్డి ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు ఇట్టి కార్యక్రమంలో జిల్లా పరిషత్ విద్యార్థులు బాల బాలికలు హైస్కూల్ విద్యార్థులు హాజరై , పోలీస్ స్టేషన్లో,రిసెప్షన్ సెంటర్, లాకప్, బెల్ ఆర్మ్ వెపన్ సీట్ డయల్ 100 పనితీరు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ, కృష్ణ సాగర్ రెడ్డి,మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ, మంచి భవిష్యత్తు నిర్మించుకోవాలని, అందరు ఉన్నత విద్యను అభ్యసించాలని సూచించినారు. ఓపెన్ హౌస్ కార్యక్రమానికి జిల్లా పరిషత్ విద్యార్థులు హై స్కూల్ కు చెందిన 30 మంది విద్యార్థులు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్లు, డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి కొమెర సుగుణ

(తెలంగాణ పత్రిక అక్టోబర్ 24 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



రాష్ట్ర మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు క్యాంపు కార్యాలయంలో డాక్టర్ తుమ్మల యుగంధర్ ఆధ్వర్యంలో, 11వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొమెరా సుగుణ నేతృత్వంలో డివిజన్ అభివృద్ధి సమస్యలపై సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ డివిజన్‌లో రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థలు బాగాలేకపోవడం వల్ల ప్రతి వర్షాకాలంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఎప్పుడో ఖానాపురం పంచాయతీ కాలంలో వేసిన రోడ్లే ఇప్పటికీ ఉన్నాయని, అవి పూర్తిగా దెబ్బతిన్నాయని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో వెంటనే తగిన చర్యలు తీసుకుని రోడ్లు, డ్రైనేజీ పనులను తొంభై శాతం వరకు తక్షణమే ప్రారంభించి పూర్తిచేయాలని మంత్రివర్యులను కోరారు. ఈ సమావేశంలో డివిజన్ అధ్యక్షురాలు కొమెరా సుగుణతో పాటు డివిజన్ నాయకులు ఫరీద్ ఖద్రి, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## కేయూ పరిధిలో హాస్టల్ వసతికి దరఖాస్తులు ఆహ్వానం

తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 24




కేయూపీజీ కోర్సుల్లో 2025-26 విద్యా సంవత్సరానికి ప్రవేశాలు పొందిన ఫస్టియర్ విద్యార్థులు హాస్టల్ వసతి, మెస్ సదుపాయం కోసం వెంటనే దరఖాస్తు చేసుకోవాలని హాస్టళ్ల డైరెక్టర్ ప్రొఫెసర్ ఎల్.పీ.రాజ్కుమార్ సూచించారు. విద్యార్థులు వెబ్సైట్లో ఫీజు చెల్లించి అప్లికేషన్ డౌన్లోడ్ చేసి రశీదు జత చేయాలన్నారు. అదనంగా ఆధార్, కుల ధ్రువపత్రం, ఫొటోలు సమర్పించాలన్నారు.

## మెగా జాబ్ మేళాను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలి

-కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నూకల సందీప్ రెడ్డి

నేరేడుచర్ల : అక్టోబర్ 24 తెలంగాణ పత్రిక



తెలంగాణ రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి సారథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 25, 26 తేదీన హుజూర్ నగర్ పట్టణం పెర్ల్ ఇన్ఫినిటీ ఇంటర్నేషనల్ స్కూల్ లో ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా ఉన్న నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్న ఉద్దేశంతో నిర్వహిస్తున్న భారీ ఉద్యోగమేళాకు నిరుద్యోగులు అధిక సంఖ్యలో హాజరై సద్వినియోగం చేసుకోవాలని నేరేడుచర్ల కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నూకల సందీప్ రెడ్డి కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగ మేళా తెలంగాణ డిజిటల్ ఎంప్లాయ్ మెంట్ ఎక్స్ఛేంజ్ సహకారంతో సింగరేణి కోల్ కాలరీస్ లిమిటెడ్ , తెలంగాణ ఇండస్ట్రీస్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో సుమారు 250 వివిధ రంగాల ప్రయివేటు రంగ కంపెనీలు10వ తరగతి పైగా చదివిన అభ్యర్థులకు వివిధ రంగాల్లో ప్రైవేట్ సెక్టార్ కంపెనీలు ఉద్యోగ అవకాశాలు అందించనున్నాయి అని,ఈ మేళాలో రాష్ట్రంలోని ప్రముఖ ఐటీ కంపెనీలు, ఫార్మా సంస్థలు, ఇంజనీరింగ్ అండ్ కన్స్ట్రక్షన్,మాన్యుఫాక్చరింగ్ కంపెనీలు,ఇన్స్యూరెన్స్, బ్యాంకింగ్, ఫైనాన్స్ రంగ సంస్థలు పాల్గొని ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాయని అభ్యర్థులు శనివారం ఉదయం హుజూర్నగర్ కు చేరుకుని ఇంటర్వ్యూలలో పాల్గొనాలని అభ్యర్థులు ముందుగానే రిజిస్ట్రేషన్ చేసుకుని, ఐదు రెజ్యూమ్‌లు తీసుకెళ్లాలని సూచించారు.ఒక్కో అభ్యర్థికి ఐదు వరకు కంపెనీలలో ఇంటర్వ్యూలు అటెండ్ అయ్యే అవకాశం ఇవ్వబడుతుందని ఇప్పటి వరకు రిజిస్ట్రేషన్ చేసుకొని నిరుద్యోగులు ఆన్లైన్, స్కానర్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకొని ఐదు సెట్ల రెజ్యూమ్, విద్యార్హత జీరాక్స్ పత్రాలతో జాబ్ మేళాలో డైరెక్ట్ గా పాల్గొనవచ్చు అని తెలిపారు. ఉద్యోగ మేళాకు హాజరయ్యే వారు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొకుండా ఉచిత బస్, ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనం,సాయంత్రం స్నాక్స్ లు అందిస్తున్నట్లు ఈ అవకాశాన్ని ప్రతి నిరుద్యోగి సద్వినియోగం చేసుకొని ఉద్యోగం పొంది జీవితంలో స్థిరపడాలని ఆయన ఆకాంక్షించారు.

## ధాన్యం కొనుగోళ్లు ఎప్పటికప్పుడు చేయాలి

-వర్షాల నేపథ్యంలో జాగ్రత్తలు తీసుకోవాలి

-రైతులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలి

-ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్

-మల్లాపూర్ లో కొనుగోలు కేంద్రం తనిఖీ

తంగళ్లపల్లి, అక్టోబర్, 24, తెలంగాణ పత్రిక.





ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో 17 తేమ శాతం ఉన్న ధాన్యాన్ని ఎప్పటికప్పుడు కొనుగోలు చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్ ఆదేశించారు. తంగళ్లపల్లి మండలంలోని మల్లాపూర్ లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఇంచార్జి కలెక్టర్ శుక్రవారం తనిఖీ చేశారు.కేంద్రంలో ధాన్యం కుప్పలు పరిశీలించారు. ఇప్పటి దాకా ఎన్ని క్వింటాళ్ల ధాన్యం వచ్చింది? ఎంత కొనుగోలు చేశారో ఆరా తీశారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్ మాట్లాడుతూ. ప్రభుత్వం ఏ గ్రేడ్ ధాన్యానికి క్వింటాలుకు రూ. 2389, సాధారణ రకానికి రూ. 2369 గా నిర్ణయించిందని తెలిపారు. వర్షాల నేపథ్యంలో జాగ్రత్తలు తీసుకోవాలని, టార్పాలిన్లు సిద్ధంగా ఉంచాలని సూచించారు. గన్ని సంచులు, ఇతర సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. రైతులకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ శేషాద్రి, డీసీఎస్ఓ చంద్ర ప్రకాశ్, తహసీల్దార్ జయంత్, ఏపీఎంలు సిబ్బంది ఉన్నారు.

## విద్యార్థుల కోసం సైబరాబాద్ పోలీసులు బహిరంగ సభ ఏర్పాటు







రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, అక్టోబర్ 24, (తెలంగాణ పత్రిక )

పోలీసు సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా, సైబరాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో విద్యార్థులకు పోలీసింగ్ మరియు ప్రజల భద్రతపై అవగాహన కల్పించేందుకు ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సైబరాబాద్‌లోని ఉమెన్ మరియు చైల్డ్ సేఫ్టీ వింగ్ డీసీపీ సృజన కర్ణం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించా రు. విద్యార్థులను ఉద్దేశించి డిసిపి సృజన కర్ణం మాట్లాడుతూ విద్యార్థులపైనే కాకుండా సామాజిక సమస్యలపై దృష్టి సారించాలని, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్రపై దృష్టి సారించాలని కోరారు. పోలీస్ స్టేషన్ ఎలా పనిచేస్తుందో, ప్రజల భద్రత కోసం పోలీసులు ఎలా పని చేస్తారో ప్రతి విద్యార్థి తెలుసుకోవాలని డీసీపీ అన్నారు. సైబరాబాద్ పరిధిలోని ఐదు మండలాలకు చెందిన సన్‌షైన్ గ్లోబల్ స్కూల్, ఇండియన్ పీపుల్ స్కూల్, శ్రీ గౌతం హైస్కూల్, ఇతర పాఠశాలల నుంచి 550 మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. బాంబు నిర్వీర్య బృందం బాంబు సూట్, బాంబు బ్లాంకెట్, వెహికల్ సెర్చ్ మిర్రర్ మరియు వివిధ మెటల్ డిటెక్టర్లతో సహా బాంబు గుర్తింపు మరియు పారవేసే పరికరాలను ప్రదర్శించింది. స్నిఫర్ డాగ్‌లు తమ పేలుడు గుర్తింపు నైపుణ్యాలను ప్రదర్శించగా, బృందాలు నాన్ లీనియర్ జంక్షన్ డిటెక్టర్ మరియు ఫోన్ వంటి అధునాతన సాధనాల వినియోగాన్ని వివరించాయి. ఈ ఈవెంట్‌లో బ్యాండ్ డ్రిల్, మౌంటెడ్ పోలీసులచే గుర్రపు స్వారీ ప్రదర్శన మరియు స్పెషల్ పార్టీచే సైలెంట్ డ్రిల్ ఉన్నాయి, విద్యార్థులకు పోలీసు జీవితంపై ఒక ప్రత్యేక సంగ్రహావలోకనం అందించారు. ఈ కార్యక్రమంలో సిటీ ఆర్మ్డ్ రిజర్వ్ హెడ్‌క్వార్టర్స్ అదనపు డీసీపీ షమీర్, సిటీ ఆర్మ్డ్ రిజర్వ్ హెడ్‌క్వార్టర్స్ ఏసీపీ అరుణ్ కుమార్, ఉమెన్ మరియు చైల్డ్ సేఫ్టీ వింగ్ ఇన్‌స్పెక్టర్ యాదయ్య, ఏ హెచ్ టీ యు ఇన్స్పెక్టర్ జేమ్స్ బాబు, ఎమ్ టీ ఓ ఐ ఆర్ ఐ ప్రశాంత్ బాబు, ఎమ్ టీ ఓ ఐఐ ఆర్ ఐ వీరలింగం, స్టోర్స్ ఆర్ ఐ నాగరాజు రెడ్డి, ఎస్టేట్ ఆఫీస్ ఆర్ ఐ హిమాకర్, ఎస్టేట్ ఆఫీస్ ఆర్ ఐ హిమాకర్, స్పెషల్ అడ్మిన్జంగయ్య, ఇతర అధికారులు..

## విద్యుత్ ఫిర్యాదుల వేదికలో ముధోల్ సమస్యలపై వినతి

ముధోల్:24అక్టోబర్(తెలంగాణ పత్రిక)



నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ లో నెలకొన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని శుక్రవారం ముధోల్ గ్రామస్తులు విద్యుత్ వినియోగదారుల పరిష్కార సమస్య వేదిక తెలంగాణ ఉత్తర విద్యుత్ చైర్ పర్సన్ ఎరుకల నారాయణకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముధోల్ లోని కోలి గల్లి,ధనగర్ గల్లి కూడల్లో కొన్ని యేళ్ళుగాపేరుకుపోయిన వైర్ లైన్ లో ఉండడంవల్ల విద్యుత్ కు అంతరాయం ఏర్పడుతుందన్నారు. ముఖ్యంగా పండుగ సమయంలో విద్యుత్ సరఫరా నిలిచిపోవడం తో ఇబ్బందులకు గురవుతున్నామని పేర్కొన్నారు. 17 వార్డులు కలిగి ముధోల్ గ్రామం ఉందని గ్రామంలో సమస్య ఏరియాలో కరెంట్ తీసి మిగతా ఏరియాలో విద్యుత్ ను యధావిధిగా కొనసాగించే విధంగా చూడాలన్నారు. గత కొన్నేళ్లుగా పేరుకుపోయిన ఇనుప స్తంభాలను తొలగించాలని కోరారు. అదేవిధంగా గ్రామంలోని ఎస్సీ కాలనీలో విద్యుత్ లైన్ లో ఇండ్ల పైనుండి ఉన్నాయని ఎంతో ప్రమాద భరితంగా దర్శనమిస్తున్నాయని ఆయన దృష్టికి తీసుకొచ్చారు. కాలనీలో ఇప్పటివరకు సర్వీస్ వైర్లు స్తంభానికి చాలా దూరం ఉండడంతో వాటిని కూడా ఏర్పాటుచేసి కాలనీవాసులకు న్యాయం చేయాలన్నారు. ఈ వినతి పత్రం అందజేసిన వారిలో మాజీ ఉప సర్పంచ్ మోహన్ యాదవ్, బీజేపీ నాయకులు తాటివార్ రమేష్, రూమోల్ల జీవన్ లు ఉన్నారు.

## కేయూలో స్పోర్ట్స్ టోర్నమెంట్

తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 24




కేయూ స్పోర్ట్స్ బోర్డు ఆధ్వర్యంలో ఈనెల 24 నుంచి 26 వరకు ఇంటర్- కాలేజియేట్ టోర్నమెంట్(పురుషుల రెండో దశ) నిర్వహించనున్నట్లు కేయూ స్పోర్ట్స్ బోర్డు సెక్రటరీ వై.వెంకయ్య తెలిపారు. విశ్వవిద్యాలయం ప్రాంగణంలో ఈ టోర్నమెంట్ను వీసీ కె. ప్రతాప్ రెడ్డి ప్రారంభిస్తారని పేర్కొన్నారు. హ్యాండ్ బాల్, సాఫ్ట్బాల్, బ్యాడ్మింటన్, ఖోఖో, క్రాస్ కంట్రీలో పోటీలు జరుగుతాయని, ఉమ్మడి వరంగల్, ఖమ్మం, అదిలాబాద్ నుంచి రానున్నట్లు తెలిపారు.

# పసుపు సాగు, మార్కెటింగ్ విస్తరణకు ప్రభుత్వం పూర్తి సహకారం మంత్రి తుమ్మల

**-ఆయిల్ పామ్‌లో అంతర పంటగా పసుపు సాగు అవకాశాల పరిశీలనకు సూచనలు కుర్కుమిన్ అధిక రకాల సాగుకు ప్రోత్సాహం**

హైదరాబాద్, అక్టోబర్ 24 (ప్రత్యేక ప్రతినిధి):

ఈ రోజు సెక్రటేరియట్‌లో పసుపు బోర్డు సెక్రటరీ శ్రీమతి ఎన్. భవానీ శ్రీ గౌరవ వ్యవసాయ మరియు మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సెక్రటరీ కొత్తగా ఏర్పాటు చేసిన పసుపు బోర్డు గత ఆరు నెలలుగా చేపట్టిన వివిధ కార్యక్రమాలపై మంత్రి కి సమగ్ర నివేదిక సమర్పించారు. గౌరవ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆయిల్ పామ్ తోటల్లో అంతర పంటగా పసుపు సాగు చేసే అవకాశాలను పరిశీలించాలని సూచించారు. ప్రస్తుతం సాగులో ఉన్న రకాల బదులుగా కుర్కుమిన్ (Curcumin) అధికంగా కలిగిన రకాలను ప్రోత్సహించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే, పసుపు ఉత్పత్తుల మార్కెటింగ్ విస్తరణ, ప్రాసెసింగ్ సదుపాయాలు, అంతర్జాతీయ



లింకేజీలపై బోర్డు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. సెక్రటరీ శ్రీమతి భవానీ శ్రీ మాట్లాడుతూ రైతులకు కోత అనంతరం ఉపయోగపడే పసుపు ఉడకబెట్టే యంత్రాలు, పాలిషర్లు, గ్రైండర్లు వంటి పరికరాలను సరఫరా చేస్తున్నామని తెలిపారు. రైతు ఉత్పత్తి సంఘాలను గుర్తించి వారికి ?23 లక్షల వరకు రాయితీ ఇవ్వబడుతోందని, రైతులు పసుపు కోత అనంతరం అవసరమయ్యే పనిముట్లు, యంత్రాలను పొందుతున్నారని వివరించారు. పసుపు సాగులో IPM పద్ధతులు, ఆర్గానిక్ సర్టిఫికేషన్ వంటి అంశాలలో బోర్డు రైతులకు సాంకేతిక సహకారం అందజేస్తోందని తెలిపారు. ప్రస్తుతం పసుపు పొడి రూపంలో ITC, పతాంజలి వంటి ప్రముఖ కంపెనీలకు సరఫరా జరుగుతోందని తెలిపారు. అదే విధంగా, తూర్పు మరియు మధ్యమ దేశాలకు పసుపును ఎగుమతి చేసే ఒక ప్రముఖ సంస్థ నిజామాబాద్‌లో 10 ఎకరాల విస్తీర్ణంలో ప్రాసెసింగ్ యూనిట్ స్థాపించేందుకు ముందుకు వచ్చిందని తెలిపారు. ఈ సందర్భంగా గౌరవ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పసుపు ఉత్పత్తులకు ఫార్మా మరియు ఆయుర్వేద రంగాల్లో ఉన్న భారీ అవసరాలను దృష్టిలో ఉంచుకుని, బోర్డు ద్వారా మార్కెటింగ్ లింకేజీలు బలోపేతం చేయాలని సూచించారు. రైతుల ఆదాయం పెంచే దిశగా పసుపు సాగు విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు మంత్రిగారు స్పష్టం చేశారు.

# గణపవరం లో ధాన్యం కొనుగోలు ఐకెపి సెంటర్ ప్రారంభం

**-రైతుల సంక్షేమానికి నూతన వికాసం ఐకెపి కేంద్రం**
**-కోదాడ మండల ఉపాధ్యక్షులు ఇర్ల సీతారామిరెడ్డి**

కోదాడ : అక్టోబర్ 24(తెలంగాణ పత్రిక)

జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ సేర్ప్ ఆధ్వర్యంలో శుక్రవారం కోదాడ మండలం గణపవరం గ్రామంలో మహిళా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి సన్న, దొడ్డు వడ్ల ధాన్యం కొనుగోలు కేంద్రం ఐకెపి సెంటర్ ను కోదాడ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఇర్ల సీతారామిరెడ్డి పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా సిసి కమ్యూనిటీ కోఆర్డినేటర్ పరిమళ మాట్లాడుతూ. కొనుగోలు కేంద్రంలో 21 రకాల ధాన్యాన్ని కొనడం జరుగుతుందని. ధాన్యం రేటు క్వింటా ఏ గ్రేడ్ 2389, కామన్ గ్రేట్ 2369 రూ, కొనుగోలు చేయబడునని అన్నారు. ధాన్యం క్వింటాకు 500 రూ, బోనస్ ను ప్రభుత్వంఇస్తుందని తెలిపారు. ప్రతి ఒక్క రైతు పట్టాదారి యొక్క వాడకంలో ఉన్న బ్యాంకు





పాస్బుక్ జిరాక్స్, ఆధార్ జిరాక్స్ తీసుకొని రావాలని సూచించారు. రైతులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో రిజిస్ట్రేషన్ సీరియల్ ప్రకారం 17 శాతం ఫ్యాక్ లోపు ఉన్న తాలు మరియు మట్టి మట్టి పెల్లలు లేని దాన్నే మాత్రమే కొనుగోలు చేయబడునని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ ఇర్ల లక్ష్మారెడ్డి, దేవాలయ మాజీ చైర్మన్ ఇర్ల నారప్ప రెడ్డి, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు జాబిశెట్టి నాగ ప్రసాద్, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు బండి చిన్నకోటయ్య, బల్గూరి మైసయ్య , వెంకటేశ్వర్లు, ఇరుగురి రామారావు, రవి యాదవ్, మాస్టర్ మైండ్ స్కూల్ కరస్పాండెంట్ రోశయ్య, రవి, గురువయ్య, ఐకెపి మహిళా సంఘ సభ్యులు విఓ అధ్యక్షురాలు బి. అనిత, కార్యదర్శి. బి. విజయ, కోశాధికారి. జె. రమాదేవి, విఓఏ. రామ సుశీల, ట్యాబ్ ఆపరేటర్ పి. రమాదేవి, కమిటీ సభ్యురాలు వి. లక్ష్మి మరియు గ్రామ నాయకులు పెద్దలు తదితరులు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# ఓల్డ్ క్లబ్ రోడ్‌లో రాకపోకలకు అడ్డుగా మారిన షాపుల రేకులు ప్రజలు అసహనం వ్యక్తం

తెలంగాణ పత్రిక ఖమ్మం జిల్లా ప్రతినిధి అక్టోబర్ 24:

ఖమ్మం నగర మున్సిపాలిటీ పరిధిలోని ఓల్డ్ క్లబ్ రోడ్ ప్రాంతంలో ఇటీవల మున్సిపల్ అధికారులు రోడ్డు మీద ఏర్పాటైన చిన్న చిన్న దుకాణాలను తొలగించడం ద్వారా ప్రజలకు రాకపోకలలో సౌకర్యం కల్పించారు. ఈ చర్యకు ప్రజలు మంచి స్పందన వ్యక్తం చేశారు. అయితే అదే రోడ్డులో ఉన్న పోలీస్ క్లబ్ కాంప్లెక్స్ వద్ద పరిస్థితి మళ్లీ ఇబ్బందికరంగా మారుతోంది. ఆ కాంప్లెక్స్‌లోని షాప్ యజమానులు తమ దుకాణాల ముందుకు రేకులు, కవర్లు వేసి వ్యాపారాన్ని విస్తరించడం వల్ల రహదారి ఇరుకవుతోంది. వాహనాల రద్దీ సమయంలో ట్రాఫిక్ నిలిచిపోవడం, పాదచారులు ఇబ్బందులు పడటం తరచుగా కనిపిస్తోంది. మున్సిపాలిటీ అధికారులు ముందే దుకాణాలు తొలగించి మంచి పని చేశారు. ఇప్పుడు పోలీస్ క్లబ్ కాంప్లెక్స్ వద్ద కూడా అదే విధంగా చర్యలు



తీసుకుంటేనే ట్రాఫిక్ సమస్య తగ్గుతుంది, అని స్థానికులు వ్యాఖ్యానించారు. ఈ ప్రాంతం నగరానికి అన్ని వస్తువులు దొరికే కీలకమైన రహదారి కావడంతో చిన్నపాటి అడ్డంకులు కూడా పెద్ద ట్రాఫిక్ సమస్యలకు దారి తీస్తున్నాయని ప్రజలు చెబుతున్నారు. వాహనదారులు, పాదచారులు ప్రమాదానికి గురయ్యే పరిస్థితి తలెత్తే ముందే అధికారులు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. మున్సిపాలిటీ అధికారులు వెంటనే స్పందించి పోలీస్ క్లబ్ కాంప్లెక్స్ ముందు ఉన్న రేకులు, కవర్లను తొలగించాలి. లేదంటే ఓల్డ్ క్లబ్ రోడ్ ట్రాఫిక్ సమస్య మరింత తీవ్రమవుతుంది.

# పారిశ్రామికవేత్తల - మున్సిపాలిటీ సమన్వయ సమావేశం

**-పరిశ్రమల సహకారంతో అభివృద్ధి పనులు పూర్తి చేయాలి: మున్సిపల్ కమిషనర్ బి. కిషన్**

పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 24 తెలంగాణ పత్రిక

బొల్లారం మున్సిపల్ కమిషనర్ బి. కిషన్ అధ్యక్షతన సాయిబాబా మందిరం ఫంక్షన్ హాల్‌లో పారిశ్రామికవేత్తలు-మున్సిపాలిటీ సమన్వయ సమావేశం జరిగింది. సమావేశంలో ట్రేడ్ లైసెన్సులు, ఆస్తి పన్నులు, సిఎస్ఆర్ నిధుల వినియోగం, పారిశుద్ధ్య నిర్వహణ, వీధిదీపాల సంరక్షణ, అలాగే TUFIDC నిధుల ద్వారా అభివృద్ధి పనుల ప్రగతిపై సమీక్ష జరిగింది. కమిషనర్ మాట్లాడుతూ పరిశ్రమల యజమానులందరూ వెంటనే ట్రేడ్ లైసెన్సులు పొందాలని, ఆస్తి పన్నులు బకాయిలు లేకుండా చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి తోడ్పడాలని



సూచించారు. TUFIDC నిధుల ద్వారా ఇప్పటివరకు పారిశ్రామిక వాడలో 70 శాతం పనులు పూర్తయ్యాయని, ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సహకారంతో అదనంగా 15 కోట్లు ప్రతిపాదించామని తెలిపారు. మిగిలిన పనులు త్వరలో పూర్తి చేయనున్నట్లు వెల్లడించారు. ఇండస్ట్రియల్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆనందరావు మాట్లాడుతూ పరిశ్రమల యజమానులు మున్సిపాలిటీతో కలిసి అభివృద్ధికి సహకరించాలి. ట్రేడ్ లైసెన్సులు తీసుకోవడం, పన్నులు చెల్లించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పిలుపునిచ్చారు. వైస్ ప్రెసిడెంట్ రాయుడు మాట్లాడుతూ బొల్లారం ప్రాంతంలోని అన్ని పరిశ్రమల యజమానులు అసోసియేషన్‌లో సభ్యత్వం తీసుకుని మున్సిపాలిటీ అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ పరిశ్రమల యజమానులు, మేనేజర్ మల్లికార్జున స్వామి, RO నరసింహులు, వార్డ్ ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది, మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

# సదర్ సంబరాల్లో పాల్గొన్న అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి..

పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 24 తెలంగాణ పత్రిక:

అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని పెద్ద చెరువు సాయిబాబా గుడి సమీపంలో రాగం సోదరులు, జిల్లా పరిషత్ హై స్కూల్ సమీపంలో మెండే కుటుంబం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సదర్ సంబరాల్లో మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా యాదవులు దున్నపోతులను అందంగా అలంకరించి వివిధ విన్యాసాలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పాండురంగారెడ్డి మాట్లాడుతూ యాదవులు స్వతహాగా సేవాభావం కలిగి ఉంటారని.. సమాజంలో తమకంటూ ప్రత్యేకతను ఎల్లప్పుడూ చాటుకుంటారని అన్నారు. యాదవుల సంక్షేమానికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కృష్ణ, కొల్లూరు చంద్రకళ గోపాల్, కో ఆప్షన్ సభ్యులు తల్లారి రాములు,సీనియర్ నాయకులు కొల్లూరు యాదగిరి, దాసు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.



# కలమడుగు గ్రామానికి చెందిన బొంతల మధుకర్ కు పీహెచ్డీ పట్టా



జన్నారం మండల ప్రతినిధి అక్టోబర్ 24(తెలంగాణ పత్రిక)

మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని కలమడుగు గ్రామానికి చెందిన బొంతల మధుకర్ వ్యవసాయ అంశంలో పీహెచ్డీ పట్టా సాధించారు. పంటపై వివిధ నీటిపారుదల పద్ధతులు, డ్రోన్ తో మందుల పిచికారి, కలుపు నియంత్రణ, తదితర అంశాలపై ఆయన పరిశోధన చేశారు. దీంతో శుక్రవారం యూనివర్సిటీలో ప్రొఫెసర్ డాక్టర్ వి.రాములు చేతుల మీదుగా బొంతల మధుకర్ పిహెచ్డి పట్టాను అందుకున్నారు. దీంతో మధుకర్ ను అందరూ అభినందించారు.

# పత్తిని అమ్మేందుకు స్లాట్ బుక్ చేసుకోవాలి



జన్నారం మండల ప్రతినిధి అక్టోబర్ 24(తెలంగాణ పత్రిక)

సీసీఐలో పత్తిని అమ్మేందుకు రైతులు ముందుగానే స్లాట్ బుక్ చేసుకోవాలని జన్నారం మండల వ్యవసాయ అధికారి సంగీత,ఏఈఓ త్రి సంధ్య సూచించారు. శుక్రవారం జన్నారం మండలంలోని చింతలపల్లి గ్రామంలో రైతులకు కిసాన్ కపాస్ యాప్ పై అవగాహన కల్పించారు. సీసీఐలో పత్తి అమ్మేందుకు పద్ధతి మారిందని తెలిపారు. ఇందులో భాగంగా ముందుగానే రిజిస్టర్ మొబైల్ నెంబర్ తో కిసాన్ కపాస్ యాప్ లో స్లాట్ బుక్ చేసుకోవాలని వారు సూచించారు. అలాగే ఫోన్ నెంబరు తప్పుగా ఉన్నవారు ఏఈఓ లను సంప్రదించి సరి చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# గీతంలో ఘనంగా 'సినీ వారం-2025'

**-విద్యార్థులను ఉత్సాహపరచిన దర్శకులు దేవా కట్టా, ప్రవీణ్ కాండ్రేగుల**




పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 24 తెలంగాణ పత్రిక

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో 'సినీ వారం-2025: మీడియా - చలనచిత్రోత్సవాలు' ఈనెల 23-24 తేదీల్లో ఘనంగా నిర్వహించారు. గీతం స్టూడెంట్ లైఫ్, ఎఫ్ఏబీవో సహకారంతో జరిగిన ఈ వేడుకలు సృజనాత్మకత, సినిమాటిక్ వ్యక్తీకరణలకు వేదికగా నిలిచాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా షార్ట్ ఫిల్మ్, ఎడిటింగ్, ఫోటోగ్రఫీ ఎగ్జిబిషన్ పోటీలను నిర్వహించగా, దేశంలోని పలు విశ్వవిద్యాలయాల విద్యార్థులతో పాటు అమెరికాలోని డల్లాస్, దుబాయ్‌ల నుంచి కూడా ఎంట్రీలు రావడం విశేషం. తొలి రోజు ప్రముఖ ఫోటోగ్రాఫర్ మహేష్ పమిడిమర్తి ట్రావెల్ ఫోటోగ్రఫీపై ఉపన్యసించగా, దర్శకుడు దేవా కట్టా 'సంభాషణలు రాయడం' (డైలాగ్ రైటింగ్)పై వర్క్‌షాప్ నిర్వహించారు. చివరగా స్ఫూర్తిదాయకమైన షార్ట్ ఫిల్మ్ ప్రదర్శనతో రోజు కార్యక్రమాలు ముగిశాయి. చివరి రోజు దర్శకుడు ప్రవీణ్ కాండ్రేగుల నేతృత్వంలో ఫిల్మ్ మేకింగ్, స్క్రీన్ రైటింగ్ వర్క్‌షాప్‌లు జరిగాయి. అనంతరం ఎంపిక చేసిన షార్ట్ ఫిల్మ్‌లను ప్రదర్శించారు. ఉత్సవాలకు ప్రత్యేక ఆకర్షణగా దర్శకుడు సందీప్ రాజ్, గీతం పూర్వ విద్యార్థి మరియు నటుడు హర్ష చెముడు పాల్గొన్న ప్రశ్నోత్తర సమావేశం విద్యార్థుల ఉత్సాహాన్ని రెట్టింపు చేసింది. సినీ పరిశ్రమలో తమ ప్రయాణం, విద్యార్థి దశ జ్ఞాపకాలను వారు పంచుకున్నారు. ఈ రెండు రోజుల కార్యక్రమాల ద్వారా విద్యార్థులు చిత్ర నిర్మాణం, సంభాషణ రచన, స్క్రీన్ రైటింగ్ అంశాలపై విలువైన అవగాహన పొందారు. సినీ నిపుణులతో సంభాషణల ద్వారా తమ సృజనాత్మకతను ప్రోత్సహించుకున్నారని పాల్గొన్న విద్యార్థులు తెలిపారు. ఎంపిక చేసిన చిత్రాల ప్రదర్శనకు దర్శకుడు ప్రవీణ్ కాండ్రేగుల, మీడియా స్టడీస్ విభాగాధిపతి సంజీవ్ కుమార్, అధ్యాపకుడు సుబ్బు పేటేటి న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. మొత్తంగా 'సినీ వారం-2025' విజయవంతంగా ముగిసినందుకు జీ-స్టూడియో బృందం సంతోషం వ్యక్తం చేసింది.

## బస్సు ప్రమాదంలో వస్త కొండూరు వాసి మృతి.

గుండాల, తెలంగాణ పత్రిక ప్రతినిధి:( యాదాద్రి)



బస్సు ప్రమాదంలో గుండాల మండలంలోని వస్తకొండూర్ గ్రామ వాసి మృతి చెందడం తో విషాదం. చోటు చేసుకుంది ఈ తెల్లవారు జామున ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కర్నూలు దగ్గర జరిగిన బస్సు ప్రమాదంలో గ్రామానికి చెందిన మహేశ్వరం అనూష రెడ్డి మృతి చెందారు. అనూష బెంగళూరు లో సాఫ్ట్వేర్ ఉద్యోగం చేస్తుంది.దీపావళి పండుగ కి ఊరికి వచ్చి తిరిగి వెళ్లే క్రమం లో రాత్రి ఖైరతాబాద్ లో కావేరి ట్రావెల్స్ కి చెందిన బస్సు ఎక్కింది.

## నాగుల చవితి పర్వదిన శుభాకాంక్షలు నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి, కరాటే వేణు





(తెలంగాణ పత్రిక అక్టోబర్ 24 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

తెలుగింటి ఆడపడుచులు, అక్కాచెల్లెమ్మలందరికీ నాగుల చవితి పర్వదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి, కరాటే వేణు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాగుల చవితి పండుగ మన సాంప్రదాయ, ఆధ్యాత్మిక వారసత్వానికి ప్రతీకగా నిలుస్తుందని, మహిళలు భక్తిశ్రద్ధలతో నాగదేవతను పూజించి కుటుంబ సుఖశాంతులు, ఆరోగ్యం, ఆయురారోగ్యాలు కోరుకునే పవిత్ర దినమని తెలిపారు. భూమాత కుమారుడైన నాగదేవుడి పూజతో ప్రకృతి సమతుల్యం, వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని, పంటలు బాగుంటాయని విశ్వాసం ఉందని చెప్పారు. వివాహిత మహిళలు తమ భర్తల దీర్ఘాయుష్కోసం, అవివాహిత యువతులు మంచి వరుడు కోసం నాగదేవతను పూజించే ఈ పండుగ మన సాంప్రదాయ బలాన్ని ప్రతిబింబిస్తుందని అన్నారు. నాగదేవుడి కటాక్షంతో ప్రతి ఇంటా సుఖశాంతులు, ఆనందం నిండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం" అని నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి, కరాటే వేణు తెలిపారు.

## తెలంగాణ రాజ్యాధికారి పార్టీని బలోపేతానికి కృషి చేయాలి

- ఉమ్మడి జిల్లా ఇంచార్జీ కొమ్ము ప్రవీణ్ రాజ్



ముధోల్ 24 అక్టోబర్(తెలంగాణ పత్రిక)

తెలంగాణ రాజ్యాధికార పార్టీని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా బలపేతానికి కృషి చేయాలని పార్టీ రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి జిల్లా ఇంచార్జీ కొమ్ము ప్రవీణ్ రాజ్ అన్నారు. శుక్రవారం టిఎస్జీవోస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జిల్లా కార్యకర్తలు సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజల సమస్యలను పరిష్కరించడం కార్యకర్తలకు ప్రజలకు పార్టీపై నమ్మకం పెంచడం ద్వారానే పార్టీని బలోపేతం చేయవచ్చని అన్నారు. పార్టీని అన్ని విధాలుగా బలోపేతం చేయడం కార్యకర్తలు కృషి చేయాలని పేర్కొన్నారు. పార్టీ సిద్ధాంతాలు, విజయాలను ప్రజలకు చేరవేయాలని, రానున్న ఎన్నికల కోసం పార్టీ విస్తీర్ణం సిద్ధం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సగంమోహన్ దాస్,గైని సాయి మోహన్, గణేష్ తోర్తి, పల్లికొండ నరసింహులు, సుతారి శంకర్, జనతా నరసయ్య, మల్లేశ్వర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

ఏన్కూర్ తెలంగాణ పత్రిక అక్టోబర్ 24:



ఏన్కూర్ మండలంలోని గార్ల ఒడ్డు గ్రామ వాసి ధరావత్ అనిల్ కి గురువారం రాత్రి అక్కినపురం తండా సమీపంలో రోడ్డు ప్రమాదం జరిగింది. వైద్య చికిత్స నిమిత్తం హైదరాబాద్ గాంధీ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం రోజు మరణించడంతో అ గ్రామంలో విషాదఛాయలు అలుము కున్నాయి.

## హనుమకొండ అశోక హెూటల్ ఎదురుగా పాత మున్సిపాలిటీ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన టిబెటియన్ ఉలెన్ స్వెటర్ మార్కెట్ ని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు.

తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 24






ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, టిబెటియన్ ఉలెన్ స్వెటర్ మార్కెట్ వరంగల్ నగరంలో ప్రతి సంవత్సరం శీతాకాలంలో ప్రజలకు మంచి నాణ్యత గల ఉలెన్ దుస్తులను అందిస్తూ ఒక ప్రత్యేక ఆకర్షణగా మారిందని తెలిపారు. టిబెటియన్ వ్యాపారులు దశాబ్దాలుగా వరంగల్ ప్రజలతో స్నేహపూర్వక సంబంధాలు కొనసాగిస్తున్నారని, వారి ఉత్పత్తులు నాణ్యత, నమ్మకం కలగలిపినవిగా ఉన్నాయని అన్నారు. అలాగే స్థానిక ప్రజలు చిన్న వ్యాపారులను, హస్త కళాకారులను ప్రోత్సహించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మేయర్ గుండు సుధా రాణి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శులు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, EV శ్రీనివాస్ రావు,జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ సంపత్ యాదవ్ నాయకులు బిల్ల రమణ రెడ్డి తదితరులు ఉన్నారు.

## కొడిమ్యాల తాసిల్దార్ కార్యాలయంలో అడిషనల్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

- కేజీబీవీలో విద్యార్థులతో అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత భోజనం

కొడిమ్యాల, అక్టోబర్ 24 (తెలంగాణ పత్రిక):





జిల్లా అడిషనల్ కలెక్టర్ బి.ఎస్.లతా శుక్రవారం కొడిమ్యాల మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కార్యాలయంలోని రికార్డులు, పనితీరు, ప్రజా సేవల అమలును సమీక్షించారు. భూ భారతి దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలని, నిబంధనల ప్రకారం అవసరమైన చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. తనిఖీ అనంతరం అడిషనల్ కలెక్టర్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)ని సందర్శించారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, భోజనం నాణ్యత, సమయ పాలన, పరిశుభ్రత పై సూచనలు చేశారు. అనంతరం అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత. స్థానిక తహసిల్దార్ విద్యార్థులతో కలసి భోజనం చేస్తూ వారిని ఆత్మీయంగా పలకరించారు. విద్యార్థులకు సమయానికి, నాణ్యమైన భోజనం అందేలా పర్యవేక్షణను మరింత కట్టుదిట్టం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో, ఆర్ఐతో పాటు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రారంభమైన సీసీఐ పత్తి కొనుగోలు

- రైతులు"కపాస్ కిసాన్"యాప్‌లో స్లాట్ బుక్ చేసుకోవాలి..

హుజురాబాద్ అక్టోబర్ 24 (తెలంగాణ పత్రిక)





శుక్రవారం రోజున వ్యవసాయ మార్కెట్ కమిటీ, జమ్మికుంట పత్తి మార్కెట్ యార్డు యందు సీసీఐ (భారత పత్తి సంస్థ) చే పత్తి కొనుగోలు కేంద్రమును ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాటన్ కార్పొరేషన్ ఆఫీసర్, టి ఎస్ ఆగ్రోస్ (ఎం డి) కె. రాములు, జమ్మికుంట మార్కెట్ ఛైర్ పర్సన్ పుల్లూరి స్వప్న చేతుల మీదుగా ప్రారంభించడం జరిగినది. అనంతరం వారు మాట్లాడుతూ సీసీఐకి పత్తి అమ్ముకునే రైతులు"కపాస్ కిసాన్" యాప్ లో స్లాట్ బుక్ చేసుకొని కొనుగోలు కేంద్రాలకు పత్తి తీసుకొని రావాలని లేనియెడల పత్తి కొనుగోలు చేయబడదు అని ప్రతి ఒక్క రైతు కంపల్సరీ స్లాట్ బుక్ చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఆర్ డి డి ఎం వి. పద్మావతి, కరీంనగర్ జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం డి. షాబోద్దీన్, జమ్మికుంట తహసీల్దార్ నల్ల వెంకట్ రెడ్డి, ఎంపిడిఓ పద్మావతి, సెంటర్ ఇంచార్జి పేరం చంద్రశేఖర్, వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, పాలకవర్గం సభ్యులు మరియు కాటన్ మిల్లుల అధ్యక్షులు దొనకొండ మల్లారెడ్డి, అర్తి దారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎరబెల్లి రాజేశ్వర్ రావు, మార్కెట్ కార్యదర్శి ఆర్. మల్లేశం, ద్వితీయ శ్రేణి కార్యదర్శి ఎన్. రాజా, మరియు మార్కెట్ సిబ్బంది, రైతులు, గుమస్తాలు, తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్, కేటీఆర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలు వెంటనే ఉపసంహరించుకోవాలి

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కంచర్ల రవిగౌడ్ డిమాండ్

సిరిసిల్ల ప్రతినిధి, అక్టోబర్ 24, తెలంగాణ పత్రిక



మంత్రి జూపల్లి కృష్ణారావు కేసీఆర్, కేటీఆర్‌ల పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ శుక్రవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని చేనేత చౌక్ వద్ద బీఆర్ఎస్ కార్యకర్తలు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కంచర్ల రవిగౌడ్ మాట్లాడుతూ, "జూపల్లి క్రిష్ణ రావు కేసీఆర్, కేటీఆర్‌ల గురించి మాట్లాడే అర్హత లేదని అన్నారు. తెలంగాణ రాష్ట్రం సాధనలో కేసీఆర్ ప్రాణాలు పణంగా పెట్టి పోరాడారని కేటీఆర్ రాష్ట్రానికి,దేశానికీ ఐటీ రంగంలో గుర్తింపు తెచ్చిన మహానాయకులని పేర్కొన్నారు. ఇలాంటి నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటు," అని అన్నారు.జూపల్లి కృష్ణారావు వెంటనే తమ వ్యాఖ్యలను ఉపసంహరించుకొని కేసీఆర్, కేటీఆర్‌లకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. "క్షమాపణ చెప్పకపోతే రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ కార్యకర్తలు తీవ్ర ఆందోళనకు దిగుతారు" అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మట్టే శ్రీనివాస్, ముందం అనిల్ గౌడ్, ఆడిచర్ల సాయి, అరికె వినయ్ కుమార్, సంపత్, హర్షిత్ గౌడ్, ఎండి అజ్జు, నరేష్, రాము తదితరులు పాల్గొన్నారు.

# అయ్యా అధికారులారా జరా పట్టించికొండ్రి

- ముష్మి వంతెన నిర్మాణంలో వుంది, డైవర్షన్ ఏర్పాటు చేయండి
- వ్యవసాయ పనులకు వెళ్ళలేక పోతున్నామంటూ అధికారులను వేడుకుంటున్న ముష్మి తండా రైతులు, యువకులు

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- అక్టోబర్ 24. (తెలంగాణ పత్రిక ప్రతినిధి)





మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండల కేంద్రం పరిధిలోని, ముష్మి గ్రామ పంచాయతీ పరిధిలోని ముష్మి తండా నుండి, దుర్గరాం వెళ్లే దారిలో వంతెన నిర్మాణ క్రమంలో ఉంది. వర్ష కాలం ముందే నుండే తండా ప్రజలు వంతెన నిర్మాణం జరుగు ప్రదేశంలో, డైవర్షన్ రోడ్డు కావాలని కాంట్రాక్టర్, అధికారులకు విన్నపాలు చేస్తు వస్తున్నా క్రమంలో అధికారులు విస్మరించడంతో,తండా వాసులు ఆందోళన చేయడంతో, స్థానిక అధికారులు స్పందించి నామమాత్రపు డైవర్షన్ రోడ్డు పోశారు. అది భారీ వర్షాలకు కొట్టుకొని పోయింది. ఇప్పుడు చేతికి వచ్చిన పంటను ఇంటికి తరలించాలంటే చాలా కష్టంగా వున్నది. ఈ క్లిష్ట పరిస్థితులలో రైతుల పట్ల విశ్వాసంతో అధికారులు స్పందించి, డైవర్షన్ రోడ్డును తక్షణమే ఏర్పాటు చేయాలని, ముష్మి తండా ప్రజలు, రైతులు, యువకులు అందరూ వేడుకుంటున్నారు.

## రోడ్డు వెంట ప్రమాదకరంగా మారిన చెట్లను తొలగించిన బిజెపి నేత ఉడుత కుమార్..

వీణవంక ప్రతినిధి, అక్టోబర్ 24 ( తెలంగాణ పత్రిక).



వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామంలో జమ్మికుంటకు వెళ్లే ప్రధాన రహదారి బ్రిడ్జ్ మూలమలుపు వద్ద ప్రమాదకరంగా మారిన ముళ్ళ కంపలను, చెట్లను అదే గ్రామానికి చెందిన బిజెపి నేత ఉడుత కుమార్ స్వచ్ఛందంగా లేబర్ సహాయంతో తొలగించారు. అనంతరం వారు మాట్లాడుతూ పోతిరెడ్డిపల్లి గ్రామం నుండి నిత్యం జమ్మికుంటకు వెళ్లే వాహనాలకు మూలమలుపు వద్ద పెరిగిన చెట్ల పొదల వల్ల, ఎదురుగా వచ్చే వాహనాలు కనబడక అకస్మాత్తుగా ఢీకొని పలుమార్లు ప్రమాదాలు జరిగిన, గ్రామ అధికారులు పట్టించుకోవడంలేదని, వాహనదారుల ప్రయాణం సురక్షితంగా జరగాలని స్వచ్ఛందంగా రోడ్డు వెంట ఉన్న చెట్లను తొలగించడం జరిగిందన్నారు.

# గోరక్షకుని పై దాడి చేసిన నిందితున్నీ వెంటనే అరెస్టు చేయాలని

**- ఇచ్చోడ మండల బిజెపి అధ్యక్షుడు**
**- బిజెపి జిల్లా అధ్యక్షుడు పతంగి బ్రహ్మానంద్**

**బోథ్ నియోజకవర్గ ప్రతినిధి-తెలంగాణ పత్రిక-అక్టోబర్ 24 :-**

ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల కేంద్రంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో గో రక్ష సేవకుని పై ఎంఐఎం కార్యకర్త పై దాడి చేయడాన్ని నిరసిస్తూ నిందితున్ని తక్షణమే అరెస్టు చేయాలని ఇచ్చోడ మండల బిజెపి అధ్యక్షుడు రమేష్ ఆధ్వర్యంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు పతంగి బ్రహ్మానంద్ అధ్యక్షతన రాస్తా రోకో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు పతంగి బ్రహ్మానంద్ మాట్లాడుతూ అసలు రాష్ట్రంలో ఏం జరుగుతుంది అని ,గత మూడు రోజుల క్రితం గోరక్ష సేవకుడు ప్రశాంత పై ఎంఐఎం కార్యకర్తలు





ఆయుధాలతో దాడి చేయడం రాష్ట్ర ప్రభుత్వం యొక్క నిర్లక్ష్యపు పాలనకు నిదర్శనమని అక్రమ పశువుల రవాణాలో మారణ ఆయుధాలు ఎలా వస్తున్నాయి. అని గతంలో పశువుల అక్రమ రవాణా చేస్తుంటే మేము అడ్డుకుంటే మాపైనే కత్తులు తలవార్లతో దాడి చేశాడం జరిగిందని తీరా పోలీసులు మాపైనే కేసులు నమోదు చేశారని అన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం గోరక్షకుని పై దాడి చేసిన నిందితున్నీ వెంటనే అరెస్టు చేయాలని రాష్ట్రంలో గోరక్ష చట్టం వెంటనే అమలు చేయాలని, లేకపోతే అసెంబ్లీ ముట్టడిస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మాధవరావు ఆమ్టే, గుమ్మడి భీమిరెడ్డి,ఆడే మానాజీ, కదం బాబరావు పటెల్, కొల్లూరి చంద్రశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శులు మరియు బజారత్నూర్ ,గుడిహత్నూర్, సిరికొండ ఇచ్చోడ, నేరడిగొండ, మండలాల మండల కన్వీనర్లు, ప్రధాన కార్యదర్శులు, సోషల్ మీడియా కన్వీనర్లు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రైతులు పండించిన సోయాబిన్, పంటను ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలి

**- మన రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షులు సంగెపు బొర్రన్న**

**బోథ్ నియోజకవర్గ ప్రతినిధి తెలంగాణ పత్రిక అక్టోబర్ 24 :-**

ఇచ్చోడా మండల కేంద్రంలోని మార్కెట్ ముందర మేన్ రోడ్ పై రాస్తారోకో చేసి రైతులు పండించిన సోయాబిన్ వెంటనే కొనుగోలు చేయాలని రైతు సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన మార్కెట్ యార్డ్ కి రైతులు తీసుకొచ్చిన సోయాబిన్ పంటని అతి త్వరలో కొనుగోలు చేపట్టే విదంగా కేంద్ర, ప్రభుత్వ పరిధిలో ఉన్నటువంటి నాఫెడ్, మరియు మార్కుఫెడ్ అధికారులు చొరువా చూపలని రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షులు సంగెపు బొర్రన్న ఒక ప్రకటనలో తెలియజేయడం జరిగింది. గత ఆగస్టు,సెప్టెంబర్ నెలలో కురిసిన అతి భారీ వర్షాలకు అతి తీవ్రంగా వివిధ రకాలైన పత్తి, సోయాబిన్ మొక్కజొన్న,



పంటలు నష్టపోయిన పరిస్థితి ఉందని, ఆయన అన్నారు రాష్ట్ర ప్రభుత్వం నష్టపోయినా ప్రతి ఒక ఎకరాకి పదివేల రూపాయలు ఇస్తానని హామీచ్చారు కాని ఇప్పటి వరకు కూడా ఏ ఒక్క రైతుకు పంట నష్టపరిహారం ఇచ్చిన దాకలలు కనిపించడం లేదని అయన అన్నారు. ప్రస్తుతం రైతులు పండించిన పంటలకి రెట్టింపు పెట్టుబడి పెట్టిన, పంట దిగుబడి వచ్చే పరిస్థితి లేదని అయన అన్నారు. గత ఏడాది కంటే ఈ సంవత్సరం సోయాబిన్ పంటను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేయలేక రైతుల ఆర్థిక బారాన్ని తట్టుకోలేక 8మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని ఆయన అన్నారు. రైతులు పండించిన పంటంతయు అతి త్వరలో ప్రభుత్వమే కొనుగోలు చేయాలని అన్నారు. సోయాబిన్ పంటని మద్దతు ధర 5328 రూపాయలుంటే ఇదే పంటని ప్రయివేట్ మార్కెట్ వ్యాపారస్తులు ఒక క్వింటాల్‌కి 4100 రూపాయలకి కొనుగోలు చేసి రైతులను పీడించుక తింటున్నారని ఆయన ఆవేదనను వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం రైతులు పండించిన పంటలని అతి త్వరలో కొనుగోలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. ఇందులో పాల్గొన్న వివిధ రకాలైన పంటలను పండించిన రైతులు కే సంజీవ్,రవీందర్ సింగ్, రాజారెడ్డి, మారుతి,గంగాధర్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. సంగెపు బొర్రన్న రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షులు ఆదిలాబాద్.

# సమస్యల వలయంలో పేదల 'డబుల్' కల

**- మౌలిక వసతులు కరువు**
**- డ్రైనేజీ లేక దుర్భర జీవనం**

**భిక్నూర్, అక్టోబర్ 24,(తెలంగాణ పత్రిక )**

భిక్కనూరు మండల కేంద్రంలో 50 కుటుంబాలకు సొంత ఇంటి కలను సాకారం చేసేందుకు ఉద్దేశించిన ప్రతిష్టాత్మక డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పథకం నేడు అనేక సమస్యల వలయంలో చిక్కుకుపోయింది. కోట్లాది రూపాయల ప్రజాధనం వెచ్చించి నిర్మించిన ఇళ్లు మౌళిక వసతులు లేక పగిలిపోయిన డ్రైనేజీతో పలు రకాల ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది, రాత్రి వేళలో బహిర్భుమికి వెళ్లాలంటే వెళ్లలేని పరిస్థితి లబ్ధిదారులు నిత్యం ఎంతమంది పాలకులకు అధికారులకి విన్నవించిన తమ సమస్యలు తీరడం లేదు.

**మౌలిక సదుపాయాల కొరత:**

ఎన్నో ఏళ్లుగా ఎదురుచూసి ఇళ్లను పొందిన లబ్ధిదారులకు నివాస స్థలాల్లో కనీస మౌలిక వసతులు లేకపోవడం ప్రధాన సమస్యగా మారింది. కాలనీలో ముఖ్యంగా డ్రైనేజీ వ్యవస్థ లోపంతో మురుగునీరు వీధుల్లో ప్రవహిస్తూ దుర్గంధాన్ని సృష్టిస్తోంది. దీంతో కాలనీవాసులు అనారోగ్యాల పాలవుతున్నారు. పిచ్చిమొక్కలు పెరిగి దోమలు, విష కీటకాల బెడద ఎక్కువై రాత్రిళ్లు భయంతో



గడపాల్సిన పరిస్థితి ఏర్పడింది. పారిశుధ్య పనులు కూడా సక్రమంగా జరగడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ప్రభుత్వ తాజా నిర్ణయం:**

ఈ సమస్యలపై దృష్టి సారించిన ప్రస్తుత ప్రభుత్వం, లబ్ధిదారులకు ఉపశమనం కల్పించేందుకు కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పూర్తి చేసుకోవడానికి ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద అర్హులైన లబ్ధిదారులకు రూ. 5 లక్షల ఆర్థిక సాయం అందిస్తామని ప్రకటించింది. అదే సమయంలో, ఇళ్లను పొందిన తర్వాత కూడా నివాసం ఉండకుండా ఖాళీగా



ఉంచినట్లయితే వారి కేటాయింపులను రద్దు చేయాలని యోచిస్తున్నట్లు సమాచారం. ఈ చర్య ఇళ్లను నిజమైన నిరుపేదలకు అందించడానికి తోడ్పడుతుందని అధికారులు భావిస్తున్నారు. మొత్తం మీద, ప్రభుత్వాలు మారినా పేదల సొంతింటి కల మాత్రం సమస్యల వలయం నుంచి ఇంకా బయటపడలేదనేది ప్రస్తుత పరిస్థితి. లబ్ధిదారులకు త్వరితగతిన పూర్తిస్థాయి మౌలిక సదుపాయాలతో ఇళ్లను అప్పగించాలని సామాజిక కార్యకర్తలు డిమాండ్ చేస్తున్నారు.

# చిప్ డిజైన్, తయారీలో అపార అవకాశాలు

**- 2030 నాటికి 1.15 లక్షల కొత్త ఉద్యోగాలు : ఆర్. సంజీవ్ కుమార్**

**పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 24 తెలంగాణ పత్రిక**

జాతీయ 'మేక్ ఇన్ ఇండియా' నినాదంతో చిప్ డిజైన్, తయారీ రంగంపై ప్రభుత్వం గణనీయంగా దృష్టి సారించడంతో, దేశంలో సెమీకండక్టర్ నిపుణులకు డిమాండ్ విపరీతంగా పెరుగుతోందని మైక్రోచిప్ ఇండియా సీనియర్ టెక్నికల్ స్టాఫ్ ఆర్. సంజీవ్ కుమార్ తెలిపారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, స్కూల్ ఆఫ్ కోర్ ఇంజనీరింగ్‌లోని ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ (ఈఈసీఈ) విభాగం ఆధ్వర్యంలో గురువారం "వీఎల్ఎస్ఐ కెరీర్లు: మార్గాలు, నైపుణ్యాలు, సెమీకండక్టర్ యుగంలో అవకాశాలు" అనే అంశంపై నైపుణ్యోపన్యాసం (ఎక్స్‌పర్ట్ లెక్చర్)ను నిర్వహించింది. పరిశ్రమ నిపుణుడి హోదాలో పాల్గొన్న సంజీవ్ కుమార్ మాట్లాడుతూ, వీఎల్ఎస్ఐ రంగంలో విజయవంతమైన కెరీర్ కోసం బలమైన ప్రాథమిక సూత్రాలపై అవగాహన అవసరమని చెప్పారు. ఒక అంచనా ప్రకారం 2030 నాటికి ఈ రంగంలో 1.15 లక్షల కొత్త ఉద్యోగాలు సృష్టించబడే అవకాశం ఉందని తెలిపారు. వీఎల్ఎస్ఐ పరిశ్రమలో ఫ్రంట్-ఎండ్ డిజిటల్ డిజైన్, బ్యాక్-ఎండ్ (ఫిజికల్ డిజైన్), అనలాగ్ , మిక్స్‌డ్ సిగ్నల్ డిజైన్, ఆర్ఎఫ్ అండ్ వైర్‌లెస్, మెమరీ , డివైజెస్, ఈడీఏ , మెథడాలజీ, ఎమర్జింగ్ సిస్టమ్ అప్లికేషన్స్ వంటి విభాగాల్లో కెరీర్ మార్గాలు విస్తారంగా ఉన్నాయని వివరించారు. తమ నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి విద్యార్థులు స్వీయ అధ్యయనంతో పాటు ప్రాజెక్టులు



చేపట్టడం, NPTEL వంటి ఆన్‌లైన్ కోర్సులు, IEEE మరియు ఇతర పరిశోధనా జర్నల్స్ ద్వారా తాజా సాంకేతిక పరిజ్ఞానాన్ని అర్థం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈఈసీఈ విభాగాధిపతి ప్రొఫెసర్ టి. మాధవి పర్యవేక్షణలో ప్రొఫెసర్ సీహెచ్. సుమంత్ కుమార్, ఎం. నరేష్ కుమార్ ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేశారు.

## గోరక్షకుడు పై కాల్పులు చేసిన వారిని శిక్షించాలని డిమాండ్ చేసిన జిల్లా కౌన్సిల్ సభ్యులు బలరాం

**పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 24 తెలంగాణ పత్రిక**



మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ ప్రాంగణంలో గోమాతలను తరలిస్తున్న సమయంలో MiM కార్యకర్తల వద్ద కలిగిన ఉద్రిక్తతలలో భాగంగా గోరక్షకుడు ప్రశాంత్ సింగ్ (అలియాస్ సోను సింగ్) పై కాల్పులు జరిగాయి. ఆయనకు గాయాలు రావడంతో యశోద హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. సంగా రెడ్డి జిల్లా బిజెపి కౌన్సిల్ సభ్యులు బలరాం ఈ ఘటనను ఖండిస్తూ, గతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు గోమాత సేవకులు, గోరక్షకులకు ప్రభుత్వ మద్దతు ఉంటుందని చెప్పిన మాటలను గుర్తుచేశారు. అయితే, ప్రభుత్వం ఇప్పటికీ నిద్రమత్తంలో ఉందని, ఈ ఘటన దాన్ని సూచిస్తున్నదని అన్నారు. ఈ దోషులను వెంటనే ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా శిక్షించాలని, ఇలాంటి దారుణాలకు పాల్పడినవారిని మరియు వారి వెనకాల ఉన్న వారిని తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

## ప్రజాసేవలో ముందుకు సాగుతున్న కరాటే వేణు

**(తెలంగాణ పత్రిక అక్టోబర్ 24 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)**



రమణగుట్ట ప్రాంతానికి చెందిన కరాటే వేణు ఒక సాధారణ కుటుంబంలో జన్మించినప్పటికీ, తన కృషి ,పట్టుదలతో జీవితంలో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు. చిన్ననాటి నుంచే కరాటే పట్ల ఆసక్తి కలిగి, ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటూ కూడా ఆ కళను నేర్చుకున్నారు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్న మీదున్న అభిమానంతో రాజకీయ రంగంలో అడుగు పెట్టిన వేణు, ప్రజల సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారం కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తుంటారు. రమణగుట్ట ప్రాంతంలో ఎవరికైనా సహాయం అవసరమైనా, సమస్య ఉన్నా వెంటనే స్పందించి పరిష్కారం చూపే వ్యక్తిగా పేరుపొందారు. ఖమ్మం జిల్లాలో శీనన్న ప్రజాసేవా మార్గాన్ని ఆదర్శంగా తీసుకుని కరాటే వేణు కూడా సేవా పథంలో ముందుకు సాగుతున్నారు. భవిష్యత్తులో ఆయన మరింత ఉన్నతమైన స్థాయికి ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము.

## సాగర్ సిమెంట్స్ పరిశ్రమలో రక్తదాన శిబిరం






**మఠంపల్లి, అక్టోబర్ 24(తెలంగాణ పత్రిక)**

సూర్యాపేట జిల్లా మండల కేంద్రమైన మఠంపల్లి సమీపంలో గల సాగర్ సిమెంట్స్ పరిశ్రమలో శుక్రవారం మెగా రక్తదాన శిభిరంను కీర్తి శేషులు సమ్మిడి వీరారెడ్డి జ్ఞాపకార్థం కర్మాగారం లోని రిక్రియేషన్ క్లబ్ లో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ శిభిరంలో 64,యూనిట్ల రక్తాన్ని సేకరించారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమ సీనియర్ వైస్ ప్రసిడెంట్ రమణమూర్తి, ఎచ్ ఆర్ డి జి ఎం తూడి వెంకట్ రెడ్డి, పరిశ్రమ వైద్యాధికారి, సిబ్బంది పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లోని హైటెక్స్‌లో ఘనంగా అనీష్ రెడ్డి వివాహంబీ ప్రముఖులు నూతన వధూవరులను ఆశీర్వదించారు



**పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 24 తెలంగాణ పత్రిక**

ఎమ్మెల్సీ డా. చిన్న మైల్ అంజిరెడ్డి కుమారుడు అనీష్ రెడ్డి వివాహం హైదరాబాద్‌లోని హైటెక్స్‌లో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా నూతన వధూవరులను ముఖ్య వ్యక్తులు ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యంగా సీఎం రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి, బండి సంజయ్, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, మాజీ గవర్నర్లు బండారు దత్తాత్రేయ, విద్యాసాగర్ రావు, టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, రాష్ట్ర మంత్రులు వివేక్ వెంకటస్వామి, పొన్నం ప్రభాకర్, దామోదర రాజనర్సింహా, పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు తదితరులు ఈ వేడుకలో హాజరయ్యారు.

## బెంగళూరు బస్సు అగ్ని ప్రమాదం - పటాన్‌చెరుతో బంధం ఉన్న ఇద్దరు మృతి

పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 24 తెలంగాణ పత్రిక



సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నుంచి బయలుదేరిన కావేరి ట్రావెల్స్ బస్సు బెంగళూరు సమీపంలో అగ్ని ప్రమాదానికి గురైన ఘటనలో పటాన్‌చెరుతో సంబంధం ఉన్న ఇద్దరు వ్యక్తులు దుర్మరణం చెందారు. మృతులు బెంగళూరు కు చెందిన ఫీల్ మన్ బేబీ (64), ఆమె కుమారుడు కిశోర్ కుమార్ (41)గా గుర్తించారు. వీరు పటాన్‌చెరులోని కృషి డిఫెన్స్ కాలనీలో నివసించే అక్క పద్మ ప్రియా, బావ రాము ఇంటికి దీపావళి పండగ సందర్భంగా వచ్చినట్లు తెలుస్తోంది. నిన్న రాత్రి పటాన్‌చెరు అంబేద్కర్ చౌరస్తా వద్ద బస్సు ఎక్కి బెంగళూరు బయలుదేరిన ఈ ఇద్దరూ, ప్రమాదంలో మృతి చెందినట్లు పోలీసులు నిర్ధారించారు. అదే బస్సులో బీరంగూడ నుండి ఎక్కిన అశ్విన్ రెడ్డి అనే వ్యక్తి ఉప్పల్ ప్రాంతానికి చెందినట్లు సమాచారం.

## ప్రమాదకరంగా కల్వర్టు, సమస్యను పరిష్కరించాలని స్థానికుల వేడుకోలు.



కోదాడ : అక్టోబర్ 24 (తెలంగాణ పత్రిక)

కోదాడ పట్టణంలోని ఖమ్మం క్రాస్ రోడ్డు 18 వ వార్డు ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ పక్క వీధి మొదట్లో డ్రైనేజీ పై నిర్మించిన కల్వర్టు సగభాగం కూలిపోయి తేలిన ఇనుప చూవ్వలతో ప్రమాదకరంగా మారింది. కల్వర్టు శిథిలావస్థకు చేరడంతో పాఠశాల, కళాశాలకు వెళ్లే విద్యార్థులు, ఉద్యోగులు స్థానికంగా నివసించే ప్రజలు ఏ క్షణాన ప్రమాదం జరుగుతుందోనని ఆందోళన చెందుతున్నారు. రాత్రి వేళలో ఇప్పటికీ అనేకమంది డ్రైనేజీ కాలువలో పడి గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందారని మరల ఎటువంటి ప్రమాదం జరగకముందే మున్సిపల్ అధికారులు కల్వర్టును నిర్మించి సమస్యను పరిష్కరించాలని ఆ వీధిలో నివసించే స్థానికులు కోరుతున్నారు.

## జూబ్లీహిల్స్ ఎన్నికల్ల ప్రచారంలో కాకులు మర్రి లక్ష్మణ్



మంగపేట,అక్టోబర్ 24(తెలంగాణ పత్రిక)

యూసిగూడ డివిజన్ వెంకటగిరి ఇన్చార్జి ములుగు జిల్లా బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు నాయకత్వాన మాగంటి సునీతమ్మ గెలుపు కోసం మాగంటి సునీతమ్మ బిడ్డలు మాగంటి అక్షర దిశర లతోపాల్గొని ప్రతి గడపకు ఇంటి ఇంటికి తిరిగి ప్రచాన్ని ప్రచారాన్ని నిర్వహించి తెలంగాణ జాతిపిత కెసిఆర్ నాయకత్వాన జూబ్లీహిల్స్ నియోజకవర్గం అభ్యర్థి దివంగత మాగంటి గోపీనాథ్ సతీమణి మాగంటి సునీతమ్మ కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రచారంలో పాల్గొన్నార. ఈ కార్యక్రమం లో ములుగు గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పోరిక గోవింద నాయక్ బి ఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు తాటి కృష్ణయ్య ఎండి వలీ బాబా వేల్పురి సత్యనారాయణ సాని కొమ్ము ఆదిరెడ్డి చిట్టిమల్ల సమ్మయ్య యలవర్తి శ్రీనివాస రావు కవ్వంపల్లి బాబు కొండూరి నరేష్ ఓదేలు అంకుష్ ప్రకాష్ రెడ్డి మరియు స్థానిక బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున ప్రచారంలో పాల్గొన్నారు.

## బీసీ జేఏసీ కార్యవర్గం ఎన్నిక



ముధోల్ 24 అక్టోబర్ (తెలంగాణ పత్రిక)

మండలంలోని గన్నోర గ్రామ బీసీ జేఏసీ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా శుక్రవారం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా అప్పల రాజశేఖర్, ఉపాధ్యక్షులుగా గజిగిరి దేవన్న, గణేష్ ,కోశాధికారిగా బోయి బోజన్న, సెక్రటరీగా రాజేష్, సహ కార్యదర్శిగా రాజులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దీంతో నూతనంగా ఎన్నుకున్న సభ్యులు మాట్లాడుతూ బీసీ ఐక్యత కోసం ఉద్యమిస్తామని, ప్రతి పోరాటంలో కలుపుగోలుగా ఉంటామని తెలిపారు. అనంతరం నూతనంగా ఎన్నుకోబడిన సభ్యులను ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్య క్రమం లో ముధోల్ మండల బీసీ జేఏసీ ఉపాధ్యక్షులు సాపేయర్ కిష్టయ్య తో పాటు తదితరులున్నారు.

# అభివృద్ధిలో పార్టీలకు అతీతంగా అభివృద్ధి పనులు చేపడుతున్నాం

- అన్ని డివిజన్‌లలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాం. వర్షాకాలంలో నీరు నిల్వకుండా చాలా ప్రాంతాలు మెరుగు, ఒకే రోజు 4.07 కోట్ల అభివృద్ధి పనులకు శంకు స్థాపన చేసిన ఎమ్మెల్యే, మేయర్.

తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 24





వరంగల్ పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా ఈ రోజు 57వ డివిజన్ మరియు 59 డివిజన్‌లలో సుమారు 4కోట్ల రూపాయల వ్యయంతో అంతర్గత రోడ్ల నిర్మాణం,సైడ్ డ్రైనేజీ నిర్మాణం మరియు రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులను నగర మేయర్ గుండు సుధారాణి తో కలిసి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి. నియోజక వర్గ అభివృద్ధి ధ్యేయంగా పనులను చేస్తున్నామని ప్రతి డివిజన్‌లో అభివృద్ధి విషయంలో రాజకీయాల కు అతీతంగా అభివృద్ధి చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. రానున్న రోజుల్లో డివిజన్ ల పర్యటన చేయనున్న తరుణంలో ప్రతి కాలనీలో ప్రజల సమస్యల పరిష్కారం దిశగా చర్యలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా డివిజన్‌ల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

# పోలీసుల సంస్మరణ వారోత్సవాలో భాగంగా ఓపెన్ హౌస్

ముధోల్ 24 అక్టోబర్ (తెలంగాణ పత్రిక)







మండల కేంద్రమైన ముధోల్ పోలీస్ సర్కిల్ కార్యాలయంలో పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవ వేడుకల్లో భాగంగా శుక్రవారం ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా ముధోల్ లోని కస్తూర్బా గాంధీ పాఠశాల విద్యార్థులు పోలీస్ స్టేషన్ ను సందర్శించి, విధి నిర్వహణలో పోలీసులు చేస్తున్న సేవల పై విద్యార్థులకు సీఐ మల్లేష్ తెలియజేశారు. పోలీసులు వినియోగించే ఆయుధాలు, నేరం జరిగిన సమయం లో వివిధ సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ రిజిస్టర్ ఏలా నమోదు చేయాలని విద్యార్థులకు క్లుప్తంగా తెలియ జేశారు. అనంతరం సీఐ మాట్లాడుతూ సమాజం శాంతి యుతంగా కొనసాగాలంటే పోలీస్ తన విధి నిర్వహణలో అంకితభావంతో పని చేయాలని అన్నారు. విద్యార్థులకు డయల్ 100, సైబర్ మోసాలు, డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై బిట్ల పెర్సిస్, గంగాధర్, రిసర్వ్ ఇన్స్ పెక్టర్ రమేష్, రిసర్వ్ సబ్ ఇన్స్ పెక్టర్ రాజశేఖర్,పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు

## 108 సిబ్బంది సాహసం మైలు దూరం నడచి ,ప్రధమ చికిత్స అందించిన ఆపద్బాంధవులు

- ఏటూరునాగారం(ములుగు) అక్టోబర్24 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:



కన్నాయిగూడెం మండలం ఏజెన్సీ మారుమూల ప్రాంతం కనీసం రోడ్డు మార్గం, సిగ్నక్ లేని ప్రాంతమైన చిట్యాల గ్రామ పరిధి గొత్తికోయ గూడెం గ్రామానికి చెందిన సాయం జ్యోతి 23 సంవత్సరాల గర్భిణి కి నాల్గవ కానుపు పురిటీ నొప్పులు రావడంతో దగ్గర్లోని 108కి స్థానిక ఆశ సహాయంతో సమా చారం అందించారు.విషయం తెలుసుకున్న సిబ్బంది హుటాహుటిన ఘటన స్థలానికి వెళ్తున్న క్రమంలో చిట్యాల గ్రామ శివారు వరకు వెళ్లిన అంబులెన్స్ అడవిలో ఉన్న గొత్తి కోయగూడెం వెళ్ళడానికి సరైన రోడ్డు మార్గం లేకపోవడం 108 సిబ్బంది పైలట్ రవీందర్, ఈఎంటి మాహేశ్వరి సహనంతో ఎలాగైనా గర్భిణీకి చికిత్స అందించాలని కావాల్సిన మందులు, గ్లూకోసులు, డేలివరి కిట్లు తీసుకొని కాలినడకన మైలు దూరం నడిచి స్థానికుల సహాయంతో మాంచనా ఎత్తుకొని కిలోమీటర్ దూరం అంబులెన్స్ వరకు ఎత్తుకొచ్చి చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం కన్నాయిగూడెం ప్రాథమిక వైద్యశాలలో చేర్పించారు. పేద ప్రజలకు వైద్యసేవలు అందించడం లో ఎంతో చాక చక్యంగా వ్యవహరించి మైలు దూరం మోసుకొని వచ్చి చికిత్స అందించి తక్షణమే స్పదించిన అంబులెన్స్ సిబ్బందికి గర్భిణి కుటుంబ సభ్యులతో పాటు స్థానిక ప్రజలు,అధికారులు. అభినందించారు.

# దూడం భాస్కర్ కు ప్రధాని మోడీ అభినందనలేఖ

ఆత్మకూరు అక్టోబర్ 24, (తెలంగాణ పత్రిక):



భారత ప్రధాని మోడీ జన్మదిన సందర్భంగా గత నెలలో ప్రధానమంత్రి కి శుభాకాంక్షలు తెలుపుతూ ఆత్మకూరు మండలంలోని తిరుమలగిరి గ్రామం గురించి రైతు కూలీలు, రైతులు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ,పారిశుద్ధ్య కార్మికులు, ప్రజల పక్షాన దూడం భాస్కర్ తన లేఖ ద్వారా ప్రధానమంత్రి కార్యాల యానికి తెలపడం జరిగింది. దీంతో ప్రధానమంత్రి లేఖలోని సారాంశాన్ని విశదీకరించుకొని, ప్రధాని మోడీ అభినందనలు తెలుపుతూ దూడం భాస్కర్ కు ప్రత్యుత్తరం పంపించారు. ఈ సందర్భంగా ఓ ప్రకటనలో దూడం భాస్కర్ మాట్లాడుతూ మోడీ పంపించిన లేఖలో పుట్టిన రోజు శుభాకాంక్షలను హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను.మీలాంటి తోటి పౌరులనుండి వచ్చిన ఇటువంట్ ఆప్యాయత తో కూడిన మాటలు మన దేశానికి సేవ చేయడానికి కట్టుబడి ఉండడానికి నన్ను ప్రేరేపిస్తాయి జన్-భాగీదారి లేదా ప్రజల భాగస్వామ్యం ద్వారా అత్యున్నత లక్ష్యాలను సాదించ్చ వచ్చు మరియు దేశం అనేక సంవత్సరాలుగా దీనికి సాక్షిగా ఉంది లక్షలాది మంది పౌరులు సమష్టి బలం తో 2047 నాటికి అభివృధి చెందిన భారతదేశాన్ని నిర్మించే దిశగా దేశం ముందుకు సాగుతుంది ఈ సంకల్పాన్ని నెరవేర్చడంలో ప్రతి పౌరుడి ప్రయత్నాలు అమూల్యమైనవి స్వచ్ఛత “ఎక్ పెడ్ మాకేనామ్” టిబీ ఫ్రీ ఇండియా, చిరు ధాన్యాల వాడకాన్ని ప్రోత్సహించడం మరియు స్వస్థ్ నారి-సశక్తి పరివార్ అనేక ఉద్యమాలతో మీ నిరంతర మద్దతు మరియు అనుబంధం బలమైన దేశాన్ని నిర్మించే ప్రయత్నాలకు కొత్త ఉత్సాహాన్నీ ఇస్తాయి మనం పండగ సీజన్ లో ఉన్నాము ఈ కాలం లో జి ఎస్ టి రెట్లు కూడా తగ్గించబడ్డాయి మరియు ప్రతి ఒక్కరు దీనినుండి ప్రయోజనం పొందు తారు షాపింగ్ చేసేట ప్పుదు స్వదేశీ మంత్రాన్ని గుర్తుంచుకోవాలని నా అభ్యర్థన అది పండుగల సమయంలో ఇతర సందర్భాలలో అయినా మన స్థానిక తయారీదారుల చేతులను బలోపేతం చేయమని స్వదేశీ మార్గంలో నడవడం ద్వర మాత్రమే స్వాలంబన భారత దేశాన్ని నిర్మించాలనే మన ప్రతిజ్ఞ నెరవేరుతుంది మీ ఆప్యాయత పూర్వక మాటలకు ధన్యవాదాలు తెలిపారని పేర్కొన్నారు.

# బి.హెచ్.ఈ. ఎల్ నుండి శబరిమలకి అయ్యప్పల పాదయాత్ర

- శబరిమల అయ్యప్పస్వామి దర్శనార్థం పాదయాత్ర గా బయలుదేరుతున్న స్వాములు,
- తగిన జాగ్రత్తలు పాటిస్తూ పాదయాత్ర ముగించుకుని స్వామి వారి దర్శించుకోవాలి.
- బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్,

శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక అక్టోబర్ 24.





ఈరోజు బి. హెచ్. ఈ. ఎల్ అయ్యప్ప స్వామి ఆలయం నుండి శబరిమల అయ్యప్ప స్వామి దర్శనార్థం ఇరుముడి ధరించి పాదయాత్రగా బయలు దేరుతున్న స్వాములను కలుసుకుని ఆ స్వామి వారి ఆశీస్సులతో పాదయాత్ర దిగ్విజయంగా ముగించు కుని స్వామి వారి దివ్యదర్శనం పొందాలని ఆకాంక్షిం చిన బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్, పాదయాత్ర లో తగిన జాగ్రత్తలు పాటిస్తూ పాదయాత్ర చేయాలని కోరుతూ, పాదయాత్రలో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా తెలియజేయాలని,ఆ స్వామి వారి ఆశీస్సులతో ఈ పాదయాత్ర కు బయల్దేరిన గురుస్వాములు నాగరాజు గౌడ్, దేవేందర్ రెడ్డి, నగేష్ గౌడ్, ప్రవీణ్ ,శ్రవణ్ అరుణ్ గౌడ్, తుమ్మల జగన్ రెడ్డి వంద లాది స్వాములు దిగ్విజయంగా పూర్తి చేసు కోవాలని కోరుకున్నానన్నారు.

# 5కే రన్ విజయవంతం ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు, పోలీసు సిబ్బంది అధికారులు

- 1500 మందితో ఐదు కిలోమీటర్ల పరుగు పూర్తి
- అమరవీరుల త్యాగాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలని పిలుపు.
- ఒకప్పటి పోలీసు ప్రాణ త్యాగాల ఫలితమే ప్రస్తుత ప్రశాంత జిల్లాకు కారణం.
- పట్టణ ప్రధాన కూడళ్ల గుండా కొనసాగిన పరుగు.
- పరుగులో పాల్గొని, విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలియజేసిన జిల్లా ఎస్పీ
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్





తెలంగాణ పత్రిక-అక్టోబర్ 24 :

అక్టోబర్ 21 పోలీసు అమరవీరుల దినోత్సవ సందర్భంగా వారం రోజుల పాటు నిర్వహించే ప్రజాహిత కార్యక్రమాలలో భాగంగా పోలీస్ అమరవీరుల స్మారకార్థం ఈరోజు ఉదయం స్థానిక ఇందిరా ప్రియదర్శిని స్టేడియం నుండి ఐదు కిలోమీటర్ల పరుగు కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ 5కే రన్ పరుగులు జిల్లా వ్యాప్తంగా ఉన్న యువత దాదాపు 1500 మంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. 5కే రన్ కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ జెండా ఊపి ప్రారంభించడం జరిగింది. ఈ పరుగు స్థానిక ఇందిరా ప్రియదర్శిని స్టేడియం నుండి ప్రారంభమై పట్టణంలోని ప్రధాన కూడళ్ల లైనా కలెక్టర్ చౌరస్తా, ఎన్టీఆర్ చౌక్, వినాయక చౌక్, నేతాజీ చౌక్, అంబేద్కర్ చౌక్ గుండా కొనసాగి తిరిగి అదే మార్గంలో ఇందిరా ప్రియదర్శిని స్టేడియం నందు పూర్తయింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రస్తుత ప్రశాంత జిల్లాకు కారణం ఒకప్పటి పోలీసు ప్రాణ త్యాగాల ఫలితమే అని, వారి జ్ఞాపకార్థం, వారి త్యాగాలను స్మరిస్తూ వారం రోజుల పాటు నిర్వహించే అమరవీరుల వారోత్సవాలలో భాగంగా పలు ప్రజాహిత కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు అందులో భాగంగా ఈరోజు ఉదయం 5కే రన్ ను ప్రారంభించినట్లు, ఇందులో ఉత్సాహంగా పాల్గొనడానికి వచ్చిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలియజేశారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పోలీసు వ్యవస్థ సంఘవిద్రోహశక్తులతో నిరంతరం పోరాడి అభివృద్ధికి కారణముకున్న విషయాన్ని గుర్తు చేశారు. ప్రస్తుతం మారుమూల ఆదివాసి గ్రామాలను సైతం నిర్భయంగా ప్రజలు సందర్శించే అవకాశాలు ఉన్నాయని దానికి కారణం ఒకప్పుడు పోలీసులు చేసిన కృషి ఫలితమే అని గుర్తు చేశారు. ప్రజలకు ప్రభుత్వ పథకాలు గ్రామ గ్రామాన అభివృద్ధి బాటలో, పయనం కావడానికి నిదర్శనం అని తెలిపారు. సమాజంలో శాంతి భద్రతలను పరిరక్షించడానికి ప్రజల ధన, మాన, ప్రాణ రక్షణకు పోలీసు యంత్రాంగం అహర్నిశలు కృషి చేస్తుందని గుర్తు చేశారు. ప్రతి ఒక్క పోలీసు పండుగలను త్యాగం చేసి ప్రజా రక్షణకై విధులు నిర్వర్తిస్తుంటారని తెలియజేశారు. ప్రజలను మోసం చేస్తున్న దొంగలను పట్టుకోవడానికి కేడీలను పట్టుకోవడానికి పోలీసులు ప్రయత్నిస్తూ ప్రాణాలను సైతం విడిచిన ఘటనలను గుర్తు చేశారు. త్వరలో జిల్లాలో హాఫ్ మారథాన్ ఏర్పాటు చేయనున్నట్లు దీనికి ప్రతి ఒక్క యువత సంసిద్ధమై హాఫ్ మారతాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ స్వయంగా ఐదు కిలోమీటర్ల పరుగును పూర్తి చేసి సిబ్బందికి యువతకు ఆదర్శంగా నిలిచారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి బి సురేందర్ రావు, డీఎస్పీలు పోతారం శ్రీనివాస్, ఎల్ జీవన్ రెడ్డి, కమతం ఇంద్రవర్ధన్, హాసీబుల్ల, పట్టణ సిఐలు, ఎస్ఐలు, యువత, ముఖ్యంగా స్పోర్ట్స్ పాఠశాల విద్యార్థినిలు పాల్గొని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలియజేసి కార్యక్రమాన్ని ముగించారు.

# జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ ములుగు నియోజకవర్గ జిల్లా నాయకులు భూక్య జంపన్న





ఏటూరునాగారం(ములుగు) అక్టోబర్ 24 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బోరబండ నియోజకవర్గంలో భూక్య జంపన్న మాట్లాడుతు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు ఏమైన్నాయి అన్ని జూబ్లీహిల్స్ ప్రజలతో మాట్లాడుతు కాంగ్రెస్ పార్టీ ఓటు వేయమని ఎలా అడుగుతుంది, ఓటు వేయండి అన్ని వచ్చిన వాళ్ళను నిలదియండి అన్ని అన్నారు. భర్తను కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న మాగంటి సునీతమ్మ ని ఏదేవా చేసి మాట్లాడడమేన మీ పాలన అన్ని అన్నారు.మాగంటి సునీత గోపినాధ్ ని అత్యధిక మెజారిటీతో గెల్పించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలన 22 నెలలు కావస్తున్న ఇప్పటివరకు పింఛన్లు ఎందుకు పెంచలేదో, మహిళల తులం బంగారం ఎందుకు ఇవ్వడం లేదు,విద్యార్థినులకు స్కూటీలు ఎందుకు ఇవ్వడం లేదు, అన్ని జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న మోసపూరిత హామీల గురుంచి వివరిస్తు ఓటు అడగడానికి వచ్చిన కాంగ్రెస్ నాయకులను నిలదియండి అన్ని ములుగు నియోజకవర్గ జిల్లా నాయకులు భూక్య జంపన్న అన్నారు.

బుల్డోచ్చారు పాలన కావాలా

భవననిర్మాణ పాలన కావాలా

కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అరాచకా పాలన నుండి ప్రజలకు విముక్తి కావాలంటే పార్టీ మాగంటి సునీత కి ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గిలిపించాలని జూబ్లీహిల్స్ బోరబండ నియోజకవర్గ ప్రజలను కోరిన భూక్య జంపన్న బీఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ జిల్లా నాయకులు. ఈ ప్రచార కార్యక్రమంలో బి ఆర్ ఎస్ ములుగు నియోజకవర్గ జిల్లా నాయకులు భూక్య జంపన్న తో పాటు,మాజీ ఎంపీపీ సుడి శ్రీనివాస్ రెడ్డి, బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు లకావత్ నరసింహ నాయక్, మలిదశ ఉద్యమకారుడు అజ్మీర సురేష్ గారు, మాజీ ఎంపీటీసీ లకావత్ చందులాల్, మాజీ ఎంపిటిసి రామ్ చందర్ మాజీ సర్పంచ్ మోహన్ రాథోడ్ ,బాధవత్ రాజ్ కుమార్, గుండారపు రాజుగారు, బి ఆర్ ఎస్ పార్టీ జూబ్లీహిల్స్ సీనియర్ నాయకులు,లి తదితరులు పాల్గొన్నారు.

# మిమ్మల్ని నమ్ముకున్న వారిని నట్టేట ముంచకండి

- డ్రగ్స్ నిర్మూలన,చేడు వ్యసనాల పై అవగాహన కల్పించిన, డీ ఎస్ పి, వంగా రవీందర్ రెడ్డి.





మణుగూరు అక్టోబర్ 24,తెలంగాణ పత్రిక.

మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై అవగాహనలో భాగంగా, "చైతన్యం" డ్రగ్స్ పై యుద్ధ కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ చేపట్టారు. దీనిలో భాగంగా మణుగూరు సబ్ డివిజన్లో మాదకద్రవ్యాల నిర్మూలనపై శుక్రవారం అవగాహన కార్యక్రమాలు డి ఎస్ పి, రవీందర్ రెడ్డి ఆధ్వర్యం లో నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక దుర్గా ఇన్ఫ్రాక్చర్ లిమిటెడ్ కంపెనీ లో పనిచేస్తున్న ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి ఇక్కడే పనిచేస్తున్న కార్మికుల గృహాలపై మొదటగా తనిఖీలు నిర్వహించారు. అనంతరం కార్మికులందరిని ఒక చోట చేర్చి మాదక ద్రవ్యాల వాడకం తో ఎన్నో కుటుంబాలు రోడ్డున పడ్డాయని,మిమ్మల్ని నమ్ముకున్న భార్యా పిల్లలు నాన్న జాబు చేస్తున్నాడని, అన్ని మనకు చేస్తాడని ప్రతి ఒక్కరూ ఆశలు పెంచుకుంటారు.అదేవిధంగా నాన్న సంపాదనతో ఉన్నత చదువులు చదువుకొన వచ్చని కూడా కలలు కంటుంటారు.అలాంటి కుటుంబ సభ్యుల ఆశలు అడియాశలు కాకుండా ఉండాలంటే మాదక ద్రవ్యాలు సేవించ కూడదు.అలాగే అలవాటు చేసుకోవడం కూడా నేరమే అని అన్నారు. డ్రగ్స్ తీసుకున్న వారి ఆరోగ్య పరిస్థితి ఎలా ఉంటుందో రోజు మీరు చూస్తూనే ఉంటుంటారు. మీలో కొందరైనా మదకద్రవ్యాలకు అలవాటు పడ్డవారు, ఆరోగ్యం పాడై తీవ్ర మానసిక వ్యేదనక గురవుతున్న వారు మీకు కనబడుతూనే ఉంటారు. మాదక ద్రవ్యాలకు అలవాటు పడిన కార్మిక, యువకులు సర్వస్వం కోల్పోయి మైండ్ పనిచేయక రోడ్లమీద పిచ్చోలై తిరుగుతున్న వారిని కూడా మనం నిత్యం చూస్తూనే ఉంటాం అని కార్మికులకు గుర్తు చేశారు.ఈ వ్యసనాలు మనిషిపై తీవ్ర ప్రభావంతో నేరాలకు కూడా పాల్పడి కటకటాల పాలైన వారు ఉన్నారని పేర్కొన్నారు. అవగాహన అనంతరం దుర్గా కంపెనీ కార్మికులతో మాదకద్రవ్యాలకు అలవాటు పడకుండా ఉండడం కోసం ప్రతి ఒక్కరితోని ప్రతిజ్ఞ చేయించారు.

# పాల్వంచ మండల మాజీ ఎంపీపీ ఉపాధ్యక్షులు నీరుడు నరసింహారావు మృతికి నివాళులర్పించిన

- రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల,కాంగ్రెస్ నాయకులు





కొత్తగూడెం ఆర్సి అక్టోబర్ 24 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం మాజీ మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు నీరుడు నరసింహా రావు, అనారోగ్యంతో మృతి చెందారు. శుక్రవారం పాల్వంచ మండలం పరిధి పుల్లాయి గూడెంలోని ఆయన భౌతిక కాయానికి,రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, తో పాటు కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన కుమారుడు, నీరుడు రామకృష్ణతో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం, ప్రగాఢ సానుభూతి తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో నరసింహారావు చేసినసేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జాలే జానకిరెడ్డి, మాజీ జడ్పిటిసి సభ్యులు ఎర్రం శెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, నీరుడు రఘు, శెట్టిపల్లి తిరుపతయ్య,భూక్యబాసు,భగ్యతదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చోడ ఎస్సి కాలనీ లో డ్రైడే ఫ్రైడే కార్యక్రమం

- ఇచ్చోడ పీహెచ్ మెడికల్ ఆఫీసర్ డా.కిరణ్ కుమార్



బోథ్ నియోజకవర్గ ప్రతినిధి-తెలంగాణ పత్రిక-అక్టోబర్ 24 :-

అదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో శుక్రవారం రోజున ఇచ్చోడ పీహెచ్ మెడికల్ ఆఫీసర్ డా.కిరణ్ కుమార్ ఆదేశాలతో సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు వర్షాకాల నేపథ్యంలో ఇంటి చుట్టూ నీళ్ల,ట్యాంకులు, కొబ్బరి చిప్పలు పూల కుండీలలో నిల్వ ఉన్న నీటిలలో దోమల లార్వా లను గుర్తించి పారబోశారు అలాగే దోమల ద్వారా వచ్చే వ్యాధులు డెంగ్యూ,మలేరియా ,చికెన్ గునియా, లాంటి సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు మన ఇంటి చుట్టూ పరిసరాలుపరిశుభ్రంగా ఉంచుకోవాలని కాలనీ వాసులకు సూచించారు మరియు ఎస్సీ కాలనీ లో ఉన్న (ఎంపీపీ స్కూల్) లో విద్యార్థులకు ఆరోగ్య పాఠశాల మరియు వ్యాధుల పై అవగాహన కలిగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్రహ్మానందరెడ్డి (సి హెచ్ఓ) ఉత్తమ్ సింగ్ ( హెచ్ ఎస్) రాథోడ్ కైలాష్, సుభాష్ ( హెచ్ ఎ), సుధారాణి,పద్మ ఏఎన్ఎమ్స్ మరియు వసంత్ సుభాష్ బ్రీడింగ్ చక్కర్స్ వైద్య సిబ్బంది ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాలేరు నియోజకవర్గంలో పలు వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన కందాళ



(తెలంగాణ పత్రిక అక్టోబర్ 24 కూసుమంచి)

దపాలేరు నియోజకవర్గం కూసుమంచి మండలం పాలేరు బీవీ రెడ్డి ఫంక్షన్ హాల్‌లో తిరుమలాయపాలెం మండలం బీరోలు గ్రామం బండారు వెంకట నారాయణ రెడ్డి- రాజ్యలక్ష్మి కుమార్తె దీపిక- రాజశేఖర్ రెడ్డి ను మరియు విజయరామ ఫంక్షన్ హాల్ నందు ఖమ్మం రూరల్ మండలం కాచిరాజు గూడెం గ్రామం మాజీ సర్పంచ్ చావిడి రామారావు- నాగమణి కుమార్తె కీర్తి- నిఖిల్ లను అక్షింతలు వేసి ఆశీర్వదించిన పాలేరు మాజీ శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ నాయకులు కూసుమంచి మండల మాజీ ప్రజాప్రతినిధులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారికి నిత్యకళ్యాణం



మఠంపల్లి, అక్టోబర్ 24(తెలంగాణ పత్రిక)

సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం మట్టపల్లి మహాక్షేత్రం నందు శుక్రవారం శ్రీ స్వామి వారికి ప్రాతఃకాలమున నిత్యాభిషేకములు, నిత్య హెూమములు జరిగినవి. కార్తీక మాస సందర్భంగా స్థానిక శ్రీ పార్వతి రామ లింగేశ్వర స్వామి వారి దేవస్థానం నందు శ్రీ స్వామివారికి ప్రత్యేక అభిషేకములు విశేష అర్చనలు నిర్వహించబడినవి. అనంతరం నిత్య కళ్యాణం దేవాలయ అర్చకులు తూమాటి కృష్ణమాచార్యులు, పద్మనాభాచార్యులు, లక్ష్మీనరసింహ మూర్తి వార్లచే శాస్త్రోతముగా నిర్వహించబడినది. ఇట్టి కళ్యాణంలో పాల్గొన్న దంపతులు వి రామ్నాథ్ శివప్రియ వారలు పాల్గొన్నారు. దేవాలయం నిత్య అన్నదానంలో 110 మంది భక్తులకు అన్న ప్రసాద వితరణ జరిగినది.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం

సదాశివనగర్, అక్టోబర్ 24(తెలంగాణ పత్రిక):



రైతులు పండించిన పంటలను కొనడానికి ప్రభుత్వం సిద్దంగా ఉందని సదాశివనగర్ మండలం పద్మాజీవాడి సహకార సంఘం చైర్మన్ గంగాధర్ తెలిపారు. సహకార సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం మొక్క జొన్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏఎంసీ చైర్మన్ సంగ్యనాయక్‌తో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుత రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలిపారు.ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసి రైతులు ఇబ్బందులు పడకుండా చూస్తున్నామన్నారు.రైతులకు తమ సహకార సంఘం నుంచి సబ్సిడీ కింద విత్తనాల నుంచి మొదలు పెడితే పండించిన పంటలను కూడా కొనుగోలు చేస్తుందన్నారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరలకే ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో సీఈఓ దేవేందర్,వ్యవసాయ విస్తీర్ణాధికారులు శ్రీలక్ష్మి,గాయత్రి,సహకార సంఘ డైరెక్టర్లు, సిబ్బందిలు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే మురళీ నాయక్



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- అక్టోబర్ 24. (తెలంగాణ పత్రిక ప్రతినిధి)

మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రం పరిధిలోని గాజులగట్టు, వస్రాం తండాకు చెందిన, తేజవత్ కాంతమ్మ - చక్రు నాయక్‌ల కుమార్తె చి.ల.సౌ భానుప్రియ (పావని) చి.మహేష్‌ల వివాహ వేడుకలకు, మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా, వారు స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి సంభాషించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వివాహం ఒక పవిత్రమైన బంధం. ఈ కొత్త దాంపత్య జీవితాన్ని ప్రారంభిస్తున్న వధూవరులు ఆనందంగా, సౌభాగ్యంగా జీవించాలని మనసారా కోరుకుంటున్నాననీ అన్నారు. ఒక కుటుంబ వ్యవస్థ బలంగా ఉండాలి అంటే పరస్పర అవగాహన, ప్రేమ, గౌరవం ముఖ్యమైనవి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, వధూవరుల కుటుంబ సభ్యులు, తదితరులు ఎమ్మెల్యే డాక్టర్ మురళీ నాయక్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## భద్రాద్రి కొత్తగూడెం జాతీయ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులుగా మాదిగలకు కేటాయించాలని ఏ.ఐ.సి.సి. ని కోరిన

- మాదిగ జే.ఏ.సి. రాష్ట్ర జనరల్ సెక్రటరీ:మోదుగు జోగారావు



కొత్తగూడెం ఆర్ సి అక్టోబర్ 24 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని, పోస్టుఆఫీస్ సెంటలో ని , రాంనగర్ కాలనిలో జరిగిన ముఖ్యనాయకుల సమావేశంలో మాదిగ జే.ఏ.సి.రాష్ట్ర జనరల్ సెక్రటరీ మోదుగు జోగారావు మాట్లాడుతూ జాతీయ కాంగ్రెస్ పార్టీ, ప్రకటించబోయే జిల్లా అధ్యక్షులు పదవులలో, భద్రాద్రి కొత్తగూడెం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులుగా మాదిగ సామాజిక వర్గానికి కేటాయించాలని ఏ.ఐ.సి.సి.కార్యవర్గ కమిటీని కోరినారు. ఈ సమావేశంలో పి.వెంకన్న, సి.కళ్యాణ్, బి. మురళి.,కే.మహేష్ తదితరులు పాలుగోన్నారు.

## యస్.బి.ఐ.టి. విద్యార్థికి 2 లక్షల ఆర్థిక చేయూత



(తెలంగాణ పత్రిక అక్టోబర్ 24 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

ప్రమాదంలో తన తండ్రిని కోల్పోయిన తమ కళాశాల విద్యార్థి అయినా మన మున్నూరు కాపు బిడ్డ అప్పికట్ల సాయికిరణ్‌కు ఆర్థికంగా చేయూతను అందించినట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ ఒక ప్రకటనలో తెలియజేశారు. గత ఫిబ్రవరి నెలలో జూలూరుపాడు మండలం పాపకొల్లు గ్రామానికి చెందిన అప్పికట్ల బాలకృష్ణ వ్యవసాయ పనులలో ప్రమాదవశాత్తు మృతి చెందటంతో విద్యార్థి చదువులకు ఇబ్బంది కలుగకుండా ఉండేలా నేషనల్ ఇన్సురెన్స్ ద్వారా 2లక్షల రూపాయల చెక్కును శుక్రవారం కళాశాలలో విద్యార్థికి అందించారు. ఈ సందర్భంగా విద్యార్థి ని ధైర్యపరుస్తు, కళాశాల యాజమాన్యం ఎల్లపుడూ తోడుగా ఉంటుందని భరోసానిచ్చారు. ఏదైనా ప్రకృతి వైపరీత్యాలు, విపత్తుల వల్ల లేదా ప్రమాదవశాత్తు తల్లిదండ్రులను కోల్పోయిన విద్యార్థులకు తమ కళాశాల అండగా ఉంటుందని, ఆర్థంతరంగా విద్యకు ఆటంకం కలగకూడదనే సదుద్దేశంతో ఈ పథకాన్ని అవలంభిస్తున్నట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా. జి. ధాత్రి తెలిపారు. కళాశాలలోని ఇంజనీరింగ్, పాలిటెక్నిక్ మరియు పి.జి. విద్యార్థులందరికి ప్రతి సంవత్సరం ప్రమాదభీమా పథకాన్ని కళాశాల యాజమాన్యం పునరుద్ధిస్తున్నా రని కళాశాల ప్రిన్సిపల్.

# స్నేక్ రెస్క్యూ చేయడం గొప్ప విషయం

- ప్రాణధార ట్రస్ట్ స్నేక్ రెస్క్యూ స్పెషలిస్ట్ సంతోష్ ను అభినందించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి అక్టోబర్ 24 తెలంగాణ పత్రిక

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం ఉదయం ఓ సర్పం కనిపించడంతో సిబ్బంది, ప్రాణధార ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు మున్సిపల్ కార్పొరేషన్ స్నేక్ రెస్క్యూ స్పెషలిస్ట్ సంతోష్ కు సమాచారం ఇచ్చారు వెంటనే అక్కడకు చేరుకున్న సంతోష్ సురక్షితంగా పామును పట్టి బంధించాడు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సంతోష్ ను అభినందించి ప్రాణధార ట్రస్ట్ మరియు స్నేక్ రెస్క్యూ వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్నేక్ రెస్క్యూ రక్షణ పరికరాల కు అవసరమైన సహకారం తను అందిస్తానని అలాగే జిల్లా కేంద్రంలో స్నేక్ రెస్క్యూ ప్రదర్శన శాల ఏర్పాటు చేస్తే ప్రజలకు విషపూరిత, విష రహిత, అరుదైన సర్పాల పై





అవగాహన కలుగుతుందని తెలిపారు. జువాలజీ విద్యార్థులకు, యువతకు, స్కౌట్స్ అండ్ గైడ్స్ వారికి దీని పై శిక్షణ ఇవ్వాలని సంతోష్ కు సూచించారు. భద్రాద్రి జిల్లా ఏజెన్సీ ప్రాంతం కావున జిల్లా వ్యాప్తంగా ఇట్టి సేవలు విస్తరింప చేయడం వల్ల సమస్య తగ్గుతుందని అన్నారు. ప్రజలకు అవగాహన కల్పిస్తే భయం పోయి సర్పాలను చంపకుండా వారిని వారు కాపాడుకుంటారని దీనికోసం అవసరమైన పలు అంశాలను సంబంధిత శాఖల అధికారులతో చర్చించి తగు చర్యలు తీసుకుంటానని తెలిపారు.

# రాజానగర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్ పంపిణీ

సిరిసిల్ల ప్రతినిధి, అక్టోబర్ 24, తెలంగాణ పత్రిక

రాజానగర్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్‌ల పంపిణీ కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి వేములవాడ రూరల్ ఎంపీడీవో కె.శ్రీనివాస్, స్పెషల్ ఆఫీసర్ రమేష్, మండల విద్యాధికారి ఎల్.కిషన్, హనుమాజీపేట కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్ చ.శ్రీకాంత్ రావు ప్రధాన అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా 40 మంది విద్యార్థులకు ఎరుపు రంగు టీషర్టులు, నీలి రంగు ప్యాంట్లు, టైలు, బెల్టులు, ఐడీ కార్డులు పంపిణీ చేశారు. టై, బెల్ట్, ఐడీ కార్డుల రూపంలో రూ.6,000 విలువైన సామగ్రిని విద్యార్థులకు ఉచితంగా అందించారు.పాఠశాల అభివృద్ధికి ఎల్లప్పుడూ సహకరిస్తూ ఉన్న సంగం వీరారెడ్డి ఈఎక్స్ -ఎంపిటిసికి ఉపాధ్యాయులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా, ఉపాధ్యాయులు లింగంపల్లి రాజు, తెల్ల వకుళ తమ సొంత ఖర్చుతో రూ.10,000 విలువైన స్పోర్ట్స్ డ్రెస్‌లను విద్యార్థులకు అందించారు.అధికారులు మాట్లాడుతూ గత సంవత్సరం పునఃప్రారంభమైన రాజానగర్ ప్రాథమిక పాఠశాల అభివృద్ధి దిశగా వేగంగా అడుగులు వేస్తోందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇప్పుడు ప్రైవేట్ పాఠశాలలను మించే సదుపాయాలు, అర్హత కలిగిన ఉపాధ్యా యులు, గుణాత్మక విద్య అందుబాటులో ఉన్నాయని చెప్పారు. తల్లిదండ్రులు ప్రభుత్వ



పాఠశాలల్లో పిల్లలను చేర్పించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి దయానంద్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ వి.లక్ష్మి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# వెలిచాల ప్యానెల్ దే విజయం ఖాయం

- వెలిచాల విజన్ ఉన్న నాయకుడు ..
- ప్యానెల్ కు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్న..
- అందరూ గెలుపొందేలా కష్టపడదాం..
- అర్బన్ బ్యాంక్ అభివృద్ధికి దోహదపడదాం..
- జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్
- అర్బన్ బ్యాంకు ప్యానెల్ అభ్యర్థులతో కలిసి ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌తో సమావేశమైన వెలిచాల రాజేందర్ రావు..



కరీంనగర్ తెలంగాణ పత్రిక అక్టోబర్ 24:

కరీంనగర్ అర్బన్ బ్యాంక్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు బలపరుస్తున్న ప్యానల్ అభ్యర్థులు విజయం సాధించడం ఖాయమని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారు. కరీంనగర్ అర్బన్ బ్యాంకు ను ఒక మాడల్ గా తీర్చిదిద్దాలని రాజేందర్ రావ్ కంకణం కట్టుకున్నారని ఆయన నిర్ణయాన్ని అర్బన్ బ్యాంకు ఖాతాదారులు గౌరవిస్తూ ఆయన బరపరుస్తున్న అభ్యర్థులను గెలిపించాలని కోరారు. జగిత్యాలలోని ఎమ్మెల్యే స్వగృహంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు అర్బన్ బ్యాంకు ప్యానల్ అభ్యర్థులతో కలిసి ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అర్బన్ బ్యాంక్ ఎన్నికల్లో ప్రచారము, పార్టీ అభ్యర్థుల విజయానికి చేపట్టాల్సిన అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా అర్బన్ బ్యాంకు ఎన్నికల్లో వెలిచాల రాజేందర్ రావు బలపరుస్తున్న ప్యానల్ అభ్యర్థులకు తన సంపూర్ణ మద్దతు ఇస్తున్నానని ఎమ్మెల్యే ప్రకటించారు. జగిత్యాల నియోజకవర్గం నుంచి తరపున ఇద్దరు అభ్యర్థులను ప్రతిపాదించారు. ప్యానల్ అభ్యర్థులు అత్యధిక మెజార్టీతో గెలుపొందేలా తన శాయా శక్తుల కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. వెలిచాల రాజేందర్ రావు ఒక విజన్ ఉన్న నాయకుడు అని మంచి అభ్యర్థులను ఎంపిక చేశారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. వీరందరిని గెలిపించాల్సిన అవసరం ఉందన్నారు. అర్బన్ బ్యాంకు సభ్యులందరినీ వ్యక్తిగతంగా కలుస్తూ వారి ఓటు మన ప్యానల్ అభ్యర్థులకు వేసేలా అందరం కలిసికట్టుగా ముందుకు వెళ్దామని పేర్కొన్నారు. కరీంనగర్ అర్బన్ బ్యాంకు అభివృద్ధికి దోహదపడదామనీ, రాష్ట్రంలోనే ఒక మంచి పేరు తీసుకొద్దామని పేర్కొన్నారు. జగిత్యాలతో పాటు కరీంనగర్లో అభ్యర్థుల గెలుపునకు వ్యక్తిగతంగా తన శాయాశక్తుల కష్టపడి పని చేస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. జగిత్యాల ఎమ్మెల్యేకు సంజయ్ కుమార్‌కు ప్రత్యేక ధన్యవాదాలు అర్బన్ బ్యాంక్ ఎన్నికల్లో చరిత్ర తిరగరాస్తాం మా ప్యానల్ భారీ మెజార్టీతో విజయం సాధించబోతుంది. కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు కరీంనగర్ అర్బన్ బ్యాంకు ప్యానల్ కోసం ఇద్దరు మున్నూరు కాపుసామాజిక వర్గానికి చెందిన మెరికాల్లాంటి ఇద్దరు యువకులను జగిత్యాల నుంచి ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ప్రతిపాదించడం పట్ల కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు సంతోషం వ్యక్తం చేశారు. కరీంనగర్ ప్యానల్ గెలుపునకు ప్రత్యేకంగా కృషి చేస్తానని ఎమ్మెల్యే చెప్పడం హర్షనీయమన్నారు. అలాగే తమ ప్యానల్‌కు సపోర్టుగా నిలిచినందుకు మరోసారి కృతజ్ఞతలు తెలిపారు. అర్బన్ బ్యాంక్ ఎన్నికల్లో చరిత్రను తిరగరా స్తామనీ, తమ ప్యానల్ అభ్యర్థులు భారీ మెజార్టీతో విజయం సాధించబోతున్నారనీ తెలిపారు. అర్బన్ బ్యాంకు సభ్యులంతా నీతిమంతమైన, నిజాయితీమంతమైన సేవలందించే కొత్త పాలకవర్గానికి పట్టం కట్టేందుకు నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. కరీంనగర్ అర్బన్ బ్యాంకును తెలంగాణ రాష్ట్రంలోనే అత్యుత్తమ బ్యాంకు గా నిలబెడతామని చెప్పడమే కాదు చేసి చూపిస్తామని రాజేందర్ రావు స్పష్టం చేశారు. బ్యాంకు సభ్యులకు ఖాతాదారులకు ఎవరి పనితనం ఏమిటో స్పష్టంగా తెలుసు అనీ, వారు తమ ప్యానల్ అభ్యర్థులను గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. తాను బలపరుస్తున్న ప్యానల్ అభ్యర్థులకు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ సంపూర్ణంగా మద్దతు ప్రకటించడం పట్ల రాజేందర్ రావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే ముందుకొచ్చి స్వయంగా తమ ప్యానెల్ కు మద్దతు ప్రకటించడం తమకు ఎంతో బలాన్ని ఇచ్చిందని రాజేందర్ రావ్ ఆనందం వ్యక్తం చేశారు. నవంబర్ 1న జరిగే అర్బన్ బ్యాంక్ ఎన్నికల్లో ఖాతాదారులు సభ్యులు తమ ప్యానెల్ అభ్యర్థులకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని రాజేందర్రావు కోరారు. ఈ సమావేశంలో వెలిచాల రాజేందర్రావు బలపరుస్తున్న ప్యానల్ అభ్యర్థులు,కాంగ్రెస్‌నాయకులుతదితరులుపాల్గొన్నారు

# సంవత్సరానికి ఒక్కసారి మీరు తాగే పక్షి!



సంగారెడ్డి అక్టోబర్ 24 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.......

భూమి పై ఎన్నో రకాల పక్షులు ఉంటాయి రకరకాల పక్షులు రకరకాల ఆహారంతో మరియు వాటి యొక్క వ్యక్తిగత నక్షత్రాలతో పుట్టినటువంటి పక్షులకు ఒక అవగాహన ఉంటుంది. ఇలాంటి అప్పుడు భూమిపై ఏడాదికి ఒకేసారి మాత్రమే నీరు తాగి చేతకా పక్షి గురించి చాలామందికి తెలియదు. ఈ పక్షి స్వాతి నక్షత్రంలో వచ్చే వాన చినుకులను మాత్రమే తాగుతుంది. వర్షాకాలంలో ఆకాశం నుంచి జాలువారి మొదటి వర్షపు చుక్కను నేరుగా తాగుతుంది. ఇది జీవిత కాలంలో భూమిపై ఉన్న నదులు, కుంటలు, చెరువుల్లో నీటిని ముట్టదు. వీటిని అనంతపురం జిల్లా చాగల్ల జలాశయం వద్ద గుర్తించారు, వర్షాకాలంలో ఆఫ్రికన్ నుంచి భారత్కు వచ్చి వర్షాకాలం ముగిసిన తర్వాత అక్కడికి వెళ్ళిపోతుంది. ఇలాంటి పక్షుల ప్రత్యేకత ఏంటంటే మనుషుల కంటే పక్షులలోని మానవత్వం చాటినట్టు ఉందని తెలియజేస్తుంది. ఇట్లాంటప్పుడు మనుషులు ఏది పడితే అది తినేసి తాగేసి ఉండడం లాగానే పక్షులు కొన్ని మాత్రమే అలాగే ఉంటాయి కానీ స్వాతి నక్షత్రంలో వచ్చి వాన చినుకులను మాత్రమే తాగుతుంది ఈ యొక్క పక్షి. పక్షికి ఉన్నటువంటి తెలివి మానవులకు ఉంటే మానవజాతి ఎంతో గర్వపడుతుందని నిపుణులు తెలుపుతున్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# హేమ చంద్రాపురం గ్రామపంచాయతీలో అక్రమ ఇసుక దందా

- చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్న రెవిన్యూ అధికారులు
- నిత్యం పదుల సంఖ్యలో ట్రాక్టర్లతో ఇసుకతోలకాలు.
- ఎడ్లబండ్లతో. కుప్పలు పోసి ఇసుక దందా నిర్వహణ.
- హద్దు అదుపు లేకుండా పోయిన
- దళారులు. చోద్యం చూస్తున్న గ్రామ సెక్రెటరీ

కొత్తగూడెం ఆర్ సి అక్టోబర్ 24 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. లక్ష్మీదేవిపల్లి మండల కేంద్రంలోని. హేమచంద్రపురం గ్రామపంచాయతీ వాగు నుండి. నిత్యం ఇసుక దందా. నిర్వహిస్తున్న స్థానికేతరులు. ట్రాక్టర్లను లీజుకు తీసుకొని. ఇసుక దోపిడీ చేస్తున్నారు. గ్రామ పంచాయతీ సెక్రెటరీ సమాచారం ఇచ్చిన చూసి సున్నటిగా వ్యవహరిస్తున్నారు. ఇకనైనా ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న. ఇసుక దళారులు పై చర్య తీసుకోవాలని. ట్రాక్టర్లు సీజ్ చేయాలని. లేని పక్షంలో ఉన్నత అధికారులకు. ఫిర్యాదు చేస్తామని. ఆ ప్రాంత ప్రజలు





ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ట్రాక్టర్ల యజమానులపై పిడి యాక్టు కేసులు పెట్టాలని. లేని పక్షంలో జిల్లా కలెక్టర్ ని కలిసి. నివేదిక ఇస్తామని. గతంలో కూడా ఎన్నో. తెలంగాణ పత్రికలో పలు వార్తలు వెలువడిన గాని చర్యలు తీసుకోలేదు. దళారులకు కొమ్ము కాస్తున్న. అధికారుల పై చర్య తీసుకోవాలని. ఇసుక మాఫియాను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని. ఈ ప్రాంత ప్రజలు కోరుకుంటున్నాడు. ఇకనైనా అధికారులు స్పందించి. అక్కడొక ఎంప్లాయ్ ని కాపలాగా పెట్టి. ఇసుక దందాను అరికట్టాలని. వాగులోకి ట్రాక్టర్లు వెళ్లకుండా. జెసిబి తో. ట్రాక్టర్లు తిరగకుండా. గాడి కో ట్టించాలని. ప్రభుత్వ సంపాదనను కాపాడాలని. ఇకనైనా ఇసుక ర్యాంపు పెట్టి. కూపన్స్ ద్వారా. ఇసుక సరఫరా జరిగితే. ప్రభుత్వానికి ఆదాయం వస్తుందని. ఈ ప్రాంత ప్రజలు కోరుకుంటున్నారు. ముఖ్యంగా ఒక మాజీ ప్రజా ప్రతినిధి కనుసన్నగల్లో జరుగుతున్న. ఆ ప్రజా ప్రతినిధి. అధికారులకు ఏది చెప్తే అదే వింటారు తప్ప. విలేకరుల వచ్చి పదే పదే ఫోన్లు చేసిన. స్పందించరు. ఒకవేళ వచ్చినా. ఆ ప్రజా ప్రతినిధి చెప్పగానే వెళ్ళిపోతారు. అంటే ఏ విధంగా ముడుపులు ముడుతున్నాయో. మీరే అర్థం చేసుకోవాలి. ఇలాంటి అధికారుల పై చర్యలు తీసుకోవాలని. కోరుకుంటున్నారు.

# బ్లాక్ స్థాయి క్రీడాపోటీలు ప్రారంభం

తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 24 ధర్మారం

యువకులు సెల్ ఫోన్లు వీడి క్రీడా పోటీల్లో పాల్గొనాలని,మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, ఫిట్ నెస్ ను మెరుగు పరుచుకోవాలని ధర్మారం మార్కెట్ చైర్మన్ లావుడ్య రూప్లా నాయక్ పిలుపునిచ్చారు. భారత ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్స్ అండ్ స్పోర్ట్స్, మై భారత్ పెద్దపల్లి జిల్లా మరియు యువతరంగ్ యూత్ అసోసియేషన్ ధర్మారం ఆధ్వర్యంలో ధర్మారం, ఎలిగేడు మండలాల బ్లాక్ స్థాయి పోటీలను ధర్మారం మండలం నంది మేడారం లోని బాలుర రెసిడెన్షియల్ పాఠశాలలో శుక్రవారం బ్లాక్ స్థాయి క్రీడాపోటీలు ప్రారంబించారు. ఈ సందర్భంగా రూప్లనాయక్ మాట్లాడుతూ క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం పెరుగుతుందని,





విద్యార్థులు సెల్ ఫోన్‌కు దూరంగా ఉండి శారీరకంగా, మానసికంగా ధృడంగా ఉండేందుకు ఏదో ఒక క్రీడను అలవర్చుకోవాలన్నారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ద్వారా క్రీడాకారులకు అవసరమైన వసతులు సమకూరుస్తామని హామీ ఇచ్చారు. బాలురకు వాలీ బాల్, కబడ్డీ, షటిల్ బాడ్మింటన్, చెస్,400 మీటర్ల రన్నింగ్, షాట్పుట్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ప్రవీణ్ కుమార్, జిల్లా యూత్ ఆఫీసర్ రాంబాబు, రెసిడెన్షియల్ పాఠశాల ప్రిన్సిపల్ విద్యాసాగర్, మేడారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ అనుదీప్, యువతరంగ్ యూత్ అధ్యక్షుడు నందవరం సుమన్, యూత్ ప్రతినిధులు బొమ్మగాని సతీష్ కుమార్, జుర్రు సతీష్, మై భారత్ పెద్దపల్లి ఇంచార్జి మహేశ్, పాల్గోన్నారు.

# ఉపాధ్యాయుని సస్పెన్షన్ పై ఎర్రగడ్డ గ్రామ ప్రజల ఆగ్రహం

- ఎంఈఓ కార్యాలయం ముందు విద్యార్థుల తల్లిదండ్రుల ఆందోళన
- తక్షణమే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్.

(తెలంగాణ పత్రిక అక్టోబర్ 24 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

తిరుమలాయపాలెం మండల పరిధిలోని ఎర్రగడ్డ గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు భూక్య కేశ్యాను సస్పెండ్ చేయడాన్ని వ్యతిరేకిస్తూ గ్రామ ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు మండల కేంద్రంలోని ఎంఈఓ కార్యాలయం ఎదుట శుక్రవారం భారీగా నిరసన తెలిపారు.తమ పిల్లల విద్యకు అంకితభావంతో సేవలందిస్తున్న, ఉపాధ్యాయుడిని అకారణంగా సస్పెండ్ చేయడం, అన్యాయ



మని. తల్లిదండ్రులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. భూక్య కేశ్యా సస్పెన్షన్ కారణంగా పాఠశాలలో బోధన పూర్తిగా దెబ్బతిందని, విద్యార్థుల చదువు మధ్యలో ఆగిపోయే పరిస్థితి ఏర్పడిందని వారు పేర్కొన్నారు. తక్షణమే ఉపాధ్యాయుడిని విధుల్లోకి తీసుకోకపోతే, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు మరింత తీవ్రస్థాయిలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు నినాదాలు చేస్తూ ఎంఈఓ కార్యాలయాన్ని ముట్టడించారు.గ్రామ విద్యాభివృద్ధి కోసం కృషి చేసిన ఉపాధ్యాయుడిని ఇలా సస్పెండ్ చేయడం ప్రజలకు నచ్చదని, ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తిరుమల పాలెం మాజీ ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షులు టేకుమట్ల బాబురావు, గద్దల సురేష్, మేడ రామయ్య, మేడ నాగన్న, గోవింద బిక్షం, పాలకుర్తి రమేష్, గోవింద ఉపేందర్, గోవింద నాగరాజు, గుంటేటి మంగయ్య, పసలాది రవి, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ నగర్ 111ప్రభుత్వ భూమిని పరిశీలించిన తాసిహల్దార్ రవిచంద్రారెడ్డి

నర్సంపేట అక్టోబర్ 24 తెలంగాణ పత్రిక

నర్సంపేట లోని ఎన్టీఆర్ నగర్ ప్రభుత్వ భూమిలో ఇండ్లు లేని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ దళితులు ఎన్నో ఏళ్ల నుండి గూడు నీడ కోసం ఎండలో ఎండుతూ వాళ్లను తడుస్తూ జీవనం కొనసాగిస్తున్నారు, వీరికి డిబిఆర్పి పార్టీ మద్దతు తెలుపుతూ ముందడుగు వేస్తూ వస్తుంది, ఎన్టీఆర్ నగర్ 111 ప్రభుత్వ భూమిని పరిశీలించి సత్వరమే సర్వే చేపిస్తానని తాహసిల్దార్ రవిచంద్ర రెడ్డి అన్నారు. దళిత బహుజనుల రాజ్యాధికారం కోసం పోరాటం డిబిఆర్పి వారి ఆధ్వర్యంలో గత ఐదు సంవత్సరాల నుండి ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటూ, గుర్రపు రమాదేవి బైరుభవానిలకు ఎలాంటి పట్టా కాయితాలు లేకున్నా మాపై కేసులు





పెట్టిన కోట్ల చుట్టూ తిరుగుకుంటూ ప్రభుత్వం తోనే నిరంతరం కొట్లాడుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాం, ఇప్పటికైనా అట్టి ప్రభుత్వభూమిని సర్వే చేసి గుడిసెలు వేసుకున్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ దళితులకు పట్టాలు ఇవ్వాలని మనవి చేయుచు న్నాము, ఈ కార్యక్రమములో ఇలిగేటి భాస్కరు అల్లం రాజక్క కొలిపాక వెంకన్న కల్తి వీరస్వామి పడిగే నాగేశ్వర రావు గణిపాక అశోక్ భాగవత సక్రు తెప్ప విజయ పఢిగే రాజేష్ కారం వాసన గడ్డం శరత్ ఎండి రజియా, ఎలిగేటి భాస్కరు కల్తీ వీరస్వామి కొలిపాక వెంకన్న కారం వాసన పడిగే నాగేశ్వరరావు సమ్మక్క మీడియం జ్యోతి అల్లం రాజక్క తేప్ప విజయ సామంతుల మౌనిక కల్తీ రజిని కల్తీ శ్రీలక్ష్మి సవడాల కోమల ముద్దు తోట విజయ నాగవత్ లతా కోడెపాక మొగిలి బాధ వత్ సక్రు గణిపాక అశోకు తదితరులు పాల్గొన్నారు.

# పేదల బంధువు ఆది శ్రీనన్న సహకారం, ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం, పేదింటికల సంపూర్ణం

- మేడిపల్లి మండల కేంద్రంలో మొదటి ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశానికి లబ్ధిదారుకు చీరె-సారె కానుకతో కాంగ్రెస్ శ్రేణులు.

సిరిసిల్ల ప్రతినిధి, అక్టోబర్ 24, తెలంగాణ పత్రిక



మేడిపల్లి మండల కేంద్రంలో నిరుపేద కుటుంబం అయినా బొంగోని మల్లేశం గౌడ్ స్వప్న ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశంలో పాల్గొన్న గ్రామ కాంగ్రెస్ నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు వారు మాట్లాడుతూ!పెద్దలు మన ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సహకారంతో మన రాష్ట్ర కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం తొడ్పాటు తో మేడిపల్లి గ్రామానికి మంజూరు అయినా 47 ఇందిరమ్మ ఇండ్లలో మొదటిగా పూర్తి అయి ఈ రోజు గృహప్రవేశం చేయడం ఎంతో సంతోషం అని తెలిపారు, రాష్ట్రంలో ప్రతి పేదింటి కల నెరవేర్చుటం, పేదోళ్ల జీవితాల్లో వెలుగులు నింపడం కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం అన్నారు.పక్షపాతం లేకుండా కులాలకు, మతాలకు, పార్టీలకు అతీతంగా ప్రతి ఇల్లు లేని పేదవారికి గూడు నిర్మించడం ఆది శ్రీనన్న లక్ష్యం అన్నారు.వారూ పంపిన చీరె-సారె కానుకను లబ్ధి దారులకు అందించారు. అలాగే లబ్ధిదారు స్వప్న మాట్లాడుతూ మా స్వంత ఇంటి కలనెరవేరుతుంది అని కలలో కూడా అనుకోలేదు ఇందుకు నాకు ఇల్లు మంజూరు చేసిన ఎమ్మెల్యే ఆది శ్రీనన్న కు, కాంగ్రెస్ ప్రభుత్వంకి గ్రామ కాంగ్రెస్ నాయకులకు ఋణపడి ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమలో మేడిపల్లి గ్రామ ఇందిరమ్మ కమిటీ సభ్యులు. బలగం రాజేష్, మండల ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజు, మాజీ ఎంపిటిసి దాసరి శంకర్, మార్గం నరసారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు సురేందర్ రెడ్డి, దోనిపాల శంకర్, యూత్ కాంగ్రెస్ సభ్యులు మధుకర్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# అకాల వర్షాల కారణంగా రైతు చేతికి అందిన పంట నీటి పాలు




కోదాడ : అక్టోబర్ 24 (తెలంగాణ పత్రిక)

అకాల వర్షాల కారణంగా చేతికొచ్చిన వరి పంట గాలివానకు కిందపడి నీటమునగడంతో కోదాడ మండలం గణపవరం గ్రామానికి చెందిన రైతు చిన్నపంగు అసానమ్మ హుస్సేన్‌ల 2, ఎకరాల వరి పొలం చేతికి అందిన పంట రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి గాలివానకు కిందపడి నీటమునగడంతో తీవ్ర నష్టం వాటిల్లడంతో ప్రభుత్వం రైతుకు ఆర్థికంగా నష్ట పరిహారం అందించాలని కోరుతున్నారు.

# కాలభైరవ స్వామి గుడిలో ఆకాశదీప మహోత్సవం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 24 తెలంగాణ పత్రిక



ఉప్పల్ హెచ్ఎండీఏ లేఔట్‌లో స్వయంభుగా వెలసిన కాలభైరవ ఆలయంలో అమావాస్య విశేష పూజలు అనంతరము కార్తీక మాస ఆరంభోత్సవాలు ఘనంగా జరిగాయి ఉదయం స్వామివారికి అభిషేకము అర్చన సాయంత్రం స్వామివారికి అర్చన అనంతరము ఆకాశ దీప అలంకరణ కాలభైరవ దేవాలయ అర్చకులు రామకృష్ణ పంతులు ఆధ్వర్యంలో ఆలయ కమిటీ ఇంచార్జ్ పూజల ప్రభాకర్ ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఆలయ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# అభివృద్ధి పక్షాన నిలబడాలి జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చిన ఎమ్మెల్యే జారె



(తెలంగాణ పత్రిక అక్టోబర్ 24 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం కోసం రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఇంచార్జ్ మంత్రి వర్యులు శ్రీమతి ధనసరి సీతక్క (అనసూయ) మరియు రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ లిముహ్వా విజయ్ బాబు తో కలిసి గౌరవ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ విస్తృతంగా ప్రచార కార్యక్రమాల్లో పాల్గొన్నారు ఈ సందర్భంగా జారె ఆదినారాయణ మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ప్రజలకు మేలు చేసే విధానాలతోనే సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం పని చేస్తోందన్నారు జూబ్లీహిల్స్ నియోజక వర్గ ప్రజలు అభివృద్ధి పక్షాన నిలిచి నవీన్ యాదవ్ ఘన విజయంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.

# కీతవారిగూడెం మండలం చేయాలని రిలే నిరాహార దీక్ష



సూర్యాపేట జిల్లా బ్యూరో, (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 24

సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం కీతవారిగూడెం గ్రామాన్ని మండలంగా ప్రకటించాలని ప్రజా కళాకారుడు బాదే నరసయ్య మహిళలతో కలిసి శుక్రవారం రిలే నిరాహార దీక్ష కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన కీతవారిగూడెం గ్రామానికి 15 గ్రామపంచాయతీలు ఉండగా మండలం చేయటానికి అన్ని రకాల అర్హత ఉన్నదని మండలం చేస్తానని వాగ్దానం చేసి ఎన్నికల్లో గెలిచిన తర్వాత మరిచిపోతున్నారని ఈ సమస్య పైన ప్రజా ఉద్యమాన్ని చేపడతారని గ్రామాలలో ధూమ్‌ధామ్ ఆటపాట నిర్వహిస్తూ ప్రజల్ని ఏకం చేసి మండలం సాధనం కోసం పోరాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో సతీష్ రామ ఝాన్సీ లక్ష్మి బుర్రమ రాములమ్మ జానకి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## అమీన్పూర్లో అనధికార భవనం ధ్వంసం



పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 24 తెలంగాణ పత్రిక

అమీన్పూర్ మున్సిపాలిటీ అధికారులు బందంకొమ్ము ప్రాంతంలో సర్వే నం. 343/10లో నిర్మించబడిన అనధికారిక భవనాన్ని ధ్వంసం చేశారు. ఈ చర్య మున్సిపాలిటీ పరిధిలో అనధికారిక నిర్మాణాలపై కొనసాగుతున్న చర్యల భాగంగా తీసుకోబడింది. మున్సిపాలిటీ అధికారులు, నగర ప్రణాళికా అభివృద్ధి మరియు ప్రజా భద్రత కోసం భవన నియమాలను ఉల్లంఘించే వారి పై కఠిన చర్యలు కొనసాగిస్తామని వెల్లడించారు.

## గ్యార్మీ ఉత్సవాలకు హాజరైన రజిత పరమేశ్వర్ రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 24 తెలంగాణ పత్రిక

ఉప్పల్‌లోని విజయపురి కాలనీలో మౌలానా ఇంట్లో జరిగిన గ్యార్మీ ఉత్సవాలకు ఉప్పల్ కార్పొరేటర్ మందముల రజిత పరమేశ్వర్‌రెడ్డి హాజరయ్యారు. ఉప్పల్ డివిజన్‌లోని విజయపురి కాలనీ లో గురువారం రాత్రి మౌలానా ఆధ్వర్యంలో గ్యార్మీ ఉత్సవాలు జరిగాయి. ఈ ఉత్సవాలకు రజిత పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో తుమ్మల దేవి రెడ్డి, సల్ల ప్రభాకర్ రెడ్డి, సుంకు శేఖర్ రెడ్డి, అన్వర్ పాషా ,నాగూర్ పాషా,అఫ్జల్, వాయిద్, బోడిగా మల్లేష్ గౌడ్,మోహన్,ప్రశాంత్ రెడ్డి,శ్రీనివాస్, పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుని సస్పెండ్ చేయాలి

- బాసర ఎంఈఓపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎన్ఎస్ యూఐ నాయకులు

ముధోల్:24అక్టోబర్(తెలంగాణ పత్రిక)



బాసర మండల కేంద్రంలో గత వారం రోజుల క్రితం విద్యార్థిని ఉపాధ్యాయుడు లైంగికంగా వేధిస్తున్న విషయం ఆలస్యంగా వేలుగులోకి వచ్చింది. లైంగికంగా విద్యార్థిని వేధించిన ఉపాధ్యాయుని వెంటనే సస్పెండ్ చేయాలని ఎన్ ఎస్ యూఐ నాయకులు శశికుమార్ శుక్రవారం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థిని ఉపాధ్యాయుడు లైంగికంగా వేధిస్తున్న విషయాన్ని ప్రధానో పాధ్యాయులు(ఎంఈవో)కి పలుమార్లు విన్నవించిన పట్టించుకోలేదని అన్నారు. ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి వెంటనే ఎంఈఓ పై చర్యలు తీసుకునేలా చేస్తామని అన్నారు. విద్య బుద్ధులు నేర్పించాల్సిన ఉపాధ్యాయులు ఇలాంటి పనులు చేయడం సరికాదని పేర్కొన్నారు.

## గూటిలగుట్ట తండాలో వీధి కుక్కల బెడద, పిల్లల భద్రతపై ఆందోళన



సంగారెడ్డి అక్టోబర్ 24 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.

సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలంలోని మాచపల్లి పంచాయతీ గూటీల గుట్ట తండాలో వీధి కుక్కల సంఖ్య విపరీతంగా పెరిగిపోయింది. దీంతో చిన్న పిల్లలు పాఠశాలకు వెళ్లాలని భయపడుతున్నారు. తల్లిదండ్రులు తోడు లేకుంటే పిల్లలు పాఠశాలకు వెళ్లడం లేదు. ఈ సమస్యను అధికారులు వెంటనే పరిష్కరించాలని తండావాసులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఎన్నో రోజుల నుంచి కొండాపూర్ మండలం లోని తాసిల్దార్ కు చెప్పడం జరిగింది కాబట్టి ఎవరూ పట్టించుకోవడంలేదని, ఇలాంటి అప్పుడు పిల్లలు చదువుకునే పరిస్థితి లేదని తల్లిదండ్రులు ఎప్పుడూ తోడుగా ఎలా ఉంటారని, వ్యవసాయ పనుల్లో మునిగిపోయి ప్రొద్దున్నే పోయి సాయంత్రానికి వచ్చి వ్యవసాయదారులు ఈ చిన్న పిల్లల పరిష్కారం ఒకటి వచ్చి పడింది. వీధికిక్కులను మా ఊరి నుంచి తొలగించి మా పిల్లల భవిష్యత్తును కాపాడాలని ఊరువాడా మొత్తం అందరు కోరుతున్నారు.

## పిండిప్రోలు జూనియర్ కళాశాలకు ఒకేషనల్ నూతన భవనాన్ని ఏర్పాటు చేయాలి

- ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలి.పి డి య స్ యు

(తెలంగాణ పత్రిక అక్టోబర్ 24 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

పిండిప్రోలు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఒకేషనల్ కోర్స్ నూతన భవనాన్ని ఏర్పాటు చేయాలని పిడిఎస్యు జిల్లా కార్యదర్శి గోకినపల్లి మస్తాన్ డిమాండ్ చేశారు శుక్రవారం పిడిఎస్యు ఆధ్వర్యంలో పిండి పోల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పిడిఎస్యు సభ్యత్వం కార్యక్రమం నిర్వహించడం జరిగింది జూనియర్ కళాశాలకు ఒకేషనల్ నూతన భవనాన్ని ఏర్పాటు చేయాలి. ఈ సమస్యల మీద పాలేరు ఎమ్మెల్యే పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తక్షణమే స్పందించాలి వారు అన్నారు . సుమారుగా ఆ కళాశాలలో 350 మంది విద్యార్థులు చదువుకుంటుంటే విద్యార్థులకు సరిగా బాత్రూమ్స్ లేక ఇబ్బందులు పడుతుంటే విద్యార్థులకు తాగునీటి సమస్యలు ఉంటే ప్రభుత్వం అధికారులు ఏమి పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వవరిస్తున్నారు వర్షం వస్తే ఆ కళాశాల చెరువు లాగ మారిపోయిన పరిస్థితి అక్కడ ఉంది ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకం అమలు చేయాలి ఈ ప్రభుత్వాలు ఎలాంటి స్పందన లేదు ఖమ్మం జిల్లా ఇంటర్మీడియట్ అధికారి డిఐఓ ఏమి పట్టించుకోకుండా ఆఫీసుల వరకే పరిమితమైన పరిస్థితి



ఖమ్మం జిల్లాలో ఉంది తక్షణమే జూనియర్ కళాశాల లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా పిడిఎస్యు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి గోకినపల్లి మస్తాన్ మాట్లాడుతూ. పి డి ఎస్ యు అనేక పోరాటాలు నిర్వహించడం జరుగుతుంది. దాంట్లో బాగానే పి డి ఎస్ యుసభ్యత్వం నిర్వహించారు విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని హైస్కూల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించకుండా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్నం భోజనం మెనూ ప్రకారం పెట్టకుండా విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు ఉపాధ్యాయులు లేక వెనక ఇబ్బందులు పడుతూ ఉంటే విద్యార్థులు ఉపాధ్యాయుల పోస్టులు భర్తీ చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యంగా శాస్త్రీయ విద్య సాధనకై విద్యార్థి సంఘం పిడిఎస్యు పోరాటాలు నిర్వహిస్తుంటే విద్యార్థి సంఘాన్ని అణచివేయాలని ప్రభుత్వాలు ఎన్ని కుట్రలు చేసిన విద్యార్థి సంఘం కామ్రేడ్ జార్జి రెడ్డిశ్రీపాద శ్రీహరి అమరవీరుల ఆశయాల సాధన కోసం అనేక పోరాటాలు కొనసాగిస్తుంది ఆ నాటినుంచి ఈ నాటిదాకా విద్యారంగ సమస్యల మీద అనేక పోరాటాలు నిర్వహించి విజయాలను సాధించుకోవడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు గడుస్తున్న ఇంతవరకు పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్లు ఫీజు రీయింబర్స్ స్కాలర్షిప్లు విడుదల చేయకుండా ఉన్న పరిస్థితి కనపడతా ఉంది తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేటు కళాశాలలో డిగ్రీ చదువుకుంటున్న విద్యార్థులు సర్టిఫికెట్లు ఇవ్వాలంటే ప్రైవేటు యజమాన్యం ఇబ్బందులకు గురిచేస్తుంది ఈ సమస్యను పరిష్కరించాలని వారు అన్నారు పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్లు ఫీజు రీయింబర్స్ చేయాలి హాస్టల్స్ కి సొంత భవనాలను ఏర్పాటు చేయాలి ఒక్కొక్క ఎమ్మెల్యేలకు రెండు లక్షల 50 వేలు జీతాలు ఇస్తారు కానీ విద్యార్థులకు రావాల్సిన స్కాలర్షిప్లు వేయకుండా పక్కదారి పట్టిస్తున్నారు తక్షణమే విద్యారంగ సమస్యను పరిష్కరించాలని వారన్నారు విద్యారంగ సమస్యలు పరిష్కరించిన యెడల పి డి ఎస్ యు ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు కొనసాగిస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు నాయకులు అజయ్ సాయి వంశి పాల్గొన్నారు.

## ఉమ్మడి మెదక్ డిసిసిబి లో ఉద్యోగాలు

సంగారెడ్డి అక్టోబర్ 24 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.

డిస్ట్రిక్ట్ కో ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ లిమిటెడ్ డిసిసిబిలో స్టాఫ్ అసిస్టెంట్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదలైంది. ఉమ్మడి మెదక్ జిల్లాలో మొత్తం 21 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అర్హులైన అభ్యర్థులు నవంబర్ ఆరులోపు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. తెలంగాణ పౌరులై ఉండి గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుండి ఏదైనా డిగ్రీలో ఉత్తీర్ణత సాధించిన వారు ఈ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఎంపికైన




ప్రక్రియ ఆన్లైన్ పరీక్ష ద్వారా జరుగుతుంది పూర్తి వివరాల కోసం బ్యాంక్ వెబ్సైట్ సంప్రదించవచ్చు. నేటి జనరేషన్ లో ఉద్యోగాలంటనే కరువైనటువంటి ఉద్యోగాలు ఉమ్మడి సంగారెడ్డి మెదక్ జిల్లా లో ఉన్నటువంటి 21 ఉద్యోగ పోస్టులకు దరఖాస్తులు చేసుకొని సత్తా చాటుకోవాలని ఆన్లైన్ ద్వారా ఎగ్జామ్ ను రాసి ఉద్యోగాలు సంపాదించుకోవాలని తెలియ జేయడం జరిగినది. పోటీ ప్రపంచంలో తప్పనిసరిగా పోరాడి గెలవాల్సిన బాధ్యత విద్యార్థులకు ఉంటు ందని అలాంటి వినియోగాన్ని సద్వినియోగం చేసు కోవాలని లేని పక్షంలో ఓడిపోతే గమ్యం చేరే పరిస్థితి ఉండదని గెలిసి సత్తా చాటి నేనున్నాను ఒక ఉద్యోగస్తుడిని అని తెలిపే విధంగా ఉండాలి అని విద్యార్థులు అనుకునే మాటలు.

## మున్సిపల్ కార్మికుల వేతనాల పెంపుదల, పర్మనెంట్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలంటూ మరియు ఇతర సమస్యల పరిష్కారం కై

- బోధన్ మున్సిపల్ కార్యాలయం ముందు టీ యూ సీ ఐ ఆధ్వర్యంలో ధర్నా

తెలంగాణ దినపత్రిక : అక్టోబర్ 24.

బోధన్ పట్టణంలోనిశుక్రవారం నాడు మున్సిపాలిటీ లో పని చేస్తున్న కాంట్రాక్టు/ ఔట్సోర్సింగ్, కార్మికుల వేతనాలను పెంచి ఇవ్వాలని,సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతన చెల్లించాలని, కాంట్రాక్టు/ అవుట్ సోర్సింగ్ కార్మికులను మరియు ఎన్.ఎం.ఆర్ కార్మికులను పర్మినెంట్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని, జనాభా ప్రాతిపదికన కార్మికుల ను నియమించాలంటూ మరియు ఇతర డిమాండ్ల పరిష్కారం కై తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (టి యు సి ఐ) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ధర్నా చేసి బోధన్ మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ గారికి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు బి. మల్లేష్ మాట్లాడుతూ మున్సిపాలిటీలో పనిచేస్తున్న కార్మికులకు ఇచ్చేటటువంటి వేతనాలు అత్యంత




తక్కువగా ఉన్నాయని వాటితో నిత్యావసర సరుకుల కొనుగోలుకు, పిల్లల చదువుల ఫీజులకు ఏమాత్రము సరిపోక అత్యంత దుర్భరంగా జీవనం కొనసాగిస్తు న్నారని కార్మికులకు కనీసం 26 వేల వేతనం చెల్లించాలని, కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ కార్మికులం దరినీ పర్మినెంట్ చేయాలని, ఎన్.ఎం.ఆర్ కార్మికుల ను రెగ్యులరైజేషన్ చేయాలని, 2025 జనాభా ప్రాతిపదికన సిబ్బందిని నియమించాలని, కార్మికుల కు ప్రమాద ఇన్సూరెన్స్ 20 లక్షలు, అంత్యక్రియల ఖర్చులు 20 వేలు ఇవ్వాలని, ఈఎస్ఐ సదుపాయాన్ని నిజామాబాదులో కాకుండా బోధన్ లోనే కల్పించాల ని, కార్మికులకు పనిముట్లు ఇవ్వాలని, ఏజెన్సీ




వ్యవస్థను రద్దు చేసి, నేరుగా మున్సిపల్ నుండే వేతనాలను చెల్లించాలని, సంవత్సరానికి 15 సీఎల్ లను అమలు చేయాలని బి. మల్లేష్ డిమాండ్ చేశారు. లేనియెడల కార్మికులందరితో రాష్ట్రవ్యాప్తం గా పెద్ద ఎత్తున ఆందోళనకు పూనుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (టీయుసిఐ) రాష్ట్ర నాయకులు జే.మక్కయ్య బోధన్ మున్సిపాలిటీ నాయకులు బి. పర్వయ్య, బి. గంగారాం, కె. గంగామణి, జి.రాజు,పి.భూమయ్య శివకుమార్, పోచయ్య, ఎస్.మర్గమ్మ, జి.శంకర్, శ్రీనివాస్, విజయ్ శేఖర్, ప్రభాస్, అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

## కోటగిరిలో కానిస్టేబుల్ ప్రమోద్ ఆత్మకు శాంతి కలగాలని కొవ్వొత్తుల ర్యాలీతో నివాళి

- బీజేపీ రాష్ట్ర నాయకులు పటేల్ ప్రసాద్ డిమాండ్.

కోటగిరి తెలంగాణ పత్రిక అక్టోబర్ 24.

విధినిర్వహణలో ఉన్న సీసీఎస్ కానిస్టేబుల్ ప్రమోద్ ను ఒక రౌడీ షీటర్,గజదొంగ అయిన రియాజ్ అత్యంత కిరాతకంగా కత్తితో పొడిచి చంపటం బాధాకరమని, రియాజ్ ను ఎన్ కౌంటర్ చేసినట్లే సమాజంలోని రియాజ్ లాంటి చీడ పురుగులందరినీ ఎన్‌కౌంటర్ చేస్తే కానిస్టేబుల్ ప్రమోద్ ఆత్మ శాంతి స్తుందని బీజేపీ రాష్ట్ర నాయకులు పటేల్ ప్రసాద్ పేర్కొన్నారు. కానిస్టేబుల్ ప్రమోద్ ఆత్మకు శాంతి కలగాలని కోటగిరి గ్రామస్తుల ఆద్వర్యంలో స్థానిక పోలీస్ స్టేషన్ హనుమాన్ మందిరం నుండి బస్టాండ్ లోని అంబేద్కర్ విగ్రహం వరకు క్యాండిల్ ర్యాలీ నిర్వహిం చారు. ఈ ర్యాలీలో ముఖ్య అతిథిగా పటేల్ ప్రసాద్ మాట్లాడుతూ... కానిస్టేబుల్



ప్రమోద్ ను అతి కిరాతకంగా కత్తితో పొడిచి చంపిన రియాజ్ ను పోలీసులు ఎన్‌కౌంటర్ చేయటం పై హర్షం వ్యక్తం చేశారు. సమాజంలో ఇలాంటి రియాజ్‌లు చాలా మంది నేరాలకు పాల్పుడుతూ, హత్యలు చేస్తూ రౌడీలుగా, గూండాలుగా చలామనీ అవుతున్నారని వారందరినీ ఎన్‌కౌంటర్ చేస్తే కానిస్టేబుల్ ప్రమోద్ ఆత్మకు శాంతి కలుగుతుందన్నారు. అలాగే మేడ్చల్ జిల్లాలో గోరక్షక్ పై కాల్పులు జరిపిన ఎంఐఎం గూండాను సైతం పోలీసులు ఎన్‌కౌంటర్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ



కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు ఏముల నవీన్,నాయకులు గాండ్ల శ్రీనివాస్, సతీష్, అరవింద్, డాన్ రాజు, మామిడి శ్రీనివాస్,హన్మంత్ రావు, శ్రీకాంత్, గంగాధర్, శివశంకర్, హంగర్గ శ్రీకాంత్, నాగెల్లి శ్రీనివాస్, సంతోష్, దుబాస్ మహేష్, మహేష్ రెడ్డి,చిత్తరి సంజు, యాదు,గంగా ప్రసాద్ గౌడ్, రోషన్,నీలి శంకర్, హస్కుల శ్రీకాంత్, దినేష్, నగేష్,రమేష్,కప్ప సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

# మెగా జాబ్ మేళా కోసం ప్రభుత్వ అధికారులతో సన్నాహక సమావేశం

**– సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్**

**సత్తుపల్లి, అక్టోబర్ 24 (తెలంగాణ పత్రిక)**

సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ఆధ్వర్యంలో సత్తుపల్లి సింగరేణి వారి సహకారంతో అక్టోబర్ 26 ఆదివారం సత్తుపల్లి పట్టణం, రాణి సెలెబ్రేషన్స్ ఫంక్షన్ హాల్‌లో ఉదయం 09:00 గంటలకు ప్రారంభం కానున్న మెగా జాబ్ మేళా కార్యక్రమంలో భాగంగా సత్తుపల్లి నియోజక వర్గ అన్ని ప్రభుత్వ శాఖ అధికారులు కూడా ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి అని, ప్రతి ఒక్కరూ వారి సహాయ, సహకారాలు అందించాలని సత్తుపల్లి శాసనసభ్యులు అభివృద్ధి ప్రదాత డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఉచిత వైద్య ప్రదాత టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ కోరారు. తల్లాడ, కల్లూరు, పెనుబల్లి, వేంసూరు, సత్తుపల్లి మండలాల లోని అన్ని గ్రామాల్లో, పట్టణంలో నిరుద్యోగ యువత కు ఈ జాబ్ మేళా గురించి తెలియజేసి, ఉద్యోగుల ఇంటర్వ్యూ అవగాహన కల్పించడానికి ముందుగానే ఏర్పాట్లు చేశామన్నారు. సుమారు 3,000 మంది నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశం కల్పించను



న్నామన్నారు. పదవ తరగతి ఫెయిల్ అయిన విద్యార్థుల నుండి ఇంటర్, డిగ్రీ, డిప్లమా, ఐటిఐ, ఇంజనీరింగ్ చేసిన విద్యార్థులందరికీ ఉద్యోగాలు పొందేందుకు ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాల న్నారు. నిరుద్యోగులు అందరూ పట్టణాల్లో గ్రామాల్లో ఖాళీ ఉండకుండా వారి వారి ప్రావీణ్యం బట్టి ఉద్యోగాలు కల్పించే అవకాశం ఉందన్నారు. అందరు ప్రభుత్వ ఉద్యోగం కోసం మాత్రమే ఎదురు చూడకుండా ప్రైవేట్ సంస్థలు ద్వారా మంచి ఉద్యోగం సాధించుకోవాలి అని యువతకు సూచించారు. సత్తుపల్లి నియోజక వర్గంలో ఎంతో మంది యువత ఉద్యోగం కోసం ఎదురు చూస్తున్నారు అని అందుకోసమే మేము సింగరేణి వారి తో చర్చించి ఈ కార్యక్రమం చెప్పటం అని తెలిపారు. ఒక్క నిరుద్యోగికి ఐనా ఉద్యోగం వస్తే మేము ఎంతో సంతోషిస్తాము అని, వారి కుటుంబం ఎంతో సంతోషఆడుతుంది అని తెలియజేశారు. యువత బంగారు భవిష్యత్తు కోసం సత్తుపల్లి రాణి సెలెబ్రేషన్స్ లో నిర్వహించే జాబ్ మేళా కోసం అన్ని ఏర్పాట్లు చెయ్యటం జరుగుతుంది అని, నిరుద్యోగ యువత కు సమాచారం కోసం ప్రత్యేక కౌంటర్లు ఏర్పాట్లు చెయ్యటం జరుగుతుందని తెలిపారు. ఉదయం నుండి సాయంత్రం వరకు ఇంటర్వ్యూలకు వచ్చిన విద్యార్థులు అందరిని ఇంటర్వ్యూలు చేస్తామ న్నారు. స్కిల్స్‌ని బట్టి కంపెనీవారు ఉద్యోగాలు నియామకం చేస్తారన్నారు. ఐదు మండలాల ఎమ్మార్వోలు, ఎండిఓ లు, వివిధ శాఖ అధికారులు, సత్తుపల్లి కల్లూరు మున్సిపల్ కమిషనర్, కల్లూరు ఏఎస్పీ రఘు, వైరా సీఐ సాగర్, ప్రభుత్వ, ప్రైవేట్ జూనియర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్స్ పాల్గొనను న్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చెన్నకేశవ రావు, చల్లగుండ్ల కృష్ణయ్య, కమల్ పాషా, పసుమర్తి చందర్రావు. బత్తుల భరత్, ఖమ్మంపాటి కాంతారావు, జీవన్ తదితరులు పాల్గొన్నారు. ఈ జాబ్ మేళాకు ఆదివారం ఉదయం బస్టాండ్ సెంటర్ నుండి రాణీ ఫంక్షన్ హాల్కు సత్తుపల్లి ప్రైవేట్ హై స్కూల్స్ వారి బస్సులు ఏర్పాటు చేయాలని రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు అభివృద్ధి ప్రదాత, టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ కోరారు.

## రాజీవ్ పార్కు కృష్ణానగర్ పార్కు అభివృద్ధి కై అధికారులతో కలిసి పర్యటించిన స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 24 తెలంగాణ పత్రిక**

మీర్పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ పరిధిలోని రాజీవ్ పార్కు కృష్ణానగర్ పార్కు అభివృద్ధి విషయమై మరమ్మత్తు పనుల దృష్ట్యా అధికారులతో కలిసి పర్యటించిన స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్. అనంతరం వారు మాట్లాడుతూ రాజీవ్ పార్క్ లో పాడైనటువంటి జిమ్ పరికరాల స్థానంలో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయడం జరిగిందని చెట్ల చుట్టు కూడా ఉన్నటువంటి కొమ్మలు తొలగించి శుభ్రం చేయడం జరిగిందని, పూర్తి పచ్చదనం కళ్ళకు





కనువిందుగా ఉండేలా చర్యలు చేపట్టామని పార్కును పూర్తిగా అభివృద్ధి చేసి స్థానిక ప్రజలకు అన్ని సదుపాయాలతో అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు. రాజీవ్ పార్కు సందర్శన అనంతరం కృష్ణానగర్ పార్కును సందర్శించి బయోవర్సిటీ పార్కు నమూనాలో అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసు కోవాల్సిందిగా కార్పొరేటర్ అధికారులను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ అన్నపూర్ణ, హార్టికల్చర్ ఆఫీసర్ లోకేష్, అశోక్, దేవీరాజ్, దండెం నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆశా కార్యకర్తలకు ఫీల్డ్ లెవల్ కార్యక్రమాల పై అవగాహన

**– ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ జయలక్ష్మి డి ఎం అండ్ హెచ్ ఓ**

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి అక్టోబర్ 24 తెలంగాణ పత్రిక**

జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జయలక్ష్మి ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెంలో ఉన్న ఐదు ప్రాథమిక కేంద్రాల్లో ఉన్న ఆశా కార్యకర్తలకు ఫీల్డ్ లెవల్లో వివిధ కార్యక్రమాలపై అవగాహన కల్పించడం అయినది దీనిలో భాగంగా డాక్టర్ జయలక్ష్మి డి ఎం అండ్ హెచ్ ఓ మాట్లాడుతూ ఎం సి హెచ్ మదర్ అండ్ చైల్డ్ హెల్త్ కార్యక్రమంలో భాగంగా మూడు నెలల లోపు గర్భిణీ స్త్రీల నమోదు తద్వారా హైరిస్క్ గర్భవతులను గుర్తించి ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్ పోయేలా చూడాలని తెలిపారు కొత్త దంపతులకు తాత్కాలిక కుటుంబ నియంత్రణ





పద్ధతులను పాటించేలా ప్రోత్సహించాలన్నారు బిడ్డ పుట్టిన వెంటనే గంటలోపు తల్లిపాలు తాగించడం ఆరు నెలలపాటు తల్లిపాలు మాత్రమే ఇచ్చేలా చూడాలని సకాలంలో శిశువులకు వ్యాధి నిరోధక టీకాలు ఇప్పించేలా చూడాలని పేర్కొన్నారు ఆశా కార్యకర్తలు ఫీల్డ్ లెవెల్‌లో 12రకాల హెల్త్ సర్వీసుల ను అందించేలా చూడాలని తెలిపారు సకాలంలో గ్రామస్థాయిలో విలేజ్ హెల్త్ శానిటేషన్ అండ్ న్యూట్రిషన్ కమిటీ మీటింగ్ నిర్వహించాలన్నారు అలాగే ఎన్సిడి టీబీ ఎన్విపిడిసిపి కార్యక్రమాల పై కూడా వివిధ రకాల అంశాల పై చర్చించడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ మధు వరుణ్ డాక్టర్ పుల్లారెడ్డి డాక్టర్స్ స్పందన సోమల సి హెచ్ ఓ డెమో సెక్షన్ స్టాఫ్ శ్రీనివాసరావు ఈ రమాదేవి డిపరంగిని పాల్గొనడం జరిగినది

# ఘనంగా సోషల్ మీడియా వారియర్ పిడికిటి గోపాల్ చౌదరి జన్మదిన వేడుకలు

**కూకట్‌పల్లి అక్టోబర్ 24 (తెలంగాణ పత్రిక)**

కూకట్‌పల్లి నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు, సోషల్ మీడియా వారియర్ పిడికిటి గోపాల్ చౌదరి జన్మదిన వేడుకలు శుక్రవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. టిపిసిసి ఉపాధ్యక్షుడు, నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ గోపాల్ చౌదరిని ఆశీర్వదించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ, పార్టీలో కష్టపడే



నాయకులకు కార్యకర్తలకు సముచిత స్థానం కల్పిస్తామని స్పష్టం చేశారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని తిరుగులేని శక్తిలా బలోపేతం చేయడానికి సోషల్ మీడియా ద్వారా పిడికిటి గోపాల్ చౌదరి విశేషంగా సేవలందిస్తున్నారని అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఫణికుమార్, చలసాని నలిని కాంత్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఎం.లక్ష్మయ్య, రాజు ముదిరాజ్, కిట్టు, శ్రవణ్, కళ్యాణ్, కామినేని శ్రీనివాస్, ఆల్విన్ సునీల్, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బెస్ట్ అవైలబుల్ స్కీం నిధులు 220కోట్లు వెంటనే విడుదల చేయాలి -ఏఐపీఎస్ యు

**– విద్యారంగాన్ని పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం-ఏఐపీఎస్ యు**

**– విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం-ఏఐపీఎస్ యు**

**తెలంగాణ దినపత్రిక : అక్టోబర్ 24.**

బోధన్ పట్టణ కేంద్రం లోని పి ఆర్ టి యు భవన్ లో ఏఐపీఎస్ యు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ శుక్రవారం రోజున నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐపీఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు బోడ.అనిల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగ పెండింగ్ లో ఉన్న బెస్ట్ అవైలబుల్ స్కీం నిధులు విడుదల చెయ్యక పోవడం తో విద్యార్థులు, విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు సైతం రోడ్డు ఎక్కే పరిస్థితికి తీసుకొచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం.




తెలంగాణా రాష్ట్ర వ్యాప్తంగా 237 స్కూల్ లలో ,220 కొట్లు పెండింగ్ నిధులు మంజూరు చేయాలని అన్నారు.లేక పోతే భవిష్యత్తులో ప్రజా ప్రతి నిదుల ఇండ్ల ముట్టాడి చేయాల్సి ఉంటుందని అన్నారు. అదేవిధంగా నాలుగు సంవత్సరాల నుండి పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్స్, ఫీజు రియంబర్స్మెంట్స్ తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. శిథిలావస్థలో ఉన్న సంక్షేమ హాస్టల్ లకు పక్క భవనాలు నిర్మించి, విద్యార్థులకు మెస్ ,కాస్మోటిక్ చార్జీలను విడుదల చేయాలని, విద్యార్థినిలకు సానిటరీ నాప్కిన్స్ ప్రభుత్వమే ఉచితంగా అందించాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు కావస్తున్నప్పటికి, విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడం సిగ్గుచేటుఅని అన్నారు. అసెంబ్లీలో విద్యారంగ సమస్యల గురించి ఇప్పటివరకు చర్చించ కపోవడం కాంగ్రెస్కు విద్యారంగం పట్ల చిత్తశుద్ధి ఏ విధంగా ఉందో అర్థం అవుతుంది. ప్రభుత్వం ఇప్పటికైనా మొద్దు నిద్ర లేచి విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐపీఎస్ యు ,జిల్లా అధ్యక్షులు సాయికుమార్, ఉపాధ్యక్షులు గోపాల్ సింగ్ ఠాగూర్, నాయకులు యశ్వంత్, సూర్య పాల్ తదితరులు పాల్గొన్నారు.

## కేటీపీఎస్ ఉద్యోగి కొల్లు బాలకృష్ణారెడ్డి నూతన గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల



**కొత్తగూడెం ఆర్ సి అక్టోబర్ 24 (తెలంగాణ పత్రిక )**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కేటీపీఎస్ ఉద్యోగి,పాల్వంచ మండలం, నారాయణరావుపేట, నివాసి,కొల్లు బాలకృష్ణారెడ్డి, స్థానిక,బసవతారక కాలనీ లో, నూతన గృహాన్ని నిర్మించారు. శుక్రవారం నూతన గృహప్రవేశ వేడుకలు సందర్భంగా,రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, పాల్గొన్నారు.ఈ సందర్భంగా,కొత్వాల,బాలకృష్ణారెడ్డి, దంపతులను శాలువాతో సత్కరించారు,ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న గౌడ్,కలగట్ల నాగిరెడ్డి,జాలే కరుణాకర్ రెడ్డి, భద్రా చలం డిప్యూటీ తహసిల్దార్ రాజు,కేటీపీఎస్ చీఫ్ కెమిస్ట్ గిరిధర్, కేటీపీఎస్ కెమిస్ట్ లు తదితరులు పాల్గొన్నారు.

## శత వసంతాల ముగింపు వార్షికోత్సవాలను జయప్రదం చేయండి

**– సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె, సాబీర్ పాషా**



**కొత్తగూడెం ఆర్ సి అక్టోబర్ 24 (తెలంగాణ పత్రిక )**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 26న జరగనున్న సిపిఐ శత వసంతాల ముగింపు వార్షికోత్సావాల సందర్భంగా ఖమ్మం నగరంలో జరిగే బహిరంగ సభకు సంబంధించి జనసమీకరణ, నిధి వసూళ్ల లక్ష్యాలను, అదేవిధంగా సభ్యత్వ నమోదు, చేర్పింపు లక్ష్యాలను పరిపూర్తి చేయడంతోపాటు రాష్ట్ర, జిల్లా స్థాయి జీప్ జాతా కార్యక్రమాలను జయప్రదం చేయాలని, ముగింపు ఉత్సావాల సందర్భంగా అన్ని మండల, గ్రామ కేంద్రాల్లో ఉత్సావాలను ఘనంగా నిర్వహించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా పిలుపునిచ్చారు. శుక్రవారం చంద్రుగొండ, పాల్వంచ మండలాల కౌన్సిల్ సమావేశాల్లో పాల్గొని పార్టీ శ్రేణులకు అయన దిశానిర్దేశం చేశారు.

# వరి కొనుగోలు కేంద్రము ప్రారంభం.



**భిక్నూర్, అక్టోబర్ 24, (తెలంగాణ పత్రిక )**

భిక్నూర్ మండలం కంచర్ల గ్రామంలో మహిళా సమైక్య ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రం కంచర్ల గ్రామంలో ఈరోజు మండల సమైక్య అధ్యక్షురాలు కుమ్మరి రాజమణి ప్రారంభించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏ గ్రేడ్ ధర,? 2389 రూపాయలు, బి గ్రేడ్ ధర ? 2369 రూపాయలు ధరతో కొనుగోలు చేస్తమని తెలిపారు, గ్రామ సమాఖ్య అధ్యక్షురాలు పెంజర్ల లక్ష్మి, సిసి భానుచందర్, రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు,భిక్నూర్ మండలంలో మహిళా సమైక్య ద్వారా వరి కొనుగోలు కేంద్రాలు గతంలో ఈ విధంగా రెండు ఉండేవి1, పెద్దమల్లారెడ్డి,2, మల్లుపల్లి. నూతనంగా కంచర్ల గ్రామంలో ఈసంవత్సరం వరి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది అని ఈ సందర్భంగా తెలిపారు, మహిళా సంఘాలను బలోపేతం చేయడానికి వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి వాటి ద్వారా మహిళా సంఘాలకు ఒక క్వింటాల్కి 32 రూపాయలు లాభంతో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది అని ఏపియం సాయిలు తెలిపారు.

## భిక్కనూరుమండల సమైక్య సమావేము

**భిక్నూర్ , అక్టోబర్ 24, (తెలంగాణ పత్రిక)**



భిక్నూర్ మండల కేంద్రంలో మండల సమైక్య భవనంలో మండలంలోని వివిధ గ్రామాల మహిళా సమైక్య అధ్యక్షులుతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది, ఈ సమావేశం మండల సమాఖ్య అధ్యక్షురాలు కుమ్మరి రాజమణి అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది, ఈ సమావేశంలో మండల సమైక్య లావాదేవీలు, సిఐఎఫ్ రుణాలు మంజూరు, సంఘం బలోపేతం, నూతన ఎస్ హెచ్ జి, ల ఏర్పాటు, వృద్దుల సంఘాలు ఏర్పాటు, దివ్యాంగుల సంఘాల ఏర్పాటు మరియు బ్యాంకు లింకేజీ, శ్రీ నిధి,ఎన్ పి ఏ రికవరీ, జీవనోపాదుల నైపుణ్యం శిక్షణలు,ఆరోగ్యం పోషణ, విద్య దివ్యాంగుల సెంటర్, ఇందిరమ్మ ఇండ్లకు ఋణం, పీఎం ఎఫ్ ఎం ఈ, పీఎం ఈజిపి, మహిళా శక్తి కార్యక్రమాలపై చర్చించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏపిఎం సాయిలు, సీసీలు, సిబ్బంది పాల్గొన్నారు.

## సంగారెడ్డి జాతీయ రహదారిపై పేరుకుపోయిన మట్టి తొలగింపు వాహనదారులకు ఊరట



సంగారెడ్డి అక్టోబర్ 24 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి....

సంగారెడ్డి పట్టణంలోని జాతీయ రహదారి సర్వీస్ రోడ్డు 20 పేరకపోయిన మట్టిని జాతీయ రహదారి సిబ్బంది తొలగించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా రోడ్డుకు ఇరువైపులా మట్టి చేరి వాహనదారులు, మరియు పాదాచార్లకు ఇబ్బందులు స్పందించిన సిబ్బంది మట్టిని తొలగించడంతో వాహనదారులు, పాదాచార్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నోసార్లు ఉన్నతా ధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేకుండా ప్రస్తుతం ఎండలు కొట్టడంతో ఉన్నటువంటి మట్టిని శుభ్రం చేయడంతో తీరికపోయినటువంటి మట్టి సర్వీస్ రోడ్డు శుభ్రమైనది కాబట్టి అందరూ కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి పనులు సక్రమంగా గవర్నమెంట్ చేసినట్లయితే గవర్నమెంట్‌కు ప్రత్యేకమైన కృతజ్ఞతలు ప్రజలందరూ తెలుపుతారని నమ్మకమైన ప్రభుత్వానికి నమ్మకమైన పనులు చేస్తే అందరూ అభినందిస్తారని ప్రజలు నమ్ముతున్నారు.

## చెట్లను పెంచుదాం పర్యావరణాన్ని పరిరక్షిద్దాం



నర్సంపేట/దుగ్గొండి అక్టోబర్ 24 తెలంగాణ పత్రిక

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దుగ్గొండి నందు స్వచ్ఛపక్ వాడాలో భాగంగా పచ్చదనం అభివృద్ధి చేయడానికి మొక్కలు పెంపకంలో సమాజ భాగస్వామ్యం కల్పించడానికి స్థానిక ఎస్ హెచ్ ఓ పాఠశాలను సందర్శించి విద్యార్థినీ విద్యార్థులకు పచ్చదనం ప్రాముఖ్యత పరిసరాల ప్రాముఖ్యత వ్యక్తిగత పరిశుభ్రత వంటి అంశాల పట్ల తగు జాగరుగత ఉండాలని విద్యార్థిని విద్యార్థులకు సూచించడం జరిగింది అలాగే పాఠశాల ప్రాంగణంలో పాఠశాల కాంపౌండ్ ప్రక్కన మొక్కలు నాటడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఏ రామస్వామి ఎన్జీసీ ఇంచార్జ్ కిరణ్ కుమార్ ఉపాధ్యాయ బృందం సుశీల విజయలక్ష్మి సంధ్యారాణి రజిని అహ్మద్ జుమ్మీలాల్ మహేష్ శ్రీనివాస్ సునీత తదితరులు పాల్గొనడం జరిగింది.

## నిరుద్యోగులు జాబ్ మేళా ను సద్వినియోగం చేసుకోవాలి

– కీసర సామ



మోతె అక్టోబర్ 24 తెలంగాణ పత్రిక

శుక్రవారం నిరుద్యోగ యువతీ యువకులు మెగా జాబ్ మేళా ను సద్వినియోగం చేసుకోవాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి సీనియర్ నాయకులు సామ చిన్న వెంకట్ రెడ్డి ఒక ప్రకటన లొ తెలిపారు రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ మంత్రి నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి కోదాడ శాసనసభ్యులు నలమాద పద్మావతి రెడ్డి లు ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళా సింగరేణి కాలారీస్ కంపెనీ లిమిటెడ్. తెలంగాణ డిజిటల్ ఎంప్లాయిస్ ఎక్సెంజ్ సహకారం తో గ్రామీణ ప్రాంతం లో ఎలాంటి ఉపాధి లేకుండా నిరుద్యోగంతో కొట్టు మిట్టడుతున్న వారికి అండగా నిలవాలనే సంకల్పం తో జిల్లా వ్యాప్తంగ అర్హత కలిగిన ప్రతి ఒక్కరు ఉపాధి కోసం అక్టోబర్ 25 న హుజూర్ నగర్ టౌన్ లో జరిగే మెగా జాబ్ మేళా కు హాజరు కావాలని నిరుద్యోగులకు అంది వచ్చిన ఈ సదావకాశం ఉపయోగించు కోవాలని కోరారు.

# ప్రజలకు సకాలంలో, సమర్ధవంతమైన వైద్య సేవలు అందించాలి

– జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి అక్టోబర్ 24 తెలంగాణ పత్రిక

ప్రజలకు సకాలంలో, సమర్ధవంతమైన వైద్య సేవలు అందించాలన్నారు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్. జిల్లా వ్యాప్తంగా నవంబర్ 1 నుండి 7 వరకు జరగనున్న జాతీయ ఆరోగ్య మిషన్ ఎన్ హెచ్ ఎన్ కార్యక్రమానికి సంబంధించి, కేంద్ర జాతీయ ఆరోగ్య మిషన్ బృందం జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో, ముందస్తు ఏర్పాట్లను ఆరోగ్య కేంద్రాల స్థితిగతులను స్వయంగా పరిశీలించేందుకు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ శుక్రవారం పలు ఆరోగ్య కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రేగళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, చాతకొండ పల్లె దవాఖాన ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలను సందర్శించారు. ఆయా కేంద్రాలలో వైద్య సిబ్బంది హాజరు, ఔషధ నిల్వలు, శుభ్రత, శానిటేషన్, టీకా కార్యక్రమాల పురోగతి, గర్భిణీ స్త్రీలు శిశువులకు అందిస్తున్న సేవలను సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రసూతి గది, ఔషధ నిల్వ గది, ఔషధ నిల్వల పట్టిక, ల్యాబ్, అవుట్‌పేషెంట్ విభాగం, శానిటేషన్ విభాగం,



పేషెంట్ వేటింగ్ హాల్స్ సవివరంగా పరిశీలించారు. ఆరోగ్య కేంద్రాల ప్రాంగణాలు పరిశుభ్రంగా ఉంచి, రోగులకు అవసరమైన అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని ఏరియా ఆసుపత్రులు, బస్తీ దవాఖానాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఆయుష్మాన్ కేంద్రాలలో అవసరమైన సదుపాయాలు పూర్తిగా సిద్ధంగా ఉండేలా చర్యలు తీసుకోవాలి. కేంద్ర జాతీయ ఆరోగ్య మిషన్ బృందం పర్యటనకు ముందు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి, అని సూచించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో ప్రతి ఆరోగ్య కేంద్రం సమర్ధవంతంగా పనిచేయాలని, వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలని ఆయన సూచించారు. పేద మరియు మధ్యతరగతి కుటుంబాలు ప్రభుత్వ ఆరోగ్య పథకాల ప్రయోజనాలు పొందేలా గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఆసుపత్రి ప్రాంగణాల్లో శుభ్రత, పచ్చదనం మరియు పర్యావరణ పరిరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, బయో వ్యర్థాల నిర్వహణలో నిర్లక్ష్యం జరగకూడదని కలెక్టర్ హెచ్చరించారు. జిల్లాలో ఆరోగ్య సేవల నాణ్యతను పెంపొందించడం తమ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ప్రతి వైద్యుడు, సిబ్బంది రోగులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, రోగులకు అవసరమైన సేవలు సమయానికి అందేలా చర్యలు కొనసాగించాలన్నారు. కేంద్ర జాతీయ ఆరోగ్య మిషన్ బృందం పర్యటన విజయవంతం కావడానికి అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని, జిల్లా ఆరోగ్య శాఖ అధికారులు వైద్య సిబ్బంది ముందస్తుగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జయలక్ష్మి, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య పాఠశాలను సీజ్ చేసే విషయంలో అధికారులు వెనక్కి తగ్గడానికి కారణం

– రాజకీయ కోణమా లోపాయికారి ఒప్పందమా
– చిన్నారి,విద్యార్థుల ప్రాణాలు అంటే లెక్క లేదా
– ఎవరి లాభాల కోసం ఈ కాలయాపన

ఇబ్రహీంపట్నం అక్టోబర్ 24 (తెలంగాణ పత్రిక)

శ్రీ చైతన్య పాఠశాలను సీజ్ చేసే విషయంలో విద్యాశాఖ అధికారులు వెనక్కి తగ్గారు. దీనికి కారణం ఏమిటని స్థానిక ప్రజలు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపల్ పరిధిలోని శ్రీ చైతన్య పాఠశాలను పెట్రోల్ బంక్ పక్కనే ఉన్నందున వెంటనే కాళీ చేయాలని స్థానిక ప్రజలు మండిపడుతున్నారు. ప్రభుత్వ జీవో ఎం.ఎస్. నెంబర్ 145/1997-98 అక్ట్ ప్రకారం ఫైర్ ఎన్.ఓ.సి లేకుండా నడుపుతున్న పాఠశాలకు అనుకోని అగ్ని ప్రమాదం జరిగితే వందలాది మంది చిన్నారి విద్యార్థుల ప్రాణాలు గాలిలో కలిసే అవకాశం ఉందని ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ పాఠశాలను వెంటనే ఖాళీ చేయాలని స్థానిక ప్రజలు మండిపడుతున్నారు. అధికారులు మాత్రం శ్రీ చైతన్య పాఠశాల పై చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు.





ఇది రాజకీయ కోణమా లేక లోపాయికారి ఒప్పందమా అని పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇబ్రహీంపట్నంలో ధనార్జినే ధ్యేయంగా పాఠశాలను నడుపుతూ దాదాపు 1500 మంది విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న శ్రీ చైతన్య పాఠశాలపై ప్రభుత్వ విద్యాశాఖ అధికారులు మాత్రం అనేక ఫిర్యాదులు వచ్చిన ఏమాత్రం తమకు పట్టనట్లుగా ప్రైవేటు పాఠశాలలకు తాము వత్తాసుగా పనిచేస్తున్నట్లు వ్యవహరించడం పలు అనుమానాలకు దారితీస్తుంది. ఏదైనా ప్రమాదం జరిగితే తప్ప ప్రభుత్వ అధికారుల పనితీరులో చలనం రాదా..! ప్రమాదం జరిగిన తర్వాత ఆగమేఘాలపై చేతులు కాలినాక ఆకులు పట్టుకున్నట్లు వ్యవహరిస్తే లాభం ఏమిటి ఎవరి లాభం కోసం ఈ కాలయాపన అనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. అగ్ని ప్రమాదాలు ఎప్పుడు ఎలా సంభవిస్తాయో ఎవరు ఊహించ లేము దానికి ఉదాహరణ గురువారం ఉదయం రాష్ట్ర వ్యాప్తంగా సంచలనంగా మారిన బెంగళూరు బస్సు ప్రమాదంలో 19 మంది మృతి చెందడం,మిగతా వారు తీవ్ర గాయాలతో ఆసుపత్రి పాలు అవ్వడం తెలిసిందే. ఇప్పటికైనా సరే అధికారులు పాఠశాలను సీజ్ చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# గన్ కల్చర్ ప్రోత్సహిస్తున్న ఎంఐఎంను నిషేదించాలి

– ఆపార్టీ కనుసన్నుల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం
– గోరక్షకుడిపై దాడి ముమ్మాటికి హిందుత్వం మీదనే
– చర్యలకై కలెక్టరేటు ఎదుట బిజెపి నిరసన

పెద్దపల్లి,ప్రతినిధి అక్టోబర్ 24 (తెలంగాణ పత్రిక)

ప్రశాంతంగా ఉన్న తెలంగాణా రాష్ట్రంలో గన్ కల్చరును ప్రోత్సహిస్తున్న ఎంఐఎం పార్టీని నిషేదించాలని భారతీయ జనతా పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. మేడ్చల్ జిల్లా ఘట్ కేసర్ పరిధిలోని పోచారం వద్ద గోరక్షక్ ప్రశాంత్ పై ఎంఐఎం నాయకుడు ఇబ్రహీం తుపాకితో కాల్పులు జరపడాన్ని తీవ్రంగా ఖండించారు. ఘటనను నిరసిస్తూ శుక్రవారం పెద్దపల్లి కలెక్టరేటు ఎదుట నిరసన చేపట్టారు. అనంతరం బిజెపి రాష్ట్ర నాయకుడు నల్లా మనోహరరెడ్డితో కలిసి జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె సదానందం మాట్లాడుతూ, గోరక్షకులపై దాడులు చేయడం ప్రజాస్వామ్యానికి వ్యతిరేకమని గోమాత రక్షణకోసం కృషిచేస్తున్న



ప్రశాంత్‌పై జరిగిన దాడి కేవలం వ్యక్తిపై కాదని హిందుత్వ విలువలపై జరిగిన దాడిగా అభివర్ణించారు. ఈ ఘటనలపై కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత హిందూ దేవాలయాలపైన, దేవుళ్లపైన, గోరక్షకులపైన గోహంతకుల ఆగడాలు పెరిగిపోయాయని, ఎంఐఎం రజాకార్ల అజెండాను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం బానిసత్వం చేస్తొందని విమర్శించారు. ఎంఐఎం మతోన్మాదమూకల స్వైరవిహారం విపరీతంగా పెరిగిపోయిందన్న ఆయన బీఆర్ఎస్ పార్టీ మౌనంగా ఉండి మద్దతు తెల్పడం సిగ్గుచేటని ఆగ్రహం వ్యక్తం చేశారు. అమాయక ప్రజలపై, అధికార యంత్రాంగంపై, చివరికి రక్షణ కల్పించే పోలీసులగుండెల్లో ఎంఐఎం గూండాలు కోరలు దింపుతున్నా కాంగ్రెస్ సర్కారు చోద్యం చూస్తోందని, ఆపార్టీ చేతకానితనానికి ఇది నిదర్శనమని స్పష్టం చేశారు. గోరక్షకులపై దాడిచేసిన నిందితులను వెంటనే అరెస్టుచేసి మరణశిక్ష అమలుచేయాలని సదానందం అల్టిమేటం ఇచ్చారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టరుకు వినతిపత్రం సమర్పించారు. ఈ నిరసనలోరాష్ట్ర నాయకులు నల్లా మనోహరరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షురాలు నిర్మల, సీనియర్ నాయకులు పర్శ సమ్మయ్య, అక్కెపల్లి క్రాంతి, బెజ్జంకి దిలీప్ కుమార్, శివంగారి సతీష్, అమరగాని ప్రదీప్ కుమార్, మాహేందర్ యాదవ్, వెంకటకృష్ణ, మిట్టపల్లి ప్రవీణ్, చాతరాజు రమేష్, బండ కరుణాకర్, మోర మనోహర్, ముస్త్యాల సంతోష్, అమిరిశెట్టి రమేష్, జెట్టి రాజు, నూనెటి వెంకటేష్, సోడబాబు తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ప్రజలు బస్తీల అభివృద్ధి కోరుకుంటున్నారు : వడ్డేపల్లి

కూకట్‌పల్లి అక్టోబర్ 24 (తెలంగాణ పత్రిక)

జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కమలం పువ్వు గుర్తుపై ఓటేయడం ద్వారా ప్రజల అభివృద్ధి, పారదర్శక పాలన, ప్రజా సంక్షేమం సాధ్యమవుతుందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు అన్నారు. బోరబండ డివిజన్‌లోని సైట్-3, పెద్దమ్మనగర్, అంబేద్కర్ నగర్ తదితర ప్రాంతాల్లో శుక్రవారం వడ్డేపల్లి రాజేశ్వరరావు ప్రచారానికి వెళ్ళగా ప్రజలు ఉత్సాహంగా స్వాగతం పలికారు. రాజేశ్వరరావు ప్రజలతో మమేకమై వారి సమస్యలను ఆరా తీశారు. ప్రజల ఆశయాలను నెరవేర్చగల నాయకుడు లంకల దీపక్ రెడ్డే అని చెప్పారు. కేంద్రంలో ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలో దేశవ్యాప్తంగా అభివృద్ధి జరుగుతోందన్నారు. తెలంగాణలో బిజెపిని గెలిపిస్తే ప్రజలకు మంచి పాలన అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు దాసరి శంకర్ రెడ్డి, సురేందర్ రెడ్డి, రమేష్, ఎస్సీ మోర్చా అసెంబ్లీ కన్వీనర్ చిన్న (దేవ సహాయం) మహిళా నాయకులు శివరంజని,



సులోచన, వరలక్ష్మి కూకట్ పల్లి డివిజన్ నాయకులు అనంత నాగరాజు, దుర్గ ప్రసాద్ రావు, బోరబండ డివిజన్ స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పామాయిల్ సాగుకు రైతులు ముందుకు రావాలి

**– మండల ఉద్యానవన విస్తరణ అధికారి బి.రాము**

పెద్దపల్లి, జిల్లా ఆర్సి అక్టోబర్ 24 (తెలంగాణ పత్రిక)





పెద్దపల్లి మండలంలోని సబితం గట్టుసింగారం గ్రామ శివారులలో దుర్గంపూడి రవీందర్ రెడ్డి సాగు చేస్తున్నటువంటి సీతాఫల్, అల్లనేరేడు,జామ,నిమ్మ, దుర్గంపూడి కమలాకర్ రెడ్డి 4 వ సంవత్సరం పామాయిల్ చేస్తున్నావంటి 7.20 ఎకరాల పామాయిల్ తోటలను పరిశీలిచారు.పామాయిల్ సాగు చేసే రైతులు యాజమాన్య పద్ధతులు పాటించాలని మండల ఉద్యానవన విస్తరణ అధికారి బి. రాము అన్నారు.ముఖ్యంగా పామాయిల్ పీచు వేరు వ్యవస్థ వేర్లు పైపైనే ఉంటాయి. మొక్క నాటిన మొదటి సంవత్సరం నుండి ఒక మీటరు రెండో సంవత్సరం రెండు మీటర్లు,మూడో సంవత్సరం మూడు మీటర్లు ఎడం వదిలి అంతర కృషితో పాటు అంతర పంటలు సాగు చేసుకోవాలని అన్నారు కొత్తగా నాటిన మొక్కల చుట్టూ జనుము, జీలుగా,పెసర, అపరాలను అయిదు నుండి ఆరు వరుసలుగా విత్తనం నాటుకోవాలని అన్నారు.దీనితో తేమ ఆరిపోకుండా ఉంటుంది అని అన్నారు. వీటిని పూత సమయంలో భూమిలో వేయడం వలన సేంద్రియ పదార్థం పెరుగుతుందని నాటిన తర్వాత 14 నుండి 18 నెలల వరకు ఎలాంటి పొత్తులు (ఆడ,మగ పూల గుత్తులు)ఉండకుండా తొలగించాలని ప్రతి రోజు ప్రతి మొక్కకి 200-400 లీటర్ల పై బడి మొక్క వయస్సు బట్టి నీరు అందించాలని రెండున్నర లేదా మూడు సంవత్సరాల వయస్సు గల తోటలలో పరపరాగ సంపర్కానికి ఇలాడోబియస్ కెమెరూనికస్ అనే వీవిల్స్ ని వదలాలని కాపు కొచ్చిన తోటల్లో ముదురు తోటల్లో గెలలు కోసిన వెంటనే ఆకులను ముక్కలుగా చేసి చెట్ల చుట్టూ వేయాలని దీనివల్ల ఆకులు మంచిగా వేపుగా భూమిలో కలుస్తాయని మట్టిలో చాప్ కట్టర్ సాయంతో కత్తిరించి చెట్టు చుట్టూ వేయాలని పక్వానికి వచ్చిన గెలలను మాత్రమే కోయాలని పామాయిల్ తోటల్లో ఎప్పుడు తేమ ఉండే విధంగా చేసుకోవాలని నీరును బిందు సేద్య పద్దతిలో మైక్రో జెట్స్ తో అందించాలని ఎరువులను బిందు సేద్య పద్ధతి ( ఫర్టిగేషన్) ద్వారా నీరందించాలి. ముఖ్యంగా బిందుసేద్యం ఎప్పటికప్పుడు వారం లేదా పది రోజులకు ఒక సారి లోపల ఉండే (మెష్) జాలి లను శుభ్రంగా ఉంచుకోవడం వలన మొక్కలకి లేటరల్ పైపుల ద్వారా చెట్టు చెట్టు కి సమానంగా నీరు అందియాలని అన్నారు. పామాయిల్ సాగు చేసే ఆసక్తిగల రైతులు పట్టాదారు పుస్తకం, ఆధార్ కార్డు,బ్యాంక్ ఖాతా జిరాక్స్,ఒక ఫొటోతో పాటు మీకు ఏదైనా ఉద్యానవన శాఖ సబ్సిడీ ల సమాచారం కోసం బి.రాము ఈ సెల్ నెంబర్ ను 8919896772 సంప్రదించలన్నారు.ఈ కార్యక్రమంలో వారితో పాటు రైతులు దుర్గంపూడి కమలాకర్ రెడ్డి, శ్రీనివాస రెడ్డి,రాజేందర్, శంకర్,మహేష్, తిరుమల ఫీల్డ్ ఆఫీసర్ అరవింద్ రైతులు ఉన్నారు.

# ఎరువుల తయారీని సమర్థవంతంగా నిర్వహించాలి

**– వ్యర్థాలను దహనం చేయవద్దు.**

**– దుబ్బాక మున్సిపల్ కమిషనర్ కె.రమేష్ కుమార్.**

దుబ్బాక, అక్టోబర్ 24 (తెలంగాణ పత్రిక):



డంప్ యార్డ్, డిఆర్సిసి కేంద్రాలలో నిల్వ ఉంచిన తడి, పొడి చెత్తను ఎప్పటికప్పుడు వేరు చేసి, తడి చెత్త, వ్యర్థాల నుంచి చేపట్టే సేంద్రీయ ఎరువుల తయారీ ప్రక్రియను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని దుబ్బాక మున్సిపల్ కమిషనర్ కె.రమేష్ కుమార్ సిబ్బందికి సూచించారు. శుక్రవారం దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని లచ్చపేట డంపు యార్డు మరియు డీఆర్సీసీ కేంద్రాన్ని ఆయన సిబ్బందితో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా తడి చెత్తతో తయారుచేసిన సేంద్రియ ఎరువులను పరిశీలించారు. డంపు యార్డ్ లో వ్యర్థాలను దహనం చేయవద్దని సిబ్బందికి సూచించారు. అనంతరం ధర్మాజీపేట ఏడవ వార్డులోని అంగన్వాడీ కేంద్రాన్ని, నూతనంగా నిర్మించిన ఆరోగ్య ఉప కేంద్రాన్ని పరిశీలించారు. ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు విద్యుత్ శాఖ సిబ్బంది సహకారంతో అంగన్వాడీ కేంద్రంలో విద్యుత్ కనెక్షన్ ను పునరుద్ధరించినట్టు తెలిపారు. నూతనంగా నిర్మించిన ఆరోగ్య ఉప కేంద్రం వద్ద ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలను, గడ్డిని పురపాలక సిబ్బంది ఆధ్వర్యంలో తొలగించినట్లు తెలిపారు. ఆ తర్వాత అదే వార్డులో నూతనంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలను పరిశీలించి, నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తయ్యేట్టు చొరవ తీసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. లచ్చపేట ఆదర్శ పాఠశాలలో 7 లక్షలతో చేపట్టి, పూర్తిచేసిన మురుగు కాలువ నిర్మాణాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్ బుస్స ప్రవీణ్, శానిటరీ అధికారి శ్రీకాంత్, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ బుచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ మున్సిపల్ స్టేడియం వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 24 తెలంగాణ పత్రిక



ఉప్పల్ మున్సిపల్ స్టేడియం వాకర్స్ అసోసియేషన్, సిటీ న్యూరో సెంటర్ ఉప్పల్ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం మున్సిపల్ స్టేడియంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమం లో పలువురికి ఉచితంగా బిపి, సుగర్, లివర్ తదితర పరీక్షలు నిర్వహించారు. వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు దాసరి రఘురాములు, కార్యదర్శి వేముల తిరుపతి రెడ్డి, జాజుల నగేష్ గౌడ్, మాడుగుల మోహన్ రెడ్డి, శాగపురం శ్రీహరి గౌడ్, పెద్దోళ్ల నాగిరెడ్డి, గరిమాజి శ్రీనివాసాచారి, గడ్డం సుబ్బా రెడ్డి, గంటా రవీందర్ రెడ్డి, వెంకటేశ్వర్ శెట్టి, మల్లా రెడ్డి, అన్న బాల కృష్ణా, వెంకటేష్, మేడిపల్లి నవీన్ చారి, పలువురు వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్యంగా ఉండేందుకు ప్రతి ఒక్కరు నిత్యం వ్యాయామం చేయాలని సూచించారు. నడకతో పాటు శారీరక వ్యాయామం కూడా ముఖ్యమని తెలిపారు. ఈ సందర్భంగా వైద్యులు పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిటీ న్యూరో సెంటర్ సిబ్బంది బి. ఇనాక్, శ్రీజ, దివ్య, శిరీష తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గూడూరులో పోలీస్ ఓపెన్ హౌస్ కార్యక్రమం

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- అక్టోబర్ 24. (తెలంగాణ పత్రిక ప్రతినిధి)





మహబూబాబాద్ జిల్లా, గూడూరు పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం రోజున పోలీస్ ఓపెన్ హౌస్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం లో స్థానిక విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ఉద్దేశ్యం పోలీసు విభాగం – ప్రజల మధ్య, ముఖ్యంగా విద్యార్థుల మధ్య అవగాహన అలాగే విశ్వాసాన్ని పెంపొందించడం.ఈ కార్యక్రమం లో పోలీస్ స్టేషన్‌లో జరిగే విధుల గురించి విద్యార్థులకు తెలియజేయడం. పోలీసులు ప్రజల సురక్షిత జీవనానికి అంకితభావంతో పనిచేస్తారు. సమాజంలో శాంతి భద్రతలు కాపాడడం మాత్రమే కాకుండా, ప్రతి పౌరుడు చట్టాన్ని గౌరవించేలా, బాధ్యతతో ప్రవర్తించేలా ప్రేరణ ఇవ్వడం కూడా మా బాధ్యతనీ, ప్రస్తుతం యువత ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు – డ్రగ్స్ వ్యసనం, సైబర్ నేరాలు, ట్రాఫిక్ నియమాల పట్ల నిర్లక్ష్యం. మీరు ఈ అంశాల్లో జాగ్రత్తగా ఉండాలి. ఎవరైనా అనుమానాస్పద కార్యకలాపాలు చేస్తున్నట్లు గమనిస్తే, వెంటనే పోలీసులకు డయల్ 100 ద్వారా సమాచారం ఇవ్వాలని అన్నారు. మీరు నేటి విద్యార్థులు, రేపటి బాధ్యత గల పౌరులు. మీరు సమాజం కోసం, దేశం కోసం మంచి పనులు చేయాలని కోరుకుంటున్నామని, పోలీస్ ఓపెన్ హౌస్ వంటి కార్యక్రమాలు పోలీస్-ప్రజల మధ్య దూరాన్ని తగ్గించి, పరస్పర విశ్వాసాన్ని బలపరుస్తాయని, స్థానిక గూడూరు పోలీస్ స్టేషన్ సీఐ సూర్య ప్రకాష్, ఎస్ఐ బి. గిరిధర్ రెడ్డి లు అన్నారు.

## కొదురుపాక వద్ద ఘోర రోడ్డు ప్రమాదం: టాటా ఏసీ అదుపుతప్పి ద్విచక్ర వాహనాన్ని ఢీ

**– స్టీరింగ్ లాక్ కావడమే ప్రమాదానికి కారణమని స్థానికుల సమాచారం..**

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, అక్టోబర్, 24)



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం కొదురుపాక గ్రామ సమీపంలో శుక్రవారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. కరీంనగర్ నుంచి వేములవాడ వైపు అతివేగంగా వస్తున్న టాటా ఏసీ గూడ్స్ వాహనం ఒక్కసారిగా అదుపుతప్పి, రోడ్డు పక్కన ఉన్న డివైడర్‌ను ఢీకొట్టి, అనంతరం అటువైపుగా వస్తున్న ఒక ద్విచక్ర వాహనాన్ని బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో టాటా ఏసీ వాహనం, ద్విచక్ర వాహనం ధ్వంసం అయ్యాయి..ప్రమాదానికి గల కారణాలపై స్థానికులు పలు వివరాలు తెలిపారు. టాటా ఏసీ వాహనం డ్రైవర్‌కు ఒక్కసారిగా స్టీరింగ్ లాక్ కావడంతోనే వాహనం అదుపుతప్పి ఈ ఘోరం జరిగిందని వారు చెప్పారు. ప్రమాదానికి గురైన టాటా ఏసీ వాహనం కోనరావుపేట మండలం సుద్దాల గ్రామానికి చెందినదిగా గుర్తించారు. ద్విచక్ర వాహనం గోపాలరావుపేట గ్రామానికి చెందినదిగా సమాచారం అందింది. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు స్పందించి సహాయక చర్యలు చేపట్టారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

## మావోయిస్టు బంద్ సందర్భంగా క్షుణ్ణంగా వాహనాల తనిఖీ



గుండాల అక్టోబర్ 24 తెలంగాణ పత్రిక.

గుండాల మండలంలోని రోళ్లగడ్డ సమీపంలో సీఐ రవీందర్, ఎస్సై సైదా రవూఫ్ లు సిబ్బందితో కలిసి శుక్రవారం వాహన తనిఖీలు నిర్వహించారు. ప్రధాన రహదారి గుండా రాకపోకలు సాగించే ప్రతీ వాహనాన్ని నిలిపి క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ. మావోయిస్టు బంద్ నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యల్లో భాగంగా వాహనాలను తనిఖీ చేస్తున్నట్లు తెలిపారు. అనుమానిత వ్యక్తులు తారసపడితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, సమాచారమిచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచు తామని తెలిపారు.గ్రామాలలోకి ఎవరైనా కొత్త వ్యక్తులు వచ్చిన పోలీస్ వారికీ సమాచారం ఇవ్వాలని తెలిపినారు.మావోయిస్టు లకు ఎవరైనా సహకరించిన వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటాం అని తెలిపారు.

## జూబ్లీహిల్స్ ఉపఎన్నిక: పటాన్చెరు బీఆర్ఎస్ పార్టీ విస్తృత ప్రచారం



పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 24 తెలంగాణ పత్రిక

జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ప్రచారంలో భాగంగా ఈ రోజు ఎర్రగడ్డ డివిజన్ పరిధిలోని జమా మస్జిద్ ప్రాంగణంలో బీఆర్ఎస్ పార్టీ విస్తృత ప్రచారం నిర్వహించింది. పార్టీ పటాన్చెరు నియోజకవర్గ ఇంచార్జ్ ఆదర్శ్ రెడ్డి, తెల్లాపూర్ మాజీ సర్పంచ్ సోమిరెడ్డి, డివిజన్ సెక్రటరీ షరీఫ్ మైనార్టీ సోదరులతో కలసి ప్రజలతో సమావేశమయ్యారు. అందులో ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ, జూబ్లీహిల్స్ అభివృద్ధికి బలమైన నాయకత్వం అవసరమని, ఆ బాధ్యతను మాగంటి సునీత సమర్థవంతంగా నిర్వర్తించగలరని గుర్తుచేశారు. మాజీ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ నాయకత్వంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను సూచిస్తూ, ప్రజలు మళ్లీ బీఆర్ఎస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. ప్రజల సంక్షేమం కోసం బీఆర్ఎస్ ఎప్పటికప్పుడు కృషి చేస్తుందనీ, మైనార్టీ సమాజ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందనీ ఆయన చెప్పారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, మైనార్టీ సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

## డీజీపీ శివధర్ రెడ్డికి ఆహ్వానం పలికిన సుభాష్ రెడ్డి



కామారెడ్డి, అక్టోబర్ 24, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా బిబిపేట మండలం జనగామ కు చెందిన పారిశ్రామిక వేత్తతిమ్మయ్య గారి సుభాష్ రెడ్డి డీజీపీ బి.శివధర్ రెడ్డిని కలిసి తన కుమారుడు నిహాంత్ రెడ్డి పెళ్లి వేడుకకి హాజరై నూతన వదూవరులని ఆశీర్వదించాలని కోరుతూ ఆహ్వాన పత్రిక అందజేయడం జరిగింది.

## పూర్వ ప్రాథమిక విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలి: జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి

- నాణ్యమైన ఆహార పదార్థాలను అందించాలి
- పిల్లల సంఖ్య మరింతగా పెంచాలి



సికింద్రాబాద్/కంటోన్మెంట్/తెలంగాణ పత్రిక అక్టోబర్ 24:

పూర్వ ప్రాథమిక విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి ఉపాధ్యాయులను ఆదేశించారు. శుక్రవారం జి బి పి ఎస్ సుల్తాన్ బజార్ ప్రైమరీ పాఠశాలను కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రైమరీ పిల్లలకు పూర్వ ప్రాథమిక విద్యా బోధనతో పాటు నాణ్యమైన ఆహార పదార్థాలను అందించాలని అన్నారు. పాఠశాలలోని ప్రీ ప్రైమరీ సెక్షన్ ని కలెక్టర్ విజిట్ చేసి పిల్లలకు అందుతున్న విద్య బోధన తీరు అలాగే ఎప్పటికప్పుడు పాఠశాల గదులు, పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచిస్తూ గదిలోని పెయింటింగ్ పరిశీలించి పిల్లలతో మమేకమై ముచ్చటించారు. అదేవిదంగా ప్రీ ప్రైమరీలో పిల్లల సంఖ్య మరింత పెరగాలని, ఉపాధ్యాయులు అలాగే పిల్లల సంఖ్య తెలుసుకొని ప్రైమరీ ఇన్స్పెక్టర్‌కి త్వరలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.తదుపరి జిల్లా విద్యాశాఖ అధికారి విద్యార్థులకు బుక్స్, మిడ్ డే మీల్స్, ఫర్నిచర్ తదితర అంశాల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రోహిణి,డిప్యూటీ ఐఓఎస్ డాక్టర్ జీవి గుప్తా, హెచ్ఎం శ్యామల, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు..

## రైతులు దళారులకు పత్తి అమ్మి మోసపోవద్దు ఎమ్మెల్యే గండ్ర



చిట్యాల,భూపాలపల్లి, 24 అక్టోబర్(తెలంగాణ పత్రిక)

రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పత్తి పంటను దళారులకు అమ్మి మోసపోవద్దని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శుక్రవారంరోజు సాయంత్రం భూపాలపల్లి మంజూరునగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పత్తి రైతు సూచనలను తెలిపే గోడ పోస్టర్లను ఆవిష్కరించిన ఎంమ్మెల్యే అనంతరం ఎమ్మెల్యే రైతులకు పాలు సూచనలు చేశారు. రాష్ట్రమంతా ఈ నెల చివరి వారంలో పత్తి కొనుగోలు ప్రారంభమవుతున్న దృష్ట్యా పత్తి రైతులు పత్తిని అమ్ముకోవడానికి సెంటర్లుకు వెళ్లే ముందుగానే కపాస్ కిసాన్ అప్లికేషన్ని డౌన్లోడ్ చేసుకుని, స్లాట్ బుక్ చేసుకొని పత్తిని ఇష్టమైన మిల్లుకు విక్రయించడానికి సౌలభ్యంగా ఉందన్నారు. ఆధార్ లింక్ తోనే డబ్బులు రైతు ఖాతాలో జమవుతాయని తెలిపారు. రైతులందరూ ముందుగానే ఆధార్ కార్డును కావలసిన బ్యాంకుకు లింకు చేసుకోవాలన్నారు. దళారుల వద్ద పత్తిని రైతులు ఎట్టి పరిస్థితిలో అమ్మ రాదని తెలిపారు. పత్తికి మద్దతు ధర 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఒక్క క్వింటాల్ కు ధర రూ.8110 నిర్ణయించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ సంవత్సరం సక్రమంగా పత్తి కొనుగోలు జరిగేలాగా సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. చిట్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి, భూపాలపల్లి మార్కెట్ కమిటీ సెక్రటరీ మహమ్మద్ లా షరీఫ్ తదితరులు ఉన్నారు.

## ఐజెయు నేషనల్ కౌన్సిల్ మెంబర్ కొంతం ప్రశాంత్ కు ఘన సన్మానం

తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా అక్టోబర్ 24:



పెబ్బేర్ మండల తోగుటవీర క్షత్రియ సేవా సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన జర్నలిస్ట్ యూనియన్ ఐజేయు నేషనల్ కౌన్సిల్ మెంబర్ కొంతం ప్రశాంత్ కు శాలువా పూలమాల తో ఘన సత్కారం చేశారు. ప్రశాంత్ మాట్లాడుతూ తొగుట వీర క్షత్రియులు అన్ని రంగాలలో ఎదగాలని అలాగే రాజకీయంగా, విద్యాపరంగా, అన్ని స్థాయిలలో ఎదగాలని తోగుటవీర క్షత్రియ సంఘానికి గుర్తింపు వచ్చేలా అందరూ కృషి చేయాలని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో తొగుట వీర క్షత్రియ సేవా సంఘం సభ్యులు పురు రమణ, పెనుగొండ శ్రీనివాసులు, పురు శ్రీనివాసులు, సితార వెంకటేశ్వర్లు, బాలరాజు, పవన్, రంగం నరసింహ, రాజు, పెద్ది రమేష్, వెంకటేశ్వర్లు, టియుడబ్ల్యూజే జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ బలపల రమేష్, పూజారి గోపి, తదితరులు పాల్గొని ఘనంగా సత్కరించడం జరిగింది.

# మండల్ చెరువు రోడ్డుకు మోక్షం ఎప్పుడు

- మట్టి దారిలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలు.
- రోడ్డుకు మరమ్మత్తుల చేపించాలని వజ్జెపల్లి తండా ప్రజల ఆవేదన.

సదాశివనగర్, అక్టోబర్ 24(తెలంగాణ పత్రిక):

మండల్ చెరువు మట్టి రోడ్డు అసంపూర్తిగానే మిగిలిపోయాయి. గత మూడు సంవత్సరంలో గ్రామ నాయకులు మట్టి రోడ్డును మరమ్మతులు చేపించినా గత రెండు మూడు సంవత్సరాల నుంచి భారీ వర్షాలు కురవడంతో మట్టి రోడ్డు పూర్తిగా దెబ్బ తినడం జరిగింది. తండా ప్రజల ఎక్కువ వ్యవసాయ క్షేత్రాలు మండల్ చెరువు శివారులోనే ఉండటంతో ఎక్కువగా రైతులు,వ్యవసాయదారులు ప్రయాణాలు ఇదే రోడ్డున చేస్తారు. ఇటీవల కాలంలో కురిసిన భారీ వర్షానికి మట్టి రోడ్డు పూర్తిగా దెబ్బతిన్నడంతో వ్యవసాయ దారులకు రాకపోకల అంతరాయం కలుగుతుంది. మండల్ చెరువు రోడ్డు నుంచి ఉమ్మడి నిజామాబాద్



జిల్లాకు ఇందల్వాయి,చంద్రయన్ పల్లి అంతర్గత మార్గాలు కూడా దగ్గరగా ఉండటంతో అటు నుంచి వచ్చే ప్రజలు వజ్జెపల్లి తండా నుంచి వ్యవసాయానికి వెళ్లే రైతులు పొలాలకు వెళ్లాలంటే చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సదాశివనగర్ మండలంలోనే ఎక్కువగా వ్యవసాయం చేసే పేరున్న వజ్జెపల్లి తండాకు కనీస సౌకర్యమైన బీటీ రోడ్డు కూడా లేకపోవడంతో ఆ తండావాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని ప్రతీ తండాకు రోడ్డు వేసిన విధంగానే తమ తండాకు సైతం బీటీ రోడ్డు మంజూరు చేయాలనీ తండావాసులు పెట్టుకున్న ఆశలు నీరుగారుతున్నాయి. తండాకు మూడేళ్ల క్రితం వేసిన కంకర రోడ్డు అసంపూర్తిగా మారడంతో వ్యవసాయ పొలాల్లో పని చేసే రైతన్నలకు ఏమైనా ఇబ్బందులు అయినా దాదాపు మూడు కిలోమీటర్ల ప్రయాణం కాలినడకలతో చెయ్యాలి. గతంలో ఎంతో మంది ప్రమాదాలకు గురైన నాన్న ఇక్కట్లు పడి తాండ నాయకులు ప్రతి ఏడాది మరమ్మతులను చేపిస్తారు. ఆరుగాలం శ్రమించి ఎక్కువగా పంటలు పండించే వజ్జెపల్లి తండా రైతులు,పాదాచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని పలుమార్లు సంబంధిత అధికారులకు,ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం దక్కలేదని వారు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి తండాకు బీటీ రోడ్డును వెంటనే ప్రారంభించే చర్యలను తీసుకోవాలని తండావాసులు కోరుతున్నారు.

## రిటైర్డ్ ఎస్సై వెంకటేశం సార్ గారి కూతురు పెళ్లికి సంబంధించిన బంధు మిత్రులందరూ హాజరయ్యారు

సంగారెడ్డి అక్టోబర్ 24 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.....

సంగారెడ్డి పట్టణంలో గోకుల్, గార్డెన్లో ఎస్సై వెంకటేశం కూతురు పెళ్లికి చాలామంది బంధువుల తో కలసి వేదమంత్రాలతో, వేద పండితుల మధ్య పెళ్లి జరగడం ఆదరణ పొందడం జరిగినది. సంగారెడ్డి సాయి నగర్ కాలనీవాసులైనటువంటి వెంకటేశం గారి కూతురు పెళ్లికి చాలామంది జనాలు రావడం సంతోషకరమని ఆయన తెలపడం జరిగినది. మనసున్న మనిషికి, మర్యాదకి, సంబంధానికి ఉన్నటువంటి జనాలు సహకరించారని ఆయన వచ్చినటువంటి జనాలకు కృతజ్ఞతలు తెలిపారు. పెళ్లిళ్లు అంటే వస్తారు పోతారు కానీ ఇలాంటి పెళ్లిళ్లు జరగడం చాలా అదురుగా జరుగుతాయని తెలిపారు. అశేష జన వాని మధ్యలో వేదమంత్రాలతో వేద పండితుల మధ్య జరిగినటు వంటి పెళ్లి సంబంధాన్ని, అందరూ ఆశీర్వదించి భోజన తాంబూలాలు స్వీకరించి, ఆశీర్వదించి,





జనాలు సంతోషం వ్యక్తం చేశారు. పెళ్లి వారి తరఫున వచ్చిన బంధువులు గాని అందరూ అశేష జలవాయిని చూసి సంబరపడిపోయారు. పెళ్లంటే నూరేళ్ళ పంట కాబట్టి అందరూ ఆశీర్వదించి భోజనాలు స్వీకరించి వెళితే ఆ యొక్క సంబంధం, వారి యొక్క జీవిత ఆశయాలు నెరవేరుతాయి అని నమ్మకంతో పెళ్లిళ్లు చేస్తుంటాం. జనాల మధ్య పెళ్లిళు చేయటం అంటే అందరి దీవెనలు ఉంటే సుఖసంతోషాలతో వారు బాగుపడతారని నమ్మకంతో అందరితో ఆశీర్వాదం తీసుకొని పెళ్లి చేసుకుని దాంపత్య జీవితాన్ని గడుపుతారు. కాబట్టి బంధు మిత్రులకు అందరికీ మరియు సోదరులకు, మరి పెళ్లికి రమ్మని కోరుకుంటారు. పండితుల ఆశీర్వాదం తో తల్లిదండ్రుల ఆశీర్వాదంతో పెళ్లికి వచ్చినటువంటి బంధుమిత్రులు, పెద్దలు, చిన్నలు అందరికీ ధన్య వాదాలు తెలుపుతూ పెళ్లిని ఘనంగా సంప్రదింపులు చేసినటువంటి అందరికీ వందనాలు. అలాగే సాయి నగర్ వాకర్స్ గ్రూప్ అసోసియేషన్ తరపున అందరు రావడం విశేషమని ఆయన తెలిపారు.

## నిరుద్యోగ యువత మెగా జాబ్ మేళా ను సద్వినియోగం చేసుకోవాలి

- యువత నైపుణ్యం ఉన్న రంగం వైపు వెళ్లి విజయం సాధించాలి
- మూడవత్ పార్వతి,కొండానాయక్
- మాజీ ఎంపీపీ లు మఠంపల్లి

మఠంపల్లి, అక్టోబర్ 24, (తెలంగాణ పత్రిక)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అక్టోబర్ 25 శనివారం హుజూర్ నగర్ కేంద్రంలో పెర్ల్ ఇంటర్నేషనల్ స్కూల్ ఆవరణలో నిర్వహిస్తున్న నిరుద్యోగ యువత మెగా జాబ్ మేళాను మఠంపల్లి మండల, మారుమూల ప్రాంత నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని మఠంపల్లి మాజీ ఎంపీపీ లు మూడవత్ పార్వతి, కొండా నాయక్ లు తెలిపారు. ఈ సందర్భంగా వారు శుక్ర వారం పత్రిక విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మరియు పౌరసరఫరాల శాఖ మాత్యులు నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో తెలంగాణ రాష్ట్ర డీట్ సంస్థ మరియు



సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ సంయుక్తంగా కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాయని తెలిపారు. ఈ జాబ్ మేళలో సుమారు 150 కంపెనీలు పాల్గొంటున్నాయని, తమ పేర్లను క్యూఆర్ కోడ్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు. జాబ్ మేళకు నిరుద్యోగ యువత క్యూఆర్ కోడ్ ద్వారా నమోదును పరిశీలిస్తే సుమారుగా 30 వేల మంది యువత ఉద్యోగమేలకు హాజరు కావచ్చని తెలిపారు. అందువల్ల అక్టోబర్ 25, 26 రెండు రోజుల పాటు ఉదయం ఎనిమిది గంటల నుంచి ఆరోజు కార్యక్రమం పూర్తయ్యే వరకు ఉద్యోగమేళా నిర్వహిస్తారు. అందుకు తగిన ఏర్పాట్లు చేశారని, జాబ్ మేళాకు వచ్చే నిరుద్యోగ యువతకు ఉదయం టిఫిన్ ,మధ్యాహ్నం భోజనం , సాయంత్రం స్నాక్స్ అందిస్తున్నారని, జాబ్ మేళాకు వచ్చే నిరుద్యోగ యువతకు ఎలాంటి అసౌకర్యాలు కలవకుండా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఉన్నత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కాబట్టి నిరుద్యోగులు ఈ అవకాశాన్ని హుజూర్ నగర్ ,కోదాడ నియోజక వర్గాల నిరుద్యోగ యువత సద్వినియోగం చేసు కోవాల్సిందిగా కోరారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సొంత నియోజకవర్గంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం గొప్ప విషయమని , ఈ ప్రాంత నిరుద్యోగులు తప్పక హాజరై, యువత నైపుణ్యం ఉన్న రంగం వైపు వెళ్లి విజయం సాధించాలన్నారు.

## స్త్రీనిధి రుణాలు సక్రమంగా చెల్లించాలి డి. ఆర్. డి. ఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ శేఖర్ రెడ్డి

ఆడదేవులపల్లి/ అక్టోబర్ 24/ తెలంగాణ పత్రిక:



అడవిదేవులపల్లి మండల మహిళా సమాఖ్య సమావేశానికి ప్రత్యేక అతిథిగా జిల్లా పిడి శేఖర్ రెడ్డి హాజరు కావడం జరిగినది ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ గతంలో సభ్యులు తీసుకున్న స్త్రీ నిధి మరియు బ్యాంకు లోన్లను సకాలంలో చెల్లించి వడ్డీ లేని రుణం పొందాలని సమావేశానికి హాజరైన గ్రామ సంఘం అసిస్టెంట్లను గ్రామ సంఘం లీడర్లను ఆదేశించడం జరిగినది. తీసుకున్న అప్పులను సకాలంలో చెల్లించి ప్రభుత్వం అందించే వడ్డీ రాయితీ పొందాలని చెప్పడం జరిగినది అర్హత ఉన్న సభ్యులను కొత్త సంఘాలుగా ఏర్పాటు చేయాలని ఆదేశించడం జరిగినది అందుకుగాను ప్రతి ఇంటికి వెళ్లి సంఘములో లేని సభ్యులను గుర్తించాలని మహిళలతోనే కాకుండా వృద్ధ మహిళలను, వికలాంగులను మరియు కిషోర బాలికలను సంఘాలుగా ఏర్పాటు చేయాలన్నారు లోను తీసుకొనుటకు ప్రతి ఒక్క సంఘానికి ఎం సి పి లు చేసి బ్యాంకులో ఇచ్చి ప్రతి ఒక సభ్యురాలికి బ్యాంకులోసంఘానికి ఎం సి పి లు చేసి బ్యాంకులో ఇచ్చి ప్రతి ఒక సభ్యురాలికి బ్యాంకు లోన్ అందించి ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను ప్రతి ఒక్క వివోఏ అందుకోవాలని ఆదేశించడం జరిగినది మండలంలో స్త్రీనిది మరియు బ్యాంకు అప్పులు తీసుకున్న సభ్యులు చాలామంది అప్పు చెల్లించడం లేదని వారికి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి అట్టి లోన్స్ ను రికవరీ చేయాలని ఆదేశించడం. సభ్యులకు ఆర్థిక అక్షరాస్యత పైన అవగాహన కల్పించాలని ఆదేశించడం జరిగినది.గ్రామం వారిగా ఒక్కొక్కరిని అడిగారు నవంబర్ 30 వరకు అన్ని రకాల పనులు పూర్తి చేస్తూ రికవరీని కూడా 100% సాధించాలని కోరారు అందుకు సంబంధించి ప్రతి ఒక్కరితో యాక్షన్ ప్లాన్ ప్లాన్తయారు చేసుకొని ఆ యాక్షన్ ప్లాన్ ప్రకారం రికవరీ చేయాలని... మహిళా సంఘాలు తీసుకున్న ఒక్క రూపాయి కూడా ఎటువంటి మాఫీ వర్తించదని ప్రతి ఒక్కరు తీసుకున్న అప్పులను చెల్లించాలని సూచించడం జరిగినది ఈ సమావేశంలో కొంతమంది గ్రామ సంఘం అసిస్టెంట్లు సమావేశానికి హాజరు కాకుండా సభ్యులకు ఇచ్చిన రుణాలను వసూలు చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారనే విషయం ప్రాజెక్టు డైరెక్టర్ దృష్టికి రాగా పనిచేయని వారు ఇకనైనా మీ యొక్క పనితీరును మార్చుకొని పనిపట్ల నిబద్ధత కలిగి ప్రభుత్వం సూచించిన విధంగా లక్ష్యాలను చేరుకోవాలని చెప్పడం జరిగినది లేకుంటే అలాంటి వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకొని ఉద్యోగం నుంచి తీసివేయడం జరుగుతుందని ఆదేశించడం జరిగినది ఈ సమావేశంలో DRDO Y.శేఖర్ రెడ్డి , MPDO.రమేష్ , DPM సోమయ్య , RM స్త్రీనిది శ్రీలేఖ APM. K.రమణాకర్ APO.సూర నాయక్ మండలం సమాఖ్య అధ్యక్షురాలు అపర్ణ CC, VOA లు వివిధ గ్రామాల నుండి సంఘబంధం లీడర్స్ హాజరు కావడం జరిగినది